www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
15- 7 - 2024
సంపుటి : 20 సంచిక : 305
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి

**వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగార బొగత జలపాతం ఆదివారం పర్యాటకులతో పోటెత్తింది. సెలవు రోజు కావడంతో కుటుంబ సమేతంగా పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జలపాతం అందాలను వీక్షించారు. వ్యూ పాయింట్


2



# కుల వృత్తులకు చేయూతనందిస్తాం

### గీత కార్మికులకు 'కాటమయ్య రక్ష కిట్ల' పంపిణీ

- నచ్చితే నచ్చిందని చెప్పండి లేకపోతే లేదు..
- కాటమయ్య సేఫ్టీ కిట్లపై సీఎం ఆరా..
- హయత్‌నగర్ వరకు మెట్రో రైలు వస్తుంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 14 (నినాదం న్యూస్):** కులవృత్తులకు చేయూత అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. కల్లు గీత కార్మికుల భద్రత కోసం హైదరాబాద్ ఐఐటీ వారు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కాటమయ్య సేఫ్టీ కిట్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామంలో గౌడన్నలకు లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ➤ 2వ పేజిలో..

### ప్రభుత్వాన్ని పడగొడతామని ఆంబోతుల్లా మాట్లాడుతున్నారు

'ఔటర్ తెచ్చింది మేము.. ఐటీ తెచ్చింది మేము.. ఎయిర్ పోర్ట్ కట్టింది మేము: రేవంత్ రెడ్డి

మీరేం చేశారు.. గంజాయి, డ్రగ్స్ తెచ్చారని బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము ఏదో ఒకటి చేసు కుంటూ పోతుంటే.. కాళ్ళల్ల కట్టె పెట్టే పనిలో వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు.



### ప్రియురాలు కోరితే భార్యాపిల్లల్ని

# కడతేర్చిండు

- భార్యా పిల్లల్ని చంపి రోడ్డుప్రమాదంగా చిత్రీకరణ
- రఘునాధపాలెం ఘటనలో డాక్టర్ ప్రవీణ్ అరెస్ట్
- మిస్టరీని ఛేదించిన పోలీసులు
- సిఐ, ఎస్ఐ, సిబ్బందికి ప్రసంశలతో పాటు రివార్డులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి రమణమూర్తి



**ఖమ్మం జూలై 14 (నినాదం):** తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నారని ఏకంగా భార్యా పిల్లల్నే హత్యచేసిన ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ప్రవీణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రం లోని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మే నెల 28న మంచుకొండ, హర్యాతండా గ్రామాల మార్గం మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో బోడ కుమారి ఆమె కూతుళ్ళు, బోడ క్రుషిక, బోడ కృతికలు మరణించారు. అనుమానాస్పద ఈ ఘటనకు సంబంధించి పోలీసులు లోతుగా విచారణ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, ఖమ్మం నగర ఏసీపీ రమణమూర్తి,ఇన్స్పెక్టర్ టి. శ్రీహరి, రెండు బృందాలుగా ఏర్పడి. కేసును ఛేదించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. బావోజీ తండాకు చెందిన నిందితుడు బోడా ప్రవీణ్ ఫిజియో థెరపీ వైద్యుడు హైదారాబాద్‌లో గల ఓ ఆసుపత్రిలో అనస్తీసియన్ గా పని చేస్తున్నాడు. అదే ఆసుపత్రిలో తన తోపాటుగా నర్స్‌గా పనిచేస్తున్న కేరళకు చెందిన సోనీ ఫ్రాన్సిస్ అను అమ్మాయితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. విషయం తెలుసుకొన్న నిందితుని భార్య మృతురాలు బోడ కుమారి ప్రవీణ్‌ను ప్రశ్నించినందుకు పగను పెంచుకున్నాడు. వారి వివాహేతర సంబంధానికి తన భార్య పిల్లలు అడ్డు వస్తున్నారని సోనీ వీరిని అడ్డు తొలిగించుకొని వస్తే, ఇద్దరం ప్రశాంతంగా ఉండవచ్చుని తెలపడంతో బోడా ప్రవీణ్ పదకం రచించాడు. ఈ ఏడాది మే 17న హైదారాబాద్ నుండి తన గ్రామంకు కారులో తన భార్య పిల్లలు ➤ 2వ పేజిలో..



### రూ. పది నోట్ల

# పరేషాన్

- మార్కెట్లో తీవ్ర కొరత
- బస్సుల్లో కండక్టర్లు, ప్రయాణీకుల మధ్య కిరికిరి

2

మార్కెట్లో రూ. పది నోట్ల కొరత తీవ్రమైంది. ఫలితంగా' చిల్లర' సమస్య ఏర్పడి వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

### నేపాల్ తదుపరి ప్రధానిగా

# కేపీ శర్మ ఓలీ

సోమవారం ప్రమాణం చేయనున్న కొత్త సర్కార్..!


2

### మీరు ఎంత గగ్గోలు పెట్టినా పరీక్షలు

# వాయిదా వేయం

- వాయిదా వేస్తే న్యాయ పరమైన, సాంకేతిక పరమైన చిక్కులు ఎదుర్కొక తప్పదు: మంత్రి సీతక్క
- జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతాం : డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్:** నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తోంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు తన మంత్రి వర్గం నిరుద్యోగులపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీరు ఎంత గగ్గోలు పెట్టినా పరీక్షలు వాయిదా వేయబోమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారమే అన్ని పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది ఆమె పేర్కొన్నారు. వాయిదా వేస్తే న్యాయ పరమైన, సాంకేతిక పరమైన చిక్కులు ఎదుర్కొక తప్పదన్నారు మంత్రి సీతక్క. వయో ➤ 2వ పేజిలో..





### హైదరాబాద్‌లో...

# భారీ వర్షం

అప్రమత్తంగా ఉండాలని దాన కిశోర్ ఆదేశం




మిగతా 2వ పేజిలో..

- మారేడ్‌పల్లిలో 7.5 సెంటీమీటర్ల వర్షాపాతం..!
- మాదాపూర్, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్..
- ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, యూసఫ్‌గూడ, ఎస్ఆర్‌నగర్..
- అమీర్‌పేటతోపాటు పలుచోట్ల దంచికొట్టిన వర్షం
- మాదాపూర్, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్

యూసుఫ్‌గూడలో 7.4 సెంటీమీటర్లు, ముషిరాబాద్‌లో 7, షైక్‌పేటలో 6.9, శేరిలింగంపల్లిలో 6.8, ఖైరతాబాద్ 6.7, మారేడ్‌పల్లి 6.6, ఉప్పల్ 6.6, బేగంపేట 6 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. మల్కాజ్‌గిరి 5.8, కూకట్‌పల్లి 5.6, రహమత్‌నగర్ 5.6 వర్షాపాతం రికార్డయ్యింది.

### దాడిని దేవుడే అడ్డుకున్నాడు

హత్యాయత్నంపై ట్రంప్ తొలి స్పందన



రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, యూఎస్ మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పెన్సిల్వేనియా బట్లర్‌లో ➤ 2వ పేజిలో..

### గుజరాత్‌లో "చండీపురా వైరస్"

# కలకలం

నలుగురు పిల్లలు మృతి



**గుజరాత్:** గుజరాత్ రాష్ట్రాన్ని కొత్త వైరస్ కలవరపెడుతోంది. 'చండీపురా వైరస్'గా పిలిచే ఇన్ఫెక్షన్ల కారణంగా ఇప్పటికే నలుగురు పిల్లలు మరణించడం ఆందోళనకు గురిచేస్తోంది. మరో ఇద్దరు పిల్లలు ఈ అనుమానిత వైరస్ కారణంగా చికిత్స పొందుతున్నారని శనివారం అధికారులు పేర్కొన్నారు. ఇద్దరు చిన్నారులకి సబర్‌కాంత జిల్లాలోని హిమత్ నగర్ సివిల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ వైరస్‌ని 1965లో మహారాష్ట్రలోని చండీపురా గ్రామంలో కనుగొన్నారు. దీని వ్యాప్తి వల్ల గ్రామంలో చాలా మంది జ్వరం, మెదడువాపుతో బాధపడ్డారు. దీంతో ఈ గ్రామం పేరుతోనే వైరస్‌ని వ్యవహరిస్తున్నారు. చండీపురా వైరస్ జ్వరాన్ని కలిగిస్తుంది. ➤ 2వ పేజిలో..

### విద్యుత్ కమిషన్‌పై సుప్రీంకోర్టుకు

# మాజీ సీఎం


2

### హరీష్ రావు ఒక్కడే మంచి లీడర్



- హరీష్ రావుపై బండి సంజయ్ ప్రశంసల జల్లు
- బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక్కడే మంచి నేత అని కితాబు
- హరీష్ బీజేపీలోకి వచ్చినా రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం

➤ 2వ పేజిలో..

### జర్నలిస్టుల ఆత్మగౌరవ

# వేదిక నినాదం

- సీఈఓ మోహన్ పూసాల
- ప్రతికూల పరిస్థితిలో పత్రిక నడపటం సులువుకాదు : జియం, రామశర్మ





**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 14 (నినాదం న్యూస్):** నినాదం జర్నలిస్టుల ఆత్మగౌరవ వేదికని ఆ పత్రిక ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పూసాల మోహన్ అన్నారు. మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామంలోని శ్రీ శివ సాయి గార్డెన్స్‌లో ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్ కట్టెల మల్లేశం అధ్యక్షతన ఉమ్మడి రంగారెడ్డి, హైదరా బాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల జర్నలిస్టులతో పత్రిక 21వ వార్షికోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలోని రుగ్మతలు, లోపాలకు భిన్నంగా నినాదం నూతన ఒరవడిలో కొనసాగుతుం దన్నారు. అర్థరహితమైన ప్రయోగాలు లేని పత్రిక నినాదం ఒక్కటేనని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి స్వేచ్ఛగా వార్తలు రాసేందుకు జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తూ, నికార్సైన జర్నలిజమే లక్ష్యంగా ముందుకు సాగుతుం దన్నారు. జర్నలిస్టులకు పూర్తి ఆత్మగౌరవం స్వేచ్ఛ కల్పించడంతోపాటు యాజమాన్యం నుండి నైతిక మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. విశ్లేషణాత్మక కథనాలతో రాతలో నాణ్యత పెంచుకుంటేనే సమాజం గౌరవిస్తుం దని తెలిపారు. నినాదం పత్రికలో యాజమాన్యం, జర్నలిస్టులు వేరువేరు కాదని, పత్రికకు జర్నలిస్టులే బలం, బలగం అన్నారు. సంస్థ పిలుపులు బాధ్యతగా భావించాలి తప్ప భారం అనుకోకూడదని సూచించారు. నాణ్యమైన వార్తలు అందించినప్పుడే పత్రిక ముందుకు వెళ్లడానికి అవసరమయ్యే అన్ని అవకాశాలకు మార్గం ➤ మిగతా 2వ పేజిలో..

నినాదం

సోమవారం | తెలంగాణ
15.7.2024
www.ninadam.co.in

## గుజరాత్‌లో "చండీపురా వైరస్" కలకలం

ఫ్లూ వంటి లక్షణాలను, తీవ్రమైన మెదడువాపు లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ వ్యాధిని కలిగించే వైరస్ రాబ్డోవిరిడే కుటుంబానికి చెందిన 'వెసిక్యులో వైరస్' జాతికి చెందినది. ఇది దోమలు, పేలు, ఈగలు వంటి వాహకాల ద్వారా వ్యాపిస్తుంది. ప్రస్తుతం ఆరుగురి పిల్లల రక్త నమూనాలను వైరస్ నిర్ధారణ కోసం పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి)కి పంపామని, వాటి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నామని సబర్‌కాంత జిల్లా వైద్యాధికారి వెల్లడించారు. హిమ్మత్‌నగర్ సివిల్ ఆసుపత్రిలో జులై 10న నలుగురు చిన్నారులు చనిపోవడంతో చండీపురా వైరస్ కారణం కావచ్చనే అనుమానాన్ని వైద్యులు వ్యక్తి చేశారు. ఆస్పత్రిలో చేరిన మరో ఇద్దరు చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలే కనిపించాయి. ఇప్పటి వరకు మరణించిన నలుగురు చిన్నారుల్లో ఒకరు సబర్‌కాంత జిల్లాకు చెందిన వారు కాగా, ఇద్దరు పొరుగున ఉన్న ఆరావళి జిల్లాకు చెందిన వారు, నాలుగో పిల్లాడు రాజస్థాన్‌కి చెందినవాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు చిన్నారులు కూడా రాజస్థాన్‌కి చెందిన వారే. ఇన్ఫెక్షన్‌ను అరికట్టడానికి, ప్రభావిత ప్రాంతాల్లో ఇసుక ఈగలను నివారించేందుకు అధికారులు రంగంలోకి దిగారు.

### మీరు ఎంత గగ్గోలు పెట్టినా పరీక్షలు

## వాయిదా వేయం

పరిమితి దాటిపోయి ఉద్యోగాలకు అర్హులు కాకుండా పోతారు. అందుకే వారి ఆకాంక్షల మేరకు పరీక్షలు వాయిదా వేయాలని కొంత మంది నిరుద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్టిలో పరీక్షలను నిర్వహించక తప్పని పరిస్థితి నెలకొందని ఆమె పేర్కొన్నారు. అధికారం కోల్పోయి రాజకీయ నిరుద్యోగులుగా మారిన కొందరు, పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులను రెచ్చగొట్టడం మానుకోవాలి. ఇప్పుడు మధ్యలో పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం న్యాయం అనిపించుకోదు. పరీక్షలు వాయిదా పడుతాయని భ్రమలు కల్పించి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లొద్దని సీతక్క అన్నారు. ప్రకటించిన షెడ్యూల్ మేరకు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సమయం వృథా చేయకుండా డీఎస్సీకి ప్రిపేర్ కావాలని ఆయన సూచించారు. గాంధీ భవన్‌లో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 11 వేల ఉపాధ్యాయ ఖాళీలను త్వరలో భర్తీ చేయబోతున్నాం. త్వరలో మరికొన్ని ఖాళీలతో మరో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. జాబ్ క్యాలెండర్ విడుదల ప్రక్రియను వేగవంతం చేశాం. గత ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్ మాసంలో 5 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 1,75,527 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 5 వేల పోస్టులకు, మరో 6000 కలిపి 11 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. మొత్తంగా 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే 2 లక్షల 5 వేల మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేం లోతుగా అధ్యయనం చేయగా ప్రస్తుతం వెలువరించిన 11,000 ఉద్యోగాలు పోగా, మరో ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఈ ఐదువేల ఖాళీలతో పాటు మరికొన్ని ఖాళీలను కలిపి మరో డీఎస్సీ నిర్వహిస్తాం. నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా ప్రభుత్వం తరచూ డీఎస్సీ నోటిఫికేషన్లు వేస్తూనే ఉంటుంది. ఇటీవల రాష్ట్రంలో 19 వేల మంది పైచిలుకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 34,000 మంది ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించామని భట్టి విక్రమార్క తెలిపారు.

## ప్రియురాలు కోరితే భార్యాపిల్లల్ని కడతేర్చిండు

తీసుకొని వచ్చాడు. అదేనెల 28 న తనతో పాటు తెచ్చుకొన్ని డ్రగ్ తీసుకొని ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో తన భార్యతో ఖమ్మం వచ్చి ఖమ్మంలో పని చూస్కొని సాయంత్రం 4 గంటల తరువాత తన భార్య పిల్లల్ని తీసుకొని తన కారు లో తన గ్రామం కి బయలు దేరుతుండగా, తన భార్య తనకు బాగా వేడి చేసిందని ఇబ్బందిగా ఉందని చెప్పగా, తాను వెళ్ళే దారిలో జ్యూస్ తాగుదామని, అదే విధంగా తనదగ్గర క్యాల్షియం ఇంజెక్షన్ కూడా ఉన్నదని.. అది తీసుకుంటే తగ్గిపోతుందని నమ్మించాడు. ఖమ్మం నుండి ఇల్లందు వెల్లె రోడ్ లో చెరకు రసం త్రాగించి తన కారులో వారి గ్రామానికి బయలు దేరారని, సరే అని కొంత దూరం వెళ్ళిన తరువాత ఇంజెక్షన్ ఇస్తాను అని వెనుక పడుకోమని చెప్పి కారు కోయచెలక వైపు మళ్లించి కోయచలక దాటిన తరువాత కొంత దూరం వెళ్ళగా, మట్టి రోడ్ రాగా అక్కడ కార్ ఆపి తన భార్యకు తన దగ్గర వున్న క్యాల్షియం ఇంజెక్షన్ తో పాటు అప్పటికి తన దగ్గర ఉన్న డ్రగ్ ని కూడా చూపించి ఇది ఇస్తే ఇంకా తొందరగా రిలీఫ్ వస్తుంది అని నమ్మించి తాను డ్రగ్ ను అధిక మోతాదులో తన భార్య కుడి చేతి మణికట్టు పైన ఐవి ద్వారా ఇంజెక్షన్ ఇచ్చాడు. ఆపై నా భార్య చనిపోయినది అని నిర్ధారించుకొని వెంటనే తన ఇద్దరి పిల్లలను సైతం నోరు మూసి ఊపిరి ఆడకుండా చేసి ఒకరి తరువాత ఒకరిని చంపివేసాడని తెలిపారు. దీనిని రోడ్ ప్రమాదం గా చిత్రీకరించి తనపై ఎలాంటి అనుమానం రాకుండా చేసి కేసును తప్పుదోవ పట్టించాడు. తన పైకి రాకుండా ఉండాలని తాను తన కారు మంచుకొండ దాటిన తరువాత ఎడమ వైపు గా ఉన్న పొదలలోకి తీసుకెళ్లి చెట్టుకు డ్యాష్ ఇచ్చి ప్రమాదంగా చిత్రీకరించాడని ఏసిపి రమణమూర్తి తెలిపారు. అత్యంత చాకచక్యంగా కేసును ఛేదించిన ఎసిపి రమణమూర్తి, సిఐ,ఎస్సైలకు సీపి సునీల్ దత్ ప్రశంసలతో పాటు రివార్డులు సైతం ప్రకటించారు.

### విద్యుత్ కమిషన్‌పై సుప్రీంకోర్టుకు

## మాజీ సీఎం

**హైదరాబాద్:** విద్యుత్ కమిషన్‌పై మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్ రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ వేయనున్నారు. ఈ క్రమంలో.. రేపు సీజేఐ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. విద్యుత్ కమిషన్ రద్దు కోరుతూ గతంలో కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ శాఖలో జరిగిన అవకతవకలపై విచారణకు కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని చట్టవిరుద్ధమని ప్రకటించాలన్న ఆయన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. కాగా, హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టులో తాజా పిటిషన్ వేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం.. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై విద్యుత్ కమిషన్ ఏర్పాటు చేశారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేయగా.. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచింది కమిషన్. అయితే విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ గులాబీ బాస్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించగా.. అక్కడ చుక్కెదురైంది. దీంతో.. కేసీఆర్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం.

# రూ. పది నోట్ల పరేషాన్

**పెద్దపల్లి ప్రతినిధి( నినాదం):** మంథని నుంచి కరీంనగర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులో ఓ ప్రయాణికుడు పెద్దపల్లి వరకు టికెట్ తీసుకున్నాడు. బస్ ఛార్జి రూ.60 రూపాయలు. ముందు వంద నోటు తీసి ఇస్తే కండక్టర్ రూ.10 నోటిస్తే రూ. 50 నోటు ఇస్తానన్నాడు. 10 లేవని చెప్పడంతో టికెట్ పై రూ. 40లు డ్యూ రాశాడు. పెద్దపల్లి వరకు వెళ్లే మరో ప్రయాణీకుడు పది నోటు లేక రూ. 70 ఇచ్చాడు. బస్సు దిగిన తర్వాత కండక్టర్ ఇద్దరు ప్రయాణీకులకు కలిపి రూ.50 నోటు ఇచ్చాడు. ఇదేమని అడిగితే తన వద్ద చిల్లర లేవన్నాడు. ఇద్దరు ప్రయాణీకులు ఎలాగోలా చిల్లర పంచాయతీ తెంపుకున్నారు. ఇది ఉదాహరణ మాత్రమే. ఇలాంటి 'చిల్లర' సమస్యలు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో సర్వ సాధారణమయ్యాయి. కండక్టర్లు, ప్రయాణీకుల చిల్లర కిరికిరి, గొడవలకు దారి తీసిన సందర్భాలు లేకపోలేదు. బస్సు చార్జీలు రూ.40లు రూ. రూ.60 లు, 90 లు.. ఇలా పది రూపాయలతో ముడిపడి ఉన్న సందర్భంలో సమస్యలు తలెత్తుతున్నాయి. కండక్టర్లకు రూ. పది రూపాయల నోట్ల కొరత తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇద్దరు ముగ్గురు ప్రయాణీకులకు కలిపి చిల్లర లింకు పెడుతున్నారు. ఇక మార్కెట్లో అన్ని రకాల వ్యాపారులు పది రూపాయల నోట్ల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.

**కొరత తీరే దెప్పుడో?**

మార్కెట్లో రూ. పది నోట్ల కొరత తీవ్రమైంది. ఫలితంగా' చిల్లర' సమస్య ఏర్పడి వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చాలా చోట్ల హెూటళ్లలో టిఫిన్ ధరలు రూ.40 లున్నాయి. ఇక్కడ కూడా పది రూపాయల సమస్య తలెత్తుతోంది. అక్కడా.. ఇక్కడా అని కాకుండా పది రూపాయలతో ముడి పడి ఉన్న ప్రతి సందర్భంలోనూ చిక్కులు తప్పడం లేదు. కొన్ని సందర్భాల్లో పది రూపాయల చిల్లర సమస్యతో మొదలయ్యే కిరికిరి.. రచ్చకు దారితీస్తోంది. ఈ సమస్య పెరుగుతున్నా ఆర్.బి.ఐ (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ) నుంచి పది రూపాయల నోట్ల సరఫరా కావడం లేదు. మార్కెట్లోకి పది రూపాయల నాణేలు వచ్చినప్పటికీ.. వాటిని ఎవరూ తీసుకోవడంలేదు. పది రూపాయల నోట్ల కోసం వ్యాపారులు బ్యాంకు మేనేజర్లను కోరినా లేవనే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఆర్బీఐ నుంచి సరఫరా లేనప్పుడు తామేం చేస్తామని చెబుతున్నారు.

ఆర్‌బీఐ పది రూపాయల నోట్లతోపాటు నాణేలు కూడా మార్కెట్లోకి విడుదల చేసింది. కానీ నోట్లు తప్ప లావాదేవీలు నాణేలతో జరగడం లేదు. పది రూపాయలు చిల్లర ఇవ్వాల్సిన స్థానంలో నాణేలు ఇస్తుంటే ఇటు వినియోగదారులు, అటు వ్యాపారస్తులు తీసుకోవడం లేదు. దీంతో సమస్య తీవ్రమవుతోంది. పది రూపాయల నాణేలు చెల్లవనే ప్రచారం జరగడంతో చలామణి కావడం లేదు. పది రూపాయల నోట్ల కొరత నేపథ్యంలో రూ.10 నాణేలను చలామణి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే పది నోట్ల కొరత తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# కుల వృత్తులకు చేయూతనందిస్తాం

సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని గౌడన్నలు ఎంతో ప్రచారం చేశారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే బలహీనవర్గాల గౌరవం పెరుగుతుందని గుర్తించిన గౌడన్నలు ఎన్నికల్లో తమకు అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. పౌరుషానికి, పోరాటానికి మారుపేరైన గౌడన్నలకు ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని భరోసా కల్పించారు. గౌడ సోదరుల భద్రత కోసమే ఈ రక్షణ కవచాలను అందిస్తున్నామని అన్నారు. ఎవరెస్టు ఎక్కిన వారి అనుభవం గౌడన్నల భద్రతకు ఉపయోగపడిందన్న సీఎం సభాముఖంగా వారిని అభినందించారు. వృత్తి నిర్వహణ సమయంలో గౌడన్నలు ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ కిట్ ఉపకరిస్తుందని తెలిపారు. గౌడన్నల కుల వృత్తిని ప్రభుత్వం కాపాడుతుందని, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో బలహీనవర్గాల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చారని ఆయన గుర్తు చేస్తూ, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం కంకణబద్ధమై ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న వన మహెూత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు సూచించారు. చెరువు గట్లపై కూడా ఈత చెట్లు నాటేలా ఇరిగేషన్ విభాగంతో మాట్లాడాలని అన్నారు. రహదారులు, చెరువుగట్లు, కాలువగట్ల వద్ద తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకో వాలన్నారు. కులవృత్తులపై ఆధారపడిన వారందరు పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. చేతి వృత్తులు, కులవృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలకు చెందిన పిల్లలు చట్టాలు రూపొందించే స్థాయికి ఎదగాలని అభిలషించారు. బలహీన వర్గాలు పాలకులుగా మారాలంటే అందుకు ఏకైక మార్గం చదువు మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే హయత్ నగర్ కు మెట్రో రాబోతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయని అన్నారు. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలను, మెడికల్, టూరిజం, పరిశ్రమలను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొంది స్తున్నామని వివరించారు. న్యూయార్క్ సిటీతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరం నిర్మించే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. ఊటీ కంటే అద్భుతమైన రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నామని అన్నారు. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రాబోతోందని, ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా ఈ జిల్లాను తీర్చిదిద్దుతామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్‌లు వచ్చాయని అన్నారు. మరో పదేళ్లు రాష్ట్రంలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేదిక ఆవరణలో ముఖ్యమంత్రి ఈత మొక్కలు నాటారు. గౌడన్నలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సహపంక్తి భోజనం చేశారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఎం వెంట శాసన సభాపతి గడ్డం ప్రసాద్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, భువనగిరి ఎంపీ శ్యామా కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి,దయానంద్, ఎగ్గే మల్లేశం, ఎవిఎన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, జిల్లా కలెక్టర్ శశాంక, బి.సి.వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వాన్ని పడగొడతామని ఆంబోతుల్లా మాట్లాడుతున్నారు**

బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కాంగ్రెస్ హైదరాబాద్‌కు ఏం చేసింది అంటున్నారు.. 'ఔటర్ తెచ్చింది మేము.. ఐటీ తెచ్చింది మేము.. ఎయిర్ పోర్ట్ కట్టింది మేము' అని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరేం చేశారు.. గంజాయి, డ్రగ్స్ తెచ్చారని బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము ఏదో ఒకటి చేసుకుంటూ పోతుంటే.. కాళ్ళల్ల కట్టె పెట్టే పనిలో వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు. వీళ్ళ పని ఐపోయింది అన్నోడు ఎక్కడ ఉన్నాడు.. కనపడకుండా పోయాడని సీఎం విరుచుకుపడ్డారు. రోజూ ఎవరున్నారు.. ఎవరూ లేరు అని లెక్క పెట్టే పనిలో ఉన్నాడని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడితేనే అభివృద్ధి జరుగుతుందని ప్రకాష్ గౌడ్ లాంటి వాళ్లు కాంగ్రెస్?లో చేరారని సీఎం పేర్కొన్నారు. రేవంత్ బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అందరూ తమ వైపు వస్తున్నారన్నారు. పార్టీలోకి వచ్చే వాళ్లకు ఏమిస్తా.. నా దగ్గర ఏముందని.. నా అంగీ లాగు అమ్మినా పైసా రాదని సీఎం తెలిపారు. ప్రకాష్ గౌడ్?కి, ఎగ్గే మల్లేశంకి పైసలు తక్కువ ఉన్నాయా.. ఎగ్గె మల్లేషమే ప్రపంచ బ్యాంకుకి అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడదోస్తామని ఇద్దరు ఆంబోతుల్లా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మైసమ్మకి ఇచ్చిన ఆంబోతులాగా ఉన్నారు వాళ్ళని దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ ప్రభుత్వాన్ని పడగొడతం పడగొడతా మంటున్నారు.. మీరు పడగొడతామంటే తాము నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు తమ దగ్గరికి వస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఒకడు మూడు నెలలు.. ఇంకోడు ఆరు నెలలు కూడా ఉండదంటున్నారు.. మూడు నెలలు ఆరు నెలలు కాదు.. పదేళ్లు ఈ ప్రభుత్వాన్ని నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమి చేయలేనోడు.. ఆరు నెలల్లో తాము ఏం చేయలేదని మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిన వాళ్ళు.. ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ ప్రజల నెత్తిన మోపారన్నారు. మాటలు మాట్లాడుతున్న మొనగాళ్లు.. చేసిన అప్పులకు ప్రతినెల 7000 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఏడాదికి 72,000 కోట్లు వడ్డీకే సరిపోతుంది.. తెలంగాణ సంసారం అప్పుల పాలయిందన్నారు. ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లపైకి వరద నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడీమెట్ల, సికింద్రాబాద్, బేగంపేట్, బోయిన్‌పల్లి, శేరిలింగంపల్లి, ఖైరాతాబాద్‌తో పాటు నగరవ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం డైరెక్టర్‌తో ఆయన కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాళాల వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గాలులకు చెట్లు విరిగిపడే ప్రమాదం ఉందని ఈవీడీఎం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రూ.13 కోట్లతో సంపులు, నాళాలను నిర్మించాలని అధికారులకు ఆదేశాలిచారు. శేరిలింగంపల్లి నెక్టర్‌గార్డెన్ , ఖైరతాబాద్‌లోని లోతట్టు ప్రాంతాల్లో దాన కిశోర్ పర్యటించారు. వరద నీరు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి పరిధిలోని నెక్టర్ గార్డెన్ వద్ద వరద నీటి వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆరు కోట్ల 30 లక్షల లీటర్ల కెపాసిటీతో నీటి సంపును నిర్మించాలని, మరో రూ.7 కోట్లతో నాళాలను నిర్మించాలని ఆదేశించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించి 45 రోజుల్లో పనులు పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. నగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షానికి రోడ్లపై భారీగా వాన నీరు నిలిచిపోయింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇదిలా ఉండగా.. నగరంలోని మారేడ్‌పల్లిలో భారీ వాన కురిసింది. 7.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వెల్లడించింది. యూసుఫ్‌గూడలో 7.4 సెంటీమీటర్లు, ముషిరాబాద్‌లో 7, షైక్‌పేటలో 6.9, శేరిలింగంపల్లిలో 6.8, ఖైరతాబాద్ 6.7, మారేడ్‌పల్లి 6.6, ఉప్పల్ 6.6, బేగంపేట 6 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. మల్కాజ్‌గిరి 5.8, కూకట్‌పల్లి 5.6, రహమత్‌నగర్ 5.6 వర్షాపాతం రికార్డయ్యింది. చందానగర్, కాప్రా, గాజులరామారం, కూకట్‌పల్లి, గోషామహల్, ఎల్‌బీనగర్, కార్వాన్, అల్వాల్, అంబర్‌పేట, మలక్‌పేట, సరూర్‌నగర్, సంతోష్‌నగర్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్, చాంద్రయాణగుట్ట, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని అధికారులు వివరించారు.

## హరీష్ రావు ఒక్కడే మంచి లీడర్

**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఓవైపు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే 9 మంది ఎమ్మెల్యేలు అధికారికంగా కాంగ్రెస్ గూటికి చేరుకోగా.. మరికొంత మంది సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి వచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని.. కానీ అలా వచ్చే ఎమ్మెల్యేలు కచ్చితంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే రావాలంటూ షరతు పెట్టటంతో వెనకాడుతున్నారని కమలనాధులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బండి సంజయ్.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు మంచి నాయకుడని.. ప్రజల మనిషి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడాడని.. ప్రజల కోసం ఆరాటపడే వ్యక్తి అంటూ ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక్కడే మంచి నేత అన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత.. ఆ కుటుంబ సభ్యులందరిపై అవినీతి ఆరోపణలున్నాయని.. కానీ హరీష్ రావు ఒక్కడే వివాదరహిత నేతల అంటూ కొనియాడారు. "ఇలా చెప్తున్నా అంటే.. హరీశ్ రావును నేను ఫోన్ చేశాననో, మాట్లాడాననో.. ఆయన బీజేపీలోకి వస్తున్నారనో.. అర్థం కాదు. ఆయనపై నాకున్న అభిప్రాయాన్ని చెప్తున్నా.. అంతే." అంటూ బండి సంజయ్ వెంటనే క్లారిటీ ఇచ్చారు. అయితే.. హరీష్ రావు బీజేపీలోకి రావాలన్నా.. ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందేనని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ఎలాగూ హరీష్ రావుకు జనాధరణ బాగానే ఉంది కాబట్టి ఆయన సులువుగానే గెలుస్తాడని.. బండి సంజయ్ చెప్పుకొచ్చారు. మరోవైపు.. బీజేపీలో బీఆర్ఎస్ఎల్పీ విలీనం అనేది ఒక డ్రామా అని బండి సంజయ్ కొట్టిపారేశారు. బీజేపీలోకి ఎవరు వచ్చినా రాజీనామా చేసే రావాలని మరోసారి క్లారిటీ ఇచ్చారు. అంతే కాకుండా.. గతంలో బీజేపీని, బీజేపీ నేతలను కేసీఆర్.. తీవ్రస్థాయిలో అవమానించారని గుర్తుచేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ.. హేళన చేస్తూ మాట్లాడేవారన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలిచామని.. బీఆర్ఎస్ పార్టీకి కనీసం ఒక్క సీటు కూడా రాలేదని ఎద్దేవా చేశారు.

ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ ఎక్కడుందని వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందంటూ విమర్శించారు బండి సంజయ్. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. బండి సంజ య్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఉన్నట్టుండి.. హరీష్ రావుపై బండి సంజయ్ ఎందుకు ఇంతగా ప్రశంసల జల్లు కురిపిస్తు న్నారన్న చర్చ మొదలైంది. ఒకవేళ.. హరీష్ రావును బీజేపీ నాయకత్వం టార్గెట్ చేసిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోటామోటా ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతుంటే.. కీలక నేత అయిన హరీష్ రావును బీజేపీలోకి లాకొచ్చుకుందామని కమలం పార్టీ ప్లాన్ ఏమైనా వేసిందా అని చర్చించుకుంటున్నారు బీఆర్ఎస్ శ్రేణులు. ఏమో.. మరి బండి సంజయ్ మాటల వెనుకు ఏం ఆంతర్యముందే ఆ కమలనాథునికే ఎరుక..!!

## జర్నలిస్టుల ఆత్మగౌరవ వేదిక నినాదం



సుగమం అవుతుందన్నారు. జర్నలిస్టులు రాజ్యాంగ అతీతులు కారని పూర్తి పరిపక్వతతో కథనాలు రాయాలని సూచించారు. లేదంటే అబాసు పాలవుతామని అన్నారు. సమన్వయంతో పని చేయగలిగితే ఊహించని ఫలితాలు వస్తాయని తెలిపారు. జనరల్ మేనేజర్ రామశర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రిక నడపడం అంత సులువు కాదన్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా జర్నలిజం విలువలు కొనసాగే విధంగా నినాదం పత్రిక ముందుకు సాగుతుందని తెలిపారు. పత్రిక కొనసాగేందుకు అవసరమయ్యే ఆర్థిక వనరుల విషయంలో యాజమాన్యానికి సిబ్బంది తోడుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఇంచార్జ మల్లేష్, వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉపేందర్, వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాజేందర్ లతోపాటు ఆయా జిల్లాల విలేకరులు పాల్గొన్నారు.

## బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి

వద్ద సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ ఎంజాయ్ చేశారు. జలపాతం ముందు భాగంలో ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. జలపాతంతోపాటు చుట్టూ పచ్చని అందాలను ఎంజాయ్ చేస్తూ ప్రకృతి ఒడిలో సేదతీరారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా.. ఆంధ్ర రాష్ట్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు తరలి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యాటకులు బొగత జలపాత ప్రాంగ ణంలో రోజంతా గడిపి విందులు, వినోదాలతో సందడి చేశారు.

### నేపాల్ తదుపరి ప్రధానిగా

## కేపీ శర్మ ఓలీ



**నేపాల్:** నేపాల్ ప్రధానిగా కేపీ శర్మ ఓలీ మరోసారి నియమితులయ్యారు. దేశంలో రాజకీయ సుస్థిరత నెలకొల్పేందుకు కేపీ శర్మ ఓలీ సారథ్యంలో మరో సంకీర్ణ సర్కార్ కొలువు దీరనున్నది. నేపాల్ ప్రధానిగా కేపీ శర్మ ఓలీ నియమితులు కావడం ఇది మూడోసారి. ప్రధానిగా శుక్రవారం ప్రజాప్రతినిధుల సభ విశ్వాసాన్ని నేపాల్ మావోయిస్టు పార్టీ నేత పుష్ప కమాల్ దహల్ ప్రచండ కోల్పోయారు. దీంతో నేపాల్ రాజ్యాంగంలోని 76 (2) అధికరణం ప్రకారం కొత్తగా ఏర్పాటు కానున్న ప్రభుత్వానికి కేపీ శర్మ ఓలీ సారథ్యం వహిస్తారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ -యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ (సీపీఎన్-యూఎంఎల్), నేపాల్ కాంగ్రెస్ (ఎన్‌సీ) పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాయి. కేపీ శర్మను తదుపరి ప్రధానిగా నేపాల్ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ఆదివారం నియమించారు. కేపీ శర్మ ఓలీతోపాటు కొత్త క్యాబినెట్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానిగా ప్రచండ.. పార్లమెంట్ విశ్వాసం కోల్పోయిన తర్వాత నేపాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేర్ బహదూర్ దౌబా మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్‌కు లేఖ సమర్పించారు. 165 మంది సభ్యులు గల నేపాల్ పార్లమెంటులో సీపీఎన్-యూఎంఎల్ పార్టీకి 77 మంది, నేపాలీ కాంగ్రెస్ పార్టీకి 88 మంది సభ్యులు ఉన్నారు. కేపీ శర్మ ఓలీ ఇంతకు ముందు 2015 అక్టోబర్ 11 నుంచి 2016 ఆగస్టు మూడో తేదీ వరకూ, 2018 ఫిబ్రవరి ఐదో తేదీ నుంచి 2021 జూలై 13 వరకూ నేపాల్ ప్రధానిగా పని చేశారు.

## దాడిని దేవుడే అడ్డుకున్నాడు

ఎన్నిక ర్యాలీలో పాల్గొన్న సమయంలో 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్ తుపాకీతో ట్రంప్ లక్ష్యంగా కాల్పులు జరిపారు. అదృష్టవశాత్తు ఈ దాడిలో బుల్లెట్ ట్రంప్ కుడి చెవిని తాకుతూ వెళ్లింది. స్వల్పగాయాలు అయ్యాయి. వెంటనే తేరుకున్న సీక్రెస్ సర్వీస్ ఏజెంట్లు ట్రంప్‌కి రక్షణగా నిలిచారు. దాడికి పాల్పడిన నిందితుడిని కాల్చి చంపారు. ఇదిలా ఉంటే తనపై జరిగిన దాడిపై తొలిసారి డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార ర్యాలీలో జరిగిన హత్యాయత్నం నుంచి బయటపడేందుకు దేవుడు సాయం చేశాడని ట్రంప్ ఆదివారం అన్నారు. అమెరికన్లు అంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. " అనుకోలేని ఘటనను జరకుండా దేవుడు మాత్రమే నిరోధించాడు." అని యూఎస్ మాజీ అధ్యక్షుడు అన్నాడు. "చెడు గెలవకుండా తోటి అమెరికన్లు ఏకం కావాలని" ట్రంప్ పిలుపునిచ్చారు. " ఈ తరుణంలో, మనం ఐక్యంగా నిలబడటం అమెరికన్లుగా మన నిజమైన పాత్రను చూపించడం, దృఢంగా ఉండీ చెడును గెలవడానికి అనుమతించకుండా ఉండటం చాలా ముఖ్యం" అని ఆదివారం ఉదయం ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారంలో రాశారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో సోమవారం ప్రారంభమయ్యే రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్‌కు హాజరవుతానని చెప్పారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు

### పతకాలు అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్):** ఆర్యవైశ్య ఆఫీసియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారు పతకాల బహుకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఎస్ఎస్ సీ, ఇంటర్, ఎం సెట్, నీట్, ఐఐటి లలో అత్యంత ప్రతిభ కనపర్చిన 23 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు ఎమ్మెల్యే బంగారు పథకాలు బహుకరించారు.

ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ఆర్యవైశ్య లలో ప్రతిభవంతమైన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వారికి శుభా కాంక్షలు తెలిపారు. విద్య ఒక్కటే మనిషి తలరాతను మార్చే శక్తి ఉందని,విద్యార్థులు బాగా చదువుకొని తల్లితండ్రులకు,ఇందూర్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చదువుకునే పేద విధార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నిజామాబాద్ అంటేనే తెలంగాణ రాష్ట్రంలో మంచి పేరు ఉందని విద్యావంతులు, జాతీయ స్థాయి క్రీడాకారులు మన జిల్లాలో ఉండటం ఇందూర్‌కి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలిపెద్ది శంకర్ గుప్త , రాష్ట్ర అధ్యక్షులు, హైదరాబాద్ పోల శ్రీధర్ గుప్త , రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్, కందికొండ శ్రీనివాస్ గుప్త ,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి, హైదరాబాద్, కొండ వీరశేఖర్ గుప్త ,అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం (పట్టణ), ధన్ పాల్ శ్రీనివాస్ గుప్త , అధ్యక్షులు నూతన వైశ్య ఉన్నత పాఠశాల (మాణిక్ భవన్) పెండ్యాల శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయము గజవాడ గణేష్ గుప్త, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే

# బీసీ కుల గణన చేయాలి

### జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరిచి కులగణన చేయాలని లేకపోతే మరో మండల్ పోరాటం తప్పదని జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నగరంలోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు దూరమైనందునే బీజేపికి పూర్తి మెజారిటి రాలేదని, బీసీలకు అడ్డు వచ్చే వారిని గద్దెదింపక తప్పదన్నారు. మొన్నటి కేంద్ర ఎన్నికలే బీసీల ఐక్యతకు నిదర్శనమన్నారు. కుక్కలకు, పులులకు, అడవి జంతువులకు లెక్కలు ఉన్నాయి కాని బీసీల లెక్క లేకపోవడం శోచనీయమన్నారు. బీసీల లెక్కలు తీస్తే జాతీయ సమగ్రతకు లాభమే కాని ఎటువంటి ఇబ్బంది ఉండదని, భాషా పరమైన లెక్కలు, జాతుల పరమైన లెక్కలు ఉన్నప్పుడు బీసీల లెక్కలే ఎందుకు ఉండవని ప్రశ్నించారు. సభ ప్రారంభానికి ముందు దివంగత నాయకులు డి.శ్రీనివాస్ కి నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల ప్రసాద్, గంగా కిషన్, కరిపే రవిందర్, దర్శనం దేవేందర్, మాడవేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్, చంద్రమోహన్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నారాయణ రెడ్డి తో పాటురాష్ట్ర నాయకులు బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ,బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ రాష్ట్ర, కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనగల శ్యాం కుమార్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వేముల వెంకటేష్ సురేందర్ తదితరులున్నారు.

## కూరగాయల భవన నిర్మాణ పనులను పరిశీలించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి జులై 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల విక్రయ మార్కెట్ భవనంలో తుదిదశకు చేరుకున్న గదుల నిర్మాణం పనులను చైర్ పర్సన్ జక్కుల శ్వేత మున్సిపల్ అధికారులు సిబ్బంది నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడుతు కూరగాయల మార్కెట్ భవనంలో గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.భవన నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేసినట్లయితే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయం సహకారాలతో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.చైర్ పర్సన్ వెంట కౌన్సిలర్ కొమ్ముల సురేష్,ఎంఎఈఈ సందీప్ సిబ్బంది, నాయకులు నెలికంటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## బస్తీలోని పలు సమస్యలపై వినతి పత్రం



**హైదరాబాద్, జులై14(నినాదంన్యూస్):** తార్నాక డివిజన్ లోని లాలాపేట్ వినోభా నగర్ బస్తీ వాసులు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, TTUC రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి దంపతుల్ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. బస్తీలోని పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా వినోభా నగర్ బస్తీలో విషపూరితమైన నాగు పాములు సంచరిస్తున్నాయని, పిల్లలు, ఆడవాళ్లు, వృద్ధులు భయందోళనకు గురవుతున్నామని, కావున సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేయగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారించాలని ఆదేశించగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మకు బోనమెత్తిన నర్సింగాపూర్



**ధర్మారం జులై 14 ( నినాదం న్యూస్):** మండలంలోని నరసింగాపూర్ గ్రామంలో ఈరోజు బోనాలు తీసి. మొక్కలు చెల్లించుకున్నారు ఈ క్రమంలో బైండ్ల వారి డబ్బు ఛ ప్పులతో గ్రామ ప్రజలు అమ్మవారి వద్దకు వెళ్లి పోచమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎంపీటీసీ లు సురుగంటి శ్రీనివాస్ రెడ్డి బద్దం అజయ్పాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ బద్దం లింగారెడ్డి, బంగుటకు కొమురయ్య, స్వర్గం రాములు, భూమేష్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇదేం అంగన్వాడి కేంద్రం...?

### ఇష్టానుసారంగా అంగన్వాడీల పనితీరు..!

- గత వేసవిలోను ఇదే తీరుగా పనిచేసిన అంగన్వాడి కేంద్రాలు...?
- తల్లిదండ్రుల ఆరోపణ..?
- శుద్ధ వాగు తండాలో తాళం వేసి ఉన్న అంగన్వాడి కేంద్రం...?



**పాలేరు జులై 14(నినాదం న్యూస్):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యానికి తూట్లు పొడిచే విధంగా తయారయింది. పాలేరు నియోజకవర్గంలోని అంగన్వాడీల పనితీరు. గత వేసవిలోనూ ఇష్టానుసారంగా కార్యకలాపాలు నిర్వహించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు సమయానికి గుడ్లు పాలు ఇతర పౌష్టికాహారం పొందేందుకు నియోజకవర్గంలోని పలు అంగనవాడి కేంద్రాలలో కేంద్రాల నిర్వహకులు లేకుండా వెనుతిరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ కరువుతో పాటు సంబంధిత అధికారుల పనితీరు వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం దెబ్బతింటుందని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించ డంతోపాటు పిల్లలకు క్రమశిక్షణ ఆటపాటలు పౌష్టిక ఆహారం అందించే అంగన్వాడీ కేంద్రాలు నిర్వాహకుల ఇష్టారాజ్యంగా మారిందనే ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు జరుపుతున్న ఆయా అంగన్వాడి కేంద్రాల నిర్వాహకుల పనితీరు వలన నీరు కారిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా పాలేరు నియోజకవర్గం లోని తిరుమలా య పాలెం మండలంలోని సుద్దవాగు తండాలోని అంగన్వాడి కేంద్రం నిర్వాహకులు విధులకు దుమ్మాకొడుతూ తమ సొంత పనులు చక్కబెట్టుకుంటున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేంద్రానికి వచ్చే గర్భిణులు బాలింతలు చిన్నారులకు పోషక ఆహారం అందించాల్సిన అంగన్వాడీ కార్యకర్తలు మధ్యాహ్ననికే ఇంటి బాట పట్టడంతో పలువురు తల్లిదండ్రులువిస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఈవ్యవహారంపై సిడిపిఓ బాల త్రిపుర సుందరి దేవిని నినాదం న్యూస్ వివరణ కోరగా అంగన్వాడి కేంద్రం తెరిచిన మాట వాస్తవమే కానీ గ్రామంలో పీర్ల పండగ ఉండటం వలన పీర్లకు నీళ్లు పోసేందుకు వెళ్లినట్లు విచారణలో తెలిసిందని ఆమె అన్నారు.తన పరిధిలో నేలకొండపల్లి కూసుమంచి తిరుమలాయపాలెం మండలాలలో 251 అంగన్వాడీ కేంద్రాలు ప్రతి రోజు బాలింతలు గర్భిణీలకు గుడ్డుతో పాటు భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కూడా ఉంటుందని ప్రతినిధి ప్రశ్నించగా ఆదివారం సెలవు ఉంటుందని ఆరోజు గ్రుడ్డును తర్వాత అందిస్తామ ని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మినీ అంగ న్వాడి కేంద్రాలలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అంగన్వాడి కేంద్రాల పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నదని నియోజకవర్గానికి చెందిన పలువురు తల్లిదండ్రులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

## బీమాల ఏసు మృత దేహానికి నివాళులు



**పాలేరు జులై 14(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో సీనియర్ మాల మహానాడు నాయకుడు పెద్ద మాల బీమాల ఏసు( 65) శనివారం రాత్రి అనారోగ్య కారణంతో మృతి చెందారు ఆ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు గుంటేటి వీరభద్రం. ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి.గుమ్మడి కనకరాజు. ఖమ్మం రూరల్ మండలం మాల మహానాడు అధ్యక్షుడు పెరమాలపల్లి భాస్కర్. నేలకొండపల్లి మండల మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు. బట్ట పోతుల ప్రకాశం. దాసరి స్వామినాథం. మండల మాల మహానాడు మాజీ అధ్యక్షుడు. చింతమల్ల మట్టయ్య. తదితరులు యేసు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు జిల్లా నాయకుడు అవిటి మధు.నాయకులునోసిన లక్ష్మయ్య. బందెల ప్రసాద్. బీమాల మధు. మండల నాయకులు.దుంపల సుధాకర్. బీమాల రాజు. బీమాల కిషోర్. దుంపల బాలస్వామి. దుంపల దేవదాస్.పాలపాటి జోనేష్.

## ఎమ్మెల్యేను కలిసిన భాజపా నాయకులు



**అల్వాల్, జులై 14 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు. బొల్లారం రైల్వే ఆర్.యు.బి పనులను ప్రారంభించెందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషికి అభినందిస్తూ, సబ్ రిజిస్ట్రారు కార్యాలయం అల్వాల్ కు తీసుకురావాలని మచ్చబొల్లారం డివిజన్లో సి.సి.రోడ్లు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేయడంలో పార్టీల కతీతంగా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఆర్.యు.బి పనులకు రైల్వే అధికారులు సహకరిస్తున్నారని, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.ఎమ్మెల్యేని కలిసి వారిలో డి.వెంకటేష్, పి.మల్లిఖార్జున్ యాదవ్, మోయి సుజాత పద్మిని,, అజిత్ సాయి,రమేష్,ఆనంద్ నవీన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

### పీఆర్‌టీయుటీఎస్

# సభ్యత్వ నమోదు

### పిఆర్‌టీయుటిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం

**కాగజ్ నగర్ జులై 13 (నినాదం న్యూస్):** జిల్లాలోని 15 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో ఆదివారం PRTUTS జిల్లా కార్యవర్గ సమావేశం జూమ్ వేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు ఆడె ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లు అన్ని ఈ నెలలో క్లియర్ చేపిస్తామని, సెప్టెంబర్ మాసం వరకు నూతన ఉపాధ్యాయులు నియామకమైన తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులందరు రిలీవ్ అవుతారని ,SGT ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల లలో 5500 ప్రధానోపాధ్యాయులు పోస్టులు మంజూరు కోసం కృషి చేస్తామని,, 317 ద్వారా ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు వారి సోంత జిల్లా కు బదిలీ కోసం కృషి చేస్తామని,సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ కోసం కృషి చేస్తామని, అదేవిధంగా ఏకీకృత సర్వీసు నిబం ధనల సాధించి మండల విద్యాధికారి పోస్టులను డైట్ లెక్చరర్ పదోన్నతులు ద్వారా లభించే విధంగా కృషి చేస్తామని, పదోన్నతులు లలో లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లో పదోన్నతులు వచ్చే విధంగా కృషి చేస్తామని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునద్ద రించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామని తెలి య జేశారు. రాష్ట్ర వ్యాప్తంగా PRTU సభ్యత్వం నమోదు కార్య క్రమంలో బాగంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో 15 మండలాల్లో 18 జూలై గురువారం అన్ని మండలాలలో PRTUTS సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని,ప్రభుత్వ ,లోకల్ బాడీ, ఏయిడెడ్,మోడల్ స్కూల్, ఐటిడిఏ, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్, మహాత్మజ్యోతి పూలే,గురుకుల,రెసిడెన్షియల్, సమగ్రశిక్షలో పనిచేస్తున్న వారి నుంచి, అన్ని విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి సభ్యత్వం నమోదు కార్యక్రమం చేయాలి.ఉపాధ్యాయ మిత్రులందరికీ తెలియజేయునది ఏమనగా క్రియాశీల సభ్యత్వం 500/- రుపాయలతో చేయటం ద్వారా 200 రూపాయలు సంక్షేమ నిధికి జమవుతాయి. ఏఉపాధ్యాయునికైన అకాల మరణ సంభవిస్తే PRTUTS సంఘ పక్షాన ఒకలక్ష రూపా యలు మీ మండల జిల్లా శాఖ ద్వారా రాష్ట్ర శాఖ సంక్షేమ నిధి నుంచి అందిస్తుంది తెలియజేస్తు న్నాము. కార్యక్రమంలో మం డల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ సీనియర్ కార్యకర్తలం దరు పాల్గొనలని కోరుచున్నాము. కార్యక్రమంలో ఎనగంటి బిక్షపతి, చునార్కర్ అనిల్ కుమార్, గుండు యాదగిరి,ఆడే దత్తు, మోహన్, సునార్క్ గణపతి, దేవ్ రావు చౌహాన్ ,పత్తి పాక శ్రావణ్, కమలాకర్ రెడ్డి, సునీత ,ఉప్రేవినేష్ ,జగదీష్, జాడి శ్రీనివాస్, పురుషోత్తం, రవిశంకర్, సాంబశివ రావు, లెవన్ కుమార్ ఇందారపు వికాస్, వసంత్ రామారావు, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా భాష్యం వార్షికోత్సవం



**అల్వాల్ జులై 1(నినాదం న్యూస్):** భాష్యం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.శనివారం భాష్యం ఉన్నత పాఠశాల అల్వాల్ వార్షిక ఫ్రెషర్స్ డేని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో 5వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పలు వినోదాత్మక కార్యక్రమాలతో అలరించారు.నృత్యం పాటలతో ప్రతిభను అన్వేషించడంతో పాటు వారి వ్యక్తిగత ప్రతిభను చాటుకున్నారు.ఈవేడుకలో సీనియర్స్ జూనియర్స్ తేడా లేకుండా నిత్య ప్రదర్శనలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో జెడ్ఈఓ మార్కండేయులు, ప్రిన్సిపాల్ అమూల్య, ఫ్రెషర్స్‌కి తమ హృదయపూర్వక స్వాగతం పలికారు. విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించడానికి విద్యార్థిని విద్యార్థులుర్థులుచేయాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు హితబోధ చేశారు.

## ఘనంగా గంగపుత్ర ముత్యాల పోచమ్మ బోనాలు



**ఖానాపూర్ 14 (నినాదం న్యూస్):** ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లోని గంగపుత్ర ముత్యాల పోచమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఇంద్రనగర్, శ్రీరామ్‌నగర్ నుంచి గొల్లెనతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో గంగపుత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గంగపుత్రులతోపాటు వివిధ సంఘాల కులాలు పాల్గొని వారి మొక్కులను చెల్లించుకున్నారు.

# బోధన్ జిల్లా ఆసుపత్రిలో ఉచిత డయాలసిస్ సేవలు

- ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు హితవు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్) :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చిన ఉచిత దయాలసిస్ సేవల విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ప్రారంభించారు. డయాలసిస్ విభాగం ద్వారా రోగులకు అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఇరవై మంది వరకు డయాసిస్ సేవలు వినియోగించుకోవచ్చుని వైద్యులు తెలిపారు. చుట్టుపక్క మండలాల నుండి డయాలసిస్ పేషంట్లు ఇక్కడికి వస్తారని, ఏకకాలంలో ఏడుగురు చొప్పున రోగులకు దయా లసిస్ చేయవచ్చని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రోగులకు మెరు గైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ ప్లాంట్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఇతర విభాగాలను కలెక్టర్ సందర్శించి, స్థానికంగా గల సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. వైద్యుల కొరత ఉన్నట్లయితే కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ కె.గంగాధర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఆర్.ఎం.ఓ డాక్టర్ అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
O.S. No.3132 OF 2024

**BETWEEN:-**
**1.MRS. JYOTSNA JOSHI,**
W/o. Late Mr. Vinod Joshi,
Age: 68 Years, Occ: Housewife,
R/o. H.No: 2-2-1123/8, 2nd Floor, New Nallakunta, Hyderabad,
Telangana State - 500044.

**2.MRS. DEEPTI HEMANT LUTHRIA,**
D/o. Late Mr. Vinod Joshi,
W/o. Hemant D Luthria,
Age: 44 Years, Occ: Pvt. Service,
R/o. H.No: 6122, Sobha Silicon Oasis, Hosa Road, Doddanagamangala Village, Beratena Agrahara, Electronics City, Bengaluru, Karnatake State - 560100.

**...PLAINTIFFS.**

**AND**

**1. THE TAHSILDAR, (MANDAL REVENUE OFFICER),** AMBERPET MANDAL, HYDERABAD.
2. ALL CONCERNED.

**... DEFENDANTS**

Please take notice that, the Plaintiffs have filed suit for declaration, declaring the Plaintiffs as Legal Heirs and Successors of LATE MR. VINOD JOSHI against the defendants and the same is posted to 08.08.2024 for appearance of the Defendant No. 2. The Defendant No. 2 should be present either by themselves or through their counsel on the above said date, failing which the Defendant No. 2 will be set Ex-Parte and appropriate orders may be passed by the Hon'ble Court as per the Law.

**BY ORDER OF THE COURT**
K. ANOOP KUMAR
BHAGWANDAS JHWAR
P. SURYA PRAKASH
ABHIJAY JHAWAR
OFFICE AT: 3-6-313, BASHEERBAGH, HYDERABAD - 29.
PHONE NO: 9000497571.

# ఖాసీల వీరఖడ్గం తీరద్ సింగ్

ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసిన భారతీయులలో వెలుగు చూడనివారు చాలామంది ఉన్నారు. మేఘాలయకు చెందిన ఖాసీ తెగ గిరిజనులు పరాయి పరిపాలనను వ్యతిరేకించిన వీర యోధులు. తెల్లదొరల కుటిలరాజకీయ ఎత్తుగడలతో ఖాసీల స్వరాజ్యాలను వశపరచుకునే ప్రయత్నాలను ఖాసీలు తిప్పి కొడుతూ స్వయం పాలన సమరానికి పూనుకున్నారు. ఖాసీ తెగ గిరిజనులు దక్షిణ అసోంలోని సిల్హెట్ ప్రాంతంలో ఉత్తరం కింది భూభాగానికి మధ్యగల 3,500చదరపు మైళ్ల విస్తీర్ణంలో నివసిస్తున్నారు. పూర్వం నుండే ఖాసీ కొండల్లో 30 దాకా ఖాసీల రాజ్యాలుండేవని, ఇవన్నీ సత్సంబంధాలు కలిగిన ఖాసీల గణతంత్ర రాజ్యాలుగా పరిపాలింపబడేవని చరిత్రను బట్టి తెలుస్తోంది. ఒక్కో ఖాసీ రాజ్యానికి సర్దార్లు, స్వంత మంత్రి మండలి ఉండేది. ఇలాంటి అదిమ ఖాసీ తెగలో పోరాటపటిమ గల యోధుడు తీరద్ సింగ్. తీరద్ 1802లో మొయిరాంగ్ లో జన్మించాడు. అసోంలో అధికారం చలాయిస్తున్న ఆంగ్లేయులు ఖాసీ కొండలపై కాలుమోపి ఆదివాసీల రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలనే కుట్ర పన్నారు. అసోం ఈశాన్య ప్రాంత గవర్నర్ జనరల్ కు ఏజెంటుగా వున్న డేవిడ్ స్కోట్ ఖాసీ కొండల నుండి సిల్హెట్ ను కలుపుతూ అసోం దిగువ క్షేత్రం వరకు రోడ్డు నిర్మించేందుకు పథక రచన చేశాడు తీరద్ సింగ్. ఈ కుట్రలను ఛేదించి తెల్ల దొరలను ఎదిరించి పోరాడిన ఖాసీలలో తీరద్ సింగ్ గొప్ప వీరుడు. ఆదివాసీ యోధుడు. డేవిడ్ ఏర్పాటు చేసిన రోడ్డు మార్గంలో సర్దార్ బీవాన్ సింగ్ చెర్రా, సర్దార్ చత్రసింగ్ (నుంగక్లా) రాజ్యాలున్నాయి. అయినప్పటికీ ఈ రోడ్డు మార్గాలను ఒప్పుకున్నా మరో ప్రక్క మిల్లమ్ రాజ్య ఖిరేం సర్దార్ సహా మిగతా ముఖ్య ఖాసీలు దాన్ని వ్యతిరేకించారు. 1826లో ఛత్రసింగ్ మరణానంతరం నుంగక్లా ప్రజలు డేవిడ్ స్కోట్ ఆధ్వర్యంలో తీరద్ సింగ్ ను తమ సర్దార్ గా ఎన్నుకున్నారు. 18 నెలలు గడిచిన తర్వాత బ్రిటీషోళ్లు తమకు పన్ను కట్టవలసిందిగా తీరద్ సింగ్ పై ఒత్తిడి పెంచారు. అంతే గాక టానీ క్షేత్ర రాజుగా వున్న బలరాం సింహాతో తీరద్ సింగ్ యుద్ధానికి తలపడ్డాడు. తెల్లదొరలు మాత్రం బలరాం సింహకు సహకరించిన తీరుకు ఆగ్రహించిన తీరద్ సింగ్ ఖాసీ కొండల నుండే బ్రిటీష్ పాలకులను తరిమేయాలని శపథం చేశాడు. 1829, ఏప్రిల్ 4న మిలియమ్ రాజ్య సర్దార్ తో కలిసి తొలిసారిగా బ్రిటిషోళ్లపై దాడి చేశాడు తీరద్ సింగ్. నుంగక్లా గ్రామ తహసీల్దార్ గా ఉన్న మహీధర్ బరువాతో సహా చాలా మంది అధికారుల్ని పట్టుకున్నాడు. అంతేగాక కెప్టెన్ బోడింగ్ ఫీల్డ్, కెప్టెన్ బర్లటన్లను ఖాసీలు పట్టుకుని ప్రతీకారం తీర్చుకున్నారు. ఖాసీల ఉద్ధృత పోరాటానికి దిగొచ్చిన ప్రభుత్వం బందీలుగా ఉన్న ఖాసీలందర్నీ విడుదల చేసింది. దీంతో ఖాసీ కొండల్లో నివసిస్తున్న వనవాసులందరూ తీరద్ విప్లవ సైన్యంలో చేరడంతో ఉద్యమ బలం పెరిగింది. ఈ ఉద్యమ తీవ్రతను గమనించిన మైదానప్రాంత వాసులు కూడా ప్రభుత్వానికి పన్నులు కట్టడం మానేశారు. బ్రిటీష్ పాల నకు వ్యతిరేకంగా సాగుతున్న తీరద్ సింగ్ స్వాతంత్ర్య పోరాటానికి ప్రజల అండదండలు పెరిగాయి. వేల మంది అస్త్ర శస్త్రాలు బూని గౌహతి నుండి తెల్లదొరల సైన్యాలను తరిమి వేయడానికి ఖాసీలు సిద్ధమయ్యారు.

భారత విప్లవాన్ని అడ్డుకోవాలంటే తీరద్ ను అంతం చేయాల్సిందేనని బ్రిటీష్ కెప్టెన్ లిస్టర్ నాయకత్వంలో ఒక సైనిక బృందాన్ని సిల్హెట్ కు పంపారు. ఈ విషయం తెలుసుకున్న తీరద్ సింగ్ తమ అనుచరులైన వనమోన్, మాన్ సింగ్ లతో కలిసి చాకచక్యంగా తప్పించుకున్నాడు. తీరద్ సింగ్ యుద్ధ వ్యూహాలను పసిగట్టిన బ్రిటీష్ ఏజెంట్ డబ్ల్యు బ్రెకరఫ్ట్, టిసి రాబర్ట్ సన్ ప్రభుత్వానికి సూచించారు. కష్టతరమైనా తీరద్ తన పోరాటంలో వెనకడుగు వేయలేదు. కాని కొందరి సహచర విప్లవకారుల మోసం వల్ల తీరద్ సింగ్ బ్రిటిషోళ్లకు లొంగిపోక తప్పలేదు. 1833, జనవరి 26న తీరద్ ను గౌహతికి పంపించి సైనిక న్యాయస్థానంలో విచారణ జరి పించారు. బ్రిటిష్ వ్యతిరేక విధానాలకు పాల్పడినందుకు తీరద్ ను దోషిగా నిలబెట్టారు. ఆ తర్వాత తీరద్‌ను ఢాకా జైలులో దుర్భర జీవనం గడుపుతూ 1835, జూలై 17న తనువు చాలిం చాడు. ఈశా న్య రాష్ట్రాల్లోని మేఘాలయ, అసోంలోని ఆదివాసీ స్వతంత్ర రాజ్యాల్లో తెల్లదొరల చొరబా టును ధిక్కరించి, విప్లవ శంఖాన్ని పూరించిన తీరద్ సింగ్ ప్రతి భారతీయుడు గర్వించదగ్గ ఆదివాసీ వీర యోధుడు.

**గుమ్మడి లక్ష్మీ నారాయణ, ఆదివాసీ రచయితల వేదిక, సెల్: 9491318409**

## సామాజిక సేవలకు ప్రతిరూపం
# దుర్గాబాయ్ దేశ్‌ముఖ్



ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయో ధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు. 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాథ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షారతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 - నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు. అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# నైపుణ్యాలతో కూడిన విద్య విజయానికి వారధి



డిసెంబర్ 2014లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూలై 15ని ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవంగా ప్రకటించే తీర్మానాన్ని ఆమోదించింది. నిరుద్యోగం, ఉపాధి కింద ఉన్న సవా ళ్లను పరిష్కరించే సాధనంగా నేటి యువతకు మెరుగైన సామాజిక ఆర్థిక పరిస్థితులను సాధించడమే దీని లక్ష్యం. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం 2024 యొక్క థీమ్ "శాంతి మరియు అభివృద్ధి కోసం యువత నైపుణ్యాలు". ఇది శాంతి నిర్మాణం, సంఘర్షణల పరిష్కారంలో యువకులు పోషించే కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

**నైపుణ్యం ఎందుకు:** నైపుణ్యాల అభివృద్ధి అనేది యువత పని చేయడానికి సాఫీగా మారడానికి ఒక ప్రాథమిక సాధనం. యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఎజెండాలో యువతకు నైపుణ్యాలతో కూడిన ఉద్యోగాల కల్పన అనేది ప్రధానంగా ఉంది. సంబంధిత నైపుణ్యాలు కలిగిన యువతతో పాటుగా పెద్దల సంఖ్య కూడా గణనీయంగా పెరగాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4.4 లక్ష్యించింది. ప్రపంచం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వీటిలో చాలా వరకు యువతను ప్రభావితం చేస్తాయి. విద్య, స్థిరత్వానికి భంగం కలిగించే హింసాత్మక సంఘర్షణలు, ప్రతికూలతను పెంపొందించే ఆన్‌లైన్ వాతావరణం లాంటివి నిరంతర ఆర్థిక అసమానతలకు కారణమవుతాయి. ఈ సమస్యలు వ్యక్తిగత భవిష్యత్తునే కాకుండా సమాజం యొక్క మొత్తం స్థిరత్వాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. శాంతి సంస్కృతిని పెంపొందించడానికి, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను పెంపొందించడానికి, అందరికీ మరింత న్యాయమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి అవసరమైన నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయడం చాలా కీలకం.

**నైపుణ్య సంక్షోభం:** ప్రపంచం అత్యవసర నైపుణ్యాల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోని నలుగురి యువకులలో ఒకరు మాత్రమే ఉపాధి మరియు మంచి జీవనోపాధికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునే మార్గంలో ఉన్నారు. ఇది పేదరికాన్ని వారి జీవితంలోకి నెట్టివేస్తుంది. యువకులు పెద్దవారి కంటే నిరుద్యోగులుగా ఉండటానికి దాదాపు మూడు రెట్లు ఎక్కువ అవకాశం ఉంది. తక్కువ నాణ్యత గల ఉద్యోగాలు, లేబర్ మార్కెట్లలో అసమానతలు, అదనంగా మహిళలు తక్కువ ఉపాధి, తక్కువ జీతం, పార్ట్ టైమ్ ఉద్యోగాలు లేదా తాత్కాలిక ఒప్పందాల క్రింద పని చేసే అవకాశం ఉంది. రాబోయే 15 ఏళ్లలో యువత ఉపాధి అవసరాలను తీర్చేందుకు 60 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని ఇటీవలి అంచనాలు సూచిస్తున్నాయి. 2021 లో దాదాపు 7.5 కోట్ల మంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు. 40.8 కోట్ల మంది ఉపాధి పొందారు. ప్రపంచ వ్యాప్తం గా 73.2 కోట్ల మంది శ్రామిక శక్తికి దూరంగా ఉన్నారు. 2020లో ఉపాధి, విద్య లేదా శిక్షణ లో లేని యువత వాటా 23.3 శాతానికి పెరిగింది, ఇది మునుపటి సంవత్సరం కంటే 1.5 శాతం పాయింట్లు పెరిగింది. ఇది కనీసం 15 ఏళ్లలో చూడని స్థాయి. 2021 మరియు 2030 మధ్య యువత జనాభా 7.8 కోట్లకు పైగా పెరుగుతుంది. ఈ పెరుగుదలలో దాదాపు సగం తక్కువ ఆదాయ దేశాలే. విద్య మరియు శిక్షణ వ్యవస్థలు ఈ సవాలుకు ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది. మంచి నాణ్యత కలిగిన అప్రెంటిస్‌షిప్‌లు, చక్కగా రూపొందించబడిన ఇంటర్న్‌షిప్‌లు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు మొదటిసారి ఉద్యోగార్థులకు మరియు యువ గ్రాడ్యుయేట్‌లకు లేబర్ మార్కెట్‌లోకి ప్రవేశ పాయింట్లను అందించగలవు.

**నిర్మాణాత్మక నిరుద్యోగం ప్రధాన కారణం:** యువత నిరుద్యోగానికి ఒక కారణం నిర్మాణాత్మక నిరుద్యోగం. నిర్మాణాత్మక నిరుద్యోగం అనేది ఆర్థిక వ్యవస్థలోని కార్మికులు అందించే నైపుణ్యాలు మరియు యజమానులు కార్మికులు డిమాండ్ చేసే నైపుణ్యాల మధ్య అసమతుల్యత కారణంగా ఏర్పడే అసంకల్పిత నిరుద్యోగం. దీనిని నైపుణ్యాల అంతరం అని కూడా పిలుస్తారు. నిర్మాణాత్మక నిరుద్యోగం తరచుగా సాంకేతిక మార్పుల వల్ల అనేక మంది కార్మికుల ఉద్యోగ నైపుణ్యాలను వాడుకలో లేకుండా చేస్తుంది. నిర్మాణాత్మక నిరుద్యోగం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాలను ప్రభావితం చేస్తుంది మరియు ఇది ఆర్థిక వ్యవస్థలను మాత్రమే కాకుండా 2030 సుస్థిర అభివృద్ధి ఎజెండాలో ఊహించిన సమానమైన మరియు సమ్మిళిత సమాజాలకు పరివర్తనకు ఆటంకం కలిగిస్తుంది.

**సవాళ్లు పరిష్కారాలు...** సంఘర్షణలు హింస మరియు అస్థిరతకు మరింత దోహదం చేస్తాయి. ఇవి ఉద్యోగ కల్పనకు విఘాతం కలిగిస్తాయి. అనేక కార్యాలయాల్లో లింగ ఆధారిత హింస, వేధింపులు ఎక్కువవుతున్నాయి. వేధింపులు, హింస సంఘర్షణలు లేని కార్యాలయాలు అవసరం. నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విద్య మరియు ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించాలి. వేగవంతమైన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పురోగతి, ఆర్థిక ప్రాధాన్యతలను మార్చగలిగే నైపుణ్యాలు అవసరం. కార్మికులు మరియు యువ పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలి. వివిధ పరిశ్రమలలో కృత్రిమ మేధ సాంకేతికతల యొక్క వేగవంతమైన ఏకీకరణ పని యొక్క దృశ్యాన్ని మారుస్తుంది. భవిష్యత్తు ఉద్యోగాల కోసం యువతను సిద్ధం చేయడానికి వారికి అవసరమైన నైపుణ్యాలను సమకూర్చడం చాలా ముఖ్యం. ఆర్థిక వ్యవస్థలో యజమానులు కార్మికులుకు డిమాండ్ చేసే నైపుణ్యాలను అందించాలి.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

# వలస కార్మికులకు రక్షణ కరువు



బాలసాని రాజయ్య : ఫ్రీలాన్ జర్నలిస్టు పెద్దపల్లి 9441970025

పొట్ట చేత పట్టుకొని రాష్ట్రంగాని రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం లో వచ్చి ఇటుక బట్టీలలో,రైస్ మిల్లులలో పని చేస్తున్న కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పని చేస్తున్న కార్మికులకు రక్షణ లేక నానా అవస్థలు పడుతు ప్రాణాలు పోతున్న పట్టించుకునే వారు లేక ఇబ్బందులకు గురవు తున్నారు.కార్మికులను ఒప్పందల పేరుతో కట్టు బానిసలుగా చేసుకుంటూ వాళ్ళ బతుకులతో మిల్లుల, ఇటుక బట్టి ల యాజమాన్యం ఆటలాడుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం యజమానులు వారికి చేతికి సరైన డబ్బుల ఇవ్వక పోవడంతో కడుపునిండ తిండి లేక పోవడం , శ్రమను దోచు కోవడమే కాకుండా వారుపై భౌతికంగా మానసికంగా దాడులు చేస్తున్నారు. కార్మికుల ప్రాణాలను సైతం బలిగొన్న సంఘటనను కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెద్దపల్లి లో చాలా ఉన్నాయి. యజమానులు వారి శ్రమను దోచుకుంటూ లైంగికంగా వేధిస్తూ ప్రాణాలు తీస్తున్నప్పటికీ మామూళ్ల మత్తులో అధికారులు పై పై విచారణలు జరుపి చేతులు దులుపుకుంటున్నారు. కార్మికులకు ఎన్ని చట్టాలు వున్న యజమానులకు మాత్రమే చుట్టాలుగా మారి వలస కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నరు తమ రాష్ట్రాలలో పంటలు లేక కూలి పనులు దొరకక తెలంగాణ ప్రాంతానికి తరలివస్తున్న వలస కార్మికులకు రక్షణ కరువైంది. రైస్ మిల్లులలో,ఇటుక బట్టి లలో కార్మికుల శ్రమను దోచుకుంటూ యజమానులు వేధింపులకు గురిచేస్తూ కోడి కూత నుంచి మొదలుకొని రాత్రి 8గంటల వరకు నిరంతరంగా కార్మికులతో పని చేయించుకుంటున్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తు రోజుకు దాదాపు 20 గంటలు కార్మికులతో పాటు, చిన్న పిల్లలతో సైతం వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. అలాగే బట్టీల నుంచి కార్మికులు పారిపోకుండా యజమానులు గట్టి ఏర్పాటు చేస్తారు ఈ ఏర్పాటు వల్ల వలస కార్మికులు ప్రాణాలు పోయిన సంఘటన కూడా కోకోల్లలుగా ఉన్నాయి. వలస కార్మిక కుటుంబాలకు సౌకర్యాలు కల్పించకుండా వారికి సరైన ఆవాసాలను కల్పించకుండా కేవలం పనిచేయాలని మాత్రమే ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారు. ఇటుక బట్టి లలో కార్మికులు ఉండేందుకు కనీస సౌకర్యం లేకపోవడంతో నానా అవస్థలు పాములు, తేళ్లు, పాములు, విషపు పురుగులు కుట్టి చనిపోయారు. రైస్ మిల్లులలో ఇటుక బట్టి లల్లో లో జరుగుతున్న అక్రమాలు, వేధింపులు అన్యాయలు కళ్ల



ముందు కనిపిస్తున్నప్పటికీ అధికారుల పరిశీలన విచారణలు బల్ల కింద చేతులతో మూడుపుల ముచ్చటగానే తప్ప కార్మికుల బానిస జీవితాలకు విముక్తి లేక పోవడం, రైస్ మిల్లల్లో ఇటుక బట్టి లల్లో రక్షణ లేకపోవడం వల్ల కార్మికుల బతుకులకు రోడ్డున పడుతున్నాయి. వలస వస్తున్న కార్మికులకు తను చేస్తున్న పనుల స్థలాలలో రక్షణను లేకపోవడం కాకుండా కార్మికుల హక్కులు కూడ కాలరాయడం వల్ల ప్రభుత్వ నిబంధనవాళి లేకపోవడంతో అత్యాచారాలకు పాల్పడుతున్న, కూలీ లకు రక్షణ లేక పోవడం తో దాడులలో వేధింపులలో కార్మికుల ప్రాణాలు పోతున్న అధికారులు కాని పట్టించుకునే దాఖలలో లేకపోవడం కార్మికులకు కూలీలకు కనీస న్యాయం జరగకపోవడంతో కార్మికుల మౌనంగానే కుమిలి కుమిలి ఏడుస్తున్నారు. ఏది ఏమైనా పనికి ఇతర రాష్ట్రం నుంచి తెలంగాణ వస్తున్న కార్మికులకు కూలీలకు రక్షణ కల్పించడం పట్ల కార్మిక హక్కులు,సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్నారు ఈమధ్య పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండల కేంద్రం సమీపంలో రైస్ మిల్లు లో పని చేస్తున్న వలస కార్మికుని కుటుంబంకు చెందిన బాలిక మరణం కళ్ల ముందున్న సంఘటన, పెద్దపల్లిలో గతంలో జరిగిన ఒరిస్సా మహిళ కార్మికురాలు గర్భిణీ స్త్రీని కొట్టి చంపిన సంఘటన లు, పెద్దపల్లి జిల్లాలో ఎన్నో ఉన్నప్పటికీ న్యాయం జరిగిన సంఘటనలు లేవని చెప్పవచ్చు ఉన్నంత వర్గాలకు దోచి పెట్టేందుకు అక్రమ చట్టాలను సృష్టిస్తున్న పాలకులు, వలస,కార్మికుల రక్షణ కోసం చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటు,ఏది ఏమైనప్పటికీ రాజకీయ నాయకులు ఉపన్యాసాలకు అధికారుల పనితీరుకు చెప్పే మాటలకు పొంతన లేకపోవడం, కాపాడే వారు లేకపోవడంతో చట్టాలు ఉన్నోళ్ల కు చుట్టం కావడంతో వలస కార్మికులకు రక్షణ కరువైందని అర్థమవుతుంది.పగడ్బందీగా కార్మికులకు రక్షణ బాధ్యత నేటి పాలకులపై వుంది.

## ఆరోగ్యాలపై ప్రభావం...
# ప్రాణాలకూ పెను ప్రమాదం

- వ్యాపార ప్రయోజనాల కోసం.. ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం - అధిక పని గంటలతో పరేషాన్! - 'పోటీ' పేరుతో ప్రాణాలతో చెలగాటం - అధిక పని.. ఆరోగ్యానికి పరేషాని

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడాలంటే యువకులు వారానికి 70 గంటలు పని చేయాలని ఇటీవల ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ వ్యాఖ్యానించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా దాదాపుగా ఇలాంటి వ్యాఖ్యలే చేయగా.. ఆయనను భవిష్ అగర్వాల్ సమర్థిం చారు. అయితే ఇక్కడ కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తున్నా యని, వాటి వల్ల కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యా లపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 70 గంటలు పని చేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు కూడా పెరు గుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 55 గంటల కంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో మూడొంతులమంది మధ్య వయస్కులు లేదా అంతకన్నా పెద్దవారేనని తేలింది.

**ఆసియాలో ఎక్కువ.. ఐరోపాలో తక్కువ..** అధిక గంటలు పని విధానం ఆసియాలో ఎక్కువగా.. ఐరోపాలో తక్కువగా ఉన్నది. ప్రపంచంలో తొమ్మిది శాతం కంటే ఎక్కువగా పిల్లలు, పెద్దలు సాధారణం కంటే అధిక గంటలు పని చేస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం.. వారానికి 47.7 గంటలు పని చేసే కార్మికులు ఉన్న దేశాల జాబితాలో భారత్ ఏడో స్థానంలో ఉన్నది. మరోవైపు కరోనా తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ స్టార్ట్ కాగా, ఇంటి నుంచి పని చేసే వారు సగటున 3.6 గంటలు ఎక్కువ సేపు విధి నిర్వహణలో ఉంటున్నారని తేలింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో%-%ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) గణాంకాల ప్రకారం అధిక పనిగంటల విషయంలో మొత్తం 187 దేశాల్లో భారతదేశానిది 136వ ర్యాంకు. భారతీయ శ్రామికులు సగటున ఏటా 1660 గంటలు పనిచేస్తూ, 2,281 డాలర్ల మేర తలసరి జీడీపీ అందిస్తున్నారు.

**వ్యాపార, పారిశ్రామిక వేత్తల అభిప్రాయమదే...** ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా భవిష్ అగర్వాల్ లే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార, పారిశ్రామిక వేత్తలు అధిక పని గంటలకే ఓటు వేస్తున్నారు. 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్ పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా 996 అనే రూల్‌ను ప్రతిపాదించారు. దాని ప్రకారం.. ఉద్యోగులు వారంలో ఆరు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేయాలని సూచించారు. ట్విట్టర్ ను కొనుగోలు చేసిన సమయంలో ఎలాన్ మస్క్ కూడా సంస్థ మనుగడ కోసం వారానికి వంద గంటలు పని చేయాలని ఉద్యోగులకు మెయిల్ చేశారనే చర్చ జరిగింది.

**తీవ్రమైన అనారోగ్య సమస్యలు...** ఆరు రోజుల పని దినాల ఉద్యోగాల్లో వారానికి 70 గంటలు పనిచేస్తే రోజుకు 14 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం మన ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో 6 రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పని చేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చ ఉన్నది. వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 35-40 గంటలు పని చేసే వారితో పోలిస్తే, హార్ట్ డిసీజ్‌తో మరణించే ప్రమాదం 17 శాతం ఎక్కువని చెబుతున్నారు. సుదీర్ఘ పని గంటలు అధిక బరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహం వంటి ప్రమాదాన్ని కూడా పెంచుతాయని పేర్కొంటున్నారు. వారానికి 69 లేదా



అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వ్యక్తులు వారానికి 40 గంటలు పనిచేసే వారి కంటే తీవ్రమైన నిస్పృహ లక్షణాలను కలిగి ఉంటారని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఐటీ, టేబుల్ వర్క్ లాంటి ఉద్యోగాలు చేసే వారు పది గంటల గంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టలేకపోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడి స్థాయి పెరగడం, హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం వంటి ప్రభావాలు పడుతున్నట్లు తేలింది.

**మహిళల పరిస్థితి మరింత దయనీయం..** పురుషులతో పోలిస్తే మహిళలు అలా అధిక సమయం పని చేయడం చాలా కష్టం. ఒక నివేదిక ప్రకారం మహిళల కంటే పురుషుల వేతనాలు 1.2-1.3 రెట్లు అధికంగా ఉన్నాయి. అంతేకాకుండా ఇంటి పనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24% తక్కువగా ఉంటుంది. దీంతో అధిక పని గంటల కారణంగా మహిళా కార్మికులపై ఒత్తిడి పెరుగుతున్నది. దీంతో కార్మికశక్తిలో మహిళల శాతం రోజురోజుకు తగ్గిపోతున్నదని ప్రపంచబ్యాంకు పేర్కొన్నది.

**కార్మిక చట్టాల ప్రకారం..** భారత దేశంలో కార్మిక చట్టాలను 2022లో సవరించారు. దాని ప్రకారం సాధారణ పరిస్థితుల్లో వారానికి 48కి మించిన పని గంటలు ఉండకూడదు. ఒకవేళ దాటితే అదనపు గంటలకు రెట్టింపు జీతం ఇవ్వాలి. అయితే ఇందులో భోజనం చేసే సమయం, ఆఫీసుకు వెళ్లి వచ్చే ప్రయాణం లెక్కలోకి రాదు.

చాలా దేశాలతో పోల్చుకుంటే మన దగ్గర పని గంటలు ఎక్కువే. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో ఇది 40 గంటలే. ఆస్ట్రేలియాలో అయితే 38 గంటలు. అయితే ఓ వైపు అధిక పని గంటలతో మరణాలు సంభవిస్తుండగా.. మరోవైపు నిరుద్యోగ శాతం కూడా ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్నది. భారత దేశంలో సంభవిస్తున్న ఆత్మహత్యలలో పదిశాతం నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులే కారణంగా తేలుతున్నది. నిరుద్యోగ యువతలో 2 శాతం మందికి 30 ఏండ్లకు కూడా ఉద్యో గాలు దొరకడం లేదు. ఇదిలా ఉంటే.. మరో వైపు తమ దేశాల్లో పనిగంటలు, పనిదినాలు తగ్గించాలని, నాలుగు రోజుల పనివారాన్ని అమలు చేయాలని వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తుండగా.. మరికొన్ని దేశాల్లో మాత్రం వ్యాపార, పారిశ్రామిక వేత్తలు పని గంటలు పెంచాలని చెబుతుండడం విమర్శలకు తావిస్తున్నది.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464**



## ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి

### - బండి రమేష్

**కూకట్ పల్లి, జూలై 14 ( నినాదం న్యూస్) :**
ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని, తద్వారా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కైత్లాపూర్ పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి దేవాలయం చైర్మన్ కొలుముల సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో బండి రమేష్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మవారి పట్ల భక్తిశ్రద్ధలతో మెదులుకోవాలని సూచించారు. లోకమాత అయిన ఎల్లమ్మ తల్లి భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తుంది అన్నారు. కూకట్ పల్లి ఓమ్ని హాస్పిటల్ ఆటో స్టాండ్ కమిటీ ఆహ్వానం మేరకు కట్టమైసమ్మ దేవాలయం సూరారం అమ్మవారి బోనాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ దశాబ్ది వేడుకలు

### - హెచ్ఎంటి ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే కేపీ




**కుత్బుల్లాపూర్ జులై 14 నినాదం న్యూస్**
హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలోని వేదిక గార్డెన్స్ నందు ఆదివారం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రగతిలో హెచ్ఎంటి కంపెనీ, ఉద్యోగులు చేసిన సేవలు ఎనలేనివన్నారు.క్కడ ఉన్న మిషనరీ టూల్స్ తో దేశంలోని ఎటువంటి రంగానికైనా ప్రత్యేక యంత్రాలను తయారు చేసే సామర్థ్యం ఈ కంపెనీ సొంతమన్నారు. ఇటువంటి ప్రఖ్యాత కంపెనీలో తమ సేవలను అందించిన డైరెక్టర్లను సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు రాజబాబు, ఉపాధ్యక్షులు టివి. సత్యనారాయణ, కోశాధికారి వికాస్, కార్యదర్శి ఓ. పండరి, డైరెక్టర్లు తులసీదాస్, శ్రీశైలం, అనంతరాములు, కళావతి, విజయలక్ష్మి, ఏ. శ్రీశైలం, కో ఆప్షన్ సభ్యులు ఈ. శ్రీశైలం, జి. సత్యనారాయణ, ఆర్. మురళి, ఎం. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపూర్‌లో బోనాల సంబురాలు




**కోడంగల్ జులై 14 నినాదం న్యూస్**
కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం అనంత`పూర్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు బోనం కుండలు, కోడిపుంజు లతో ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామంలో వెలసిన బురుజు మైసమ్మ ను భక్తిశ్రద్ధలతో పూజించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.

## యువకుడుపై దాడి చేసిన నిందితున్ని శిక్షించాలి

### - స్థానికుల ధర్నా రాస్తారోకో

**కాప్రా/ జవహార్ నగర్ జూలై 14 : నినాదం న్యూస్**
జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి అంబేద్కర్ నగర్ లో రాంబాబు అనే యువకుడిపై శివ దాడి చేసిన సంగతి తెలిసిందే. దాడికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. తాజాగా ఈ వీడియోలు బయటకు వచ్చాయి. నకుల్ దస్తర్తో అటాక్ చేయడంతో తీవ్రగాయాలైన రాంబాబును ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మత్తులో వ్యక్తి హల్ చల్ చేసి వీరంగం సృష్టించాడు. అంబేద్కర్ నగర్ రాయన్న కాలనీలో గంజాయి మత్తులో రోడ్డుపై వెళ్తున రాంబాబు అనే వ్యక్తి పై శివ అనే మరో వ్యక్తి ఇనుపరాడుతో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన రాంబాబును స్థానికులు స్పందించి వెంటనే ప్రైవేటు హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే రాంబాబు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి మత్తులో ఇటీవల కాలంలో జవహర్ నగర్‌లో దాడులకు తెగబడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా దాడి ఘటన జరగడంతో రోడ్డు పై బైఠాయించి ధర్నా చేస్తున్నారు స్థానికులు. వెంటనే గంజాయి మూకలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గంజాయిని అరికట్టాలని గాయపడిన రాంబాబుకు వెంటనే న్యాయం చేయాలని స్థానికుల ఆందోళన చేపట్టారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గంజాయి విక్రయదారుడు అరెస్టు గంజాయికి బానిస అయిన శివ గతంలో కూడా కొంతమందిపై దాడికి పాల్పడ్డాడని అతని పై గతంలో అనేక కేసులు కూడా నమోదు చేశామని పోలీసులు తెలిపారు. రాంబాబుపై జరిగిన దాడి అమానుషమని, దాడికి పాల్పడిన శివపై అటెంటు మర్డర్ కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని, ధర్నా నిర్వహిస్తున్న ప్రజలకు పోలీసులు హామీ ఇచ్చారు. పోలీసులు భరోసాతో స్థానికులు ధర్నా విరమించారు.



## ఆదిత్య విల్లా క్లబ్ కమ్యూనిటీ భవనం ప్రారంభం

### - పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



**కుత్బుల్లాపూర్, జూలై 14 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ దండముడి ఎంక్లవ్ వద్ద ఆదిత్య విల్లా క్లబ్ కమ్యూనిటీ నూతన భవనంను మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు సభ్యులు ఆర్. భూపతిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహ, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డితో కలిసి మొక్కలు నాటి కమ్యూనిటీ భవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విల్లా చైర్మన్ వి.భాస్కర్ రెడ్డి, ఎ. వెంకటరమణ, ఎన్. జగన్ మోహన్ రెడ్డి, వి. రాజశేఖర్ రెడ్డి, ఎ. సుధాకర్ రెడ్డి, ఎం.వి.ఎల్ ప్రసాద్, భాస్కర్ రావు, నిర్మల్ అగర్వాల్, పి. లీలా,గిరివర్ధన్ రెడ్డి, కట్ట కుమార్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,ప్రభాకర్ రెడ్డి,జె.రాజు,ఎశ్వంత్, శ్రీకాంత్ రెడ్డి, వర్మ,ఈశ్వర్, శ్యామ్ పాల్గొన్నారు.





## జర్నలిస్టుల ఆత్మగౌరవ వేదిక నినాదం

- విశ్లేషణాత్మక కథనాలతో సమాజంలో గౌరవం
- సమన్వయంతో పని చేస్తే ఊహించని ఫలితాలు
- సీఈఓ పూసల మోహన్



**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 14 (నినాదం న్యూస్) :**
నినాదం దినపత్రిక జర్నలిస్టుల ఆత్మగౌరవ వేదిక అని ఆ పత్రిక ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పూసల మోహన్ అన్నారు. ఆదివారం నాడు మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామంలోని శ్రీ శివ సాయి గార్డెన్స్‌లో ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యూరో ఇంచార్జ్ కట్టెల మల్లేశం అధ్యక్షతన ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల జర్నలిస్టులతో పత్రిక 21వ వార్షికోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఈఓ పూసల మోహన్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలోని రుగ్మతలు, లోపాలకు భిన్నంగా నినాదం నూతన ఒరవడిలో కొనసాగుతోందన్నారు. ప్రజల పక్షాన నిలబడి స్వేచ్ఛగా వార్తలు రాసేందుకు జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తూ, నికార్సైన జర్నలిజమే లక్ష్యంగా నినాదం పత్రిక ముందుకు సాగుతోందని అన్నారు. జర్నలిస్టులకు పూర్తి ఆత్మగౌరవం స్వేచ్ఛ కల్పించడంతోపాటు యాజమాన్యం నుండి నైతిక మద్దతు ఉంటుందని అన్నారు. విశ్లేషణాత్మక కథనాలతో రాతలో నాణ్యత పెంచుకుంటేనే సమాజం గౌరవిస్తుందని అన్నారు. నినాదం పత్రికలో యాజమాన్యం, జర్నలిస్టులు వేర్వేరు కాదని పత్రికకు జర్నలిస్టులే బలం, బలగం అన్నారు. సంస్థ పిలుపులు బాధ్యతగా భావించాలి తప్ప భారం అనుకోకూడదని ఆయన సూచించారు. నాణ్యమైన వార్తలు అందించినప్పుడే పత్రిక ముందుకు వెళ్లడానికి అవసరమయ్యే అన్ని అవకాశాలకు మార్గం సుగమం అవుతుందన్నారు. జర్నలిస్టులు రాజ్యాంగ అతీతులు కారని పూర్తి పరిపక్వతతో కథనాలు రాయాలని సూచించారు. సమన్వయంతో పని చేయగలిగితే ఊహించని ఫలితాలు వస్తాయని తెలిపారు. జనరల్ మేనేజర్ రామశర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రిక నడపడం అంత సులువు కాదన్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా జర్నలిజం విలువలు కొనసాగే విధంగా నినాదం పత్రిక ముందుకు సాగుతుందని అన్నారు. పత్రిక కొనసాగేందుకు అవసరమయ్యే ఆర్థిక వనరుల విషయంలో యాజమాన్యానికి సిబ్బంది తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఇంచార్జ్ మల్లేష్, వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉపేందర్, వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రాజేందర్‌లతోపాటు విలేకరులు పాల్గొన్నారు.

## హోరాహోరిగా బ్యాడ్మింటన్ పోటీలు

### - విజేతగా శ్రీనివాస్ రావు టీం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 14 నినాదం :**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో పవర్ ప్లే కోర్ట్ బాడ్మింటిన్ అకాడమీలో బాడ్మింటన్ పోటీలు ఆదివారం హోరాహోరిగా జరిగాయి. వికారాబాద్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం ముందు ఉన్న పవర్ ప్లే కోర్ట్ బాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన బాడ్మింటన్ టోర్నమెంట్‌లో వివిధ టీంలు పాల్గొని విజయవంతం చేశాయి. శని, ఆదివారాలలో ఏర్పాటు చేసిన బాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమంలో మొత్తం 16 టీం లో పాల్గొన్నాయి. లీగ్ మ్యాచ్‌లు పూర్తి అయ్యాక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో గెలిచి శ్రీనివాస్ రావు టీం, రామ్ సెట్ టీంలు ఫైనల్‌లో హోరాహోరిగా పోటీ పడగా శ్రీనివాస్ రావు టీం టోర్నమెంట్ విజేతగా నిలిచింది. మూడవ స్థానంలో డీటీ రమేష్ టీం నిలిచింది. ఈ టోర్నమెంట్‌కి ఎన్టీఆర్ చౌరస్తాలోని సిద్దు స్పోర్ట్స్ షాప్ యజమాని స్పాన్సర్ అందించారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ యజమాని రామ్ సెట్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి అవసరం అన్నారు. ప్రతిఒక్కరు ప్రతి రోజు క్రీడాలు గాని, వ్యాయామంలో గాని పాల్గొని తమ పని ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని ఎవరైనా తమ బాడ్మింటన్ పవర్ ప్లే అకాడమీలో చేరవచ్చు అన్నాడు. వివరాలకు కోర్ట్ మేనేజర్ సెల్ నెంబర్ 9550269222కు సంప్రదించవచ్చు అని తెలిపారు. అదేవిధంగా ఎవరికైనా ఏదైనా స్పోర్ట్స్‌కు సంబందించిన వస్తువులు కావాలంటే ఎన్టీఆర్ చౌరస్తాలోని సిద్దు స్పోర్ట్స్ షాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.



## జర్నలిస్ట్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కి వినతి

**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలు కమ్యూనిటీ హాల్, పార్క్ , ప్లే గ్రౌండ్, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని అందులో భాగంగానే ఇప్పటికే జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరించి మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కార్యవర్గ సభ్యులు జగదీష్, వెంకట్, లింగస్వామి, సత్యనారాయణ, కృష్ణా రావు, శ్రీనివాస్, మారుతి కుమార్, నరేంద్ర చారి, సుధాకర్ రెడ్డి, రాము యాదవ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ మహిళా నేతలు

### - కండువా కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ నెహ్రు నగర్ బి.ఆర్.ఎస్ మాజీ వార్డు కమిటీ సభ్యురాలు అరుణ, శ్యామలలు వారి మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆదివారం చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు అరుణ, శ్యామల తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కులం హనుమంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరిచిన వారికి సముచితస్థానం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



## మహా గురువు జగన్నాథుడు

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం న్యూస్)**
మానవ జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైన ధర్మాన్ని వీడవద్దని లోకానికి చాటి చెప్పిన మహా గురువు శ్రీ జగన్నాథుడు అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. ఆదివారం నాడు 132 -జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేస్ - 4 నందు గల కృష్ణ మందిరంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని గీత ద్వారా ప్రజలకు తెలిపి సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, యువ నాయకులు విజయ హరీష్, శ్రీనివాస్ నగర్ ఫేస్ - 4 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నేతలను స్వాగతించిన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 14 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు లక్ష్మి నారాయణ, విష్ణు గౌడ్, శ్రీనివాస్, ఆంజనేయులు, చారి, వెంకటేష్, నరసింహ చారి, ఈ. నరసింహ చారి, భద్రప్ప, రాజలింగం, ప్రసాద్ లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ కూడా శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, ఎన్ ఎస్ యు ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కూన రఘు గౌడ్, సీనియర్ నాయకులు చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, నవీన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ నగర్‌లో ఉచిత చెవి పరీక్ష క్యాంపు

### - ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ జూలై 14 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ న్యూ లాల్ బహుదూర్ నగర్‌లో అక్షయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన ఉచిత చెవి పరీక్ష క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి, తెలంగాణ దేవాలయ అర్చక ఉద్యోగ సంఘాల అధ్యక్షులు గంధం కర్ణాకర్ నాయుడు త కలిసి ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవి పరీక్ష క్యాంపులో రావుల శేషగిరి గంధం కర్ణాకర్ నాయుడులు వైద్యులచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అక్షయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత చెవి పరీక్ష క్యాంపును స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ చెవి సమస్యలను వైద్యులకు చూపించుకొని కావలసిన సలహాలు సూచనలు పాటించి అవసరమైన మందులను వాడుకొని చెవి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు అందరు పాల్గొని చెవి పరీక్షలు చేయించుకున్నారు.

## ఘనంగా సీత్లా పండుగ

**కోడంగల్ జులై 14 నినాదం న్యూస్**
కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలోని బోడబండ తాండలో సీత్లా పండుగను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. గిరిజనుల ఆరాధ్యదైవం మారెమ్మ అమ్మవారికి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈసందర్భంగా మూడవత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతిఏటా శ్రావణ మాసం ఆరంభానికి ముందుగా ఆదివారం రోజు ఈ ఉత్సవాలను జరుపుకుంటారనీ, ఇది పురాతన కాలం నుండి ఆనవాయితీగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఏడాది పాటుగా వర్షాలు సమృద్ధిగా కురవాలనీ,పంటలు బాగా పండాలని, పాడి పశువులు, గిరిజన వాసులు ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాకాల ప్రారంభ సమయంలో సీత్లా పండుగ జరుపుకుంటామనీ అంటున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హర్యానాయక్ ,తాండ వాసులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

### - తుమ్మల యుగంధర్

**ఖమ్మం జులై 14, ( నినాదం న్యూస్):**
సీఎం రిలీఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం పంగిడి గ్రామపంచాయతీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంపించిన సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, వాంకుడోత్ దీప్లా నాయక్, జర్పుల నాగేశ్వరరావు, బానోత్ కోటేష్ నాయక్ ఖమ్మం అసెంబ్లీ ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్, ఖమ్మం అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్యా చిన్నయ్య నాయక్ , మాలోత్ రాము, జర్పుల లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వసతి గృహం ఆకస్మిక తనిఖీ

### - అసహనం వ్యక్తం చేసిన దయానంద్



**సత్తుపల్లి, జూలై 14 (నినాదం న్యూస్)**
సత్తుపల్లి పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల (ఎస్‌సి) బాలుర వసతి గృహన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ బాలురకు అందుతున్న భోజనం, వసతి ఏర్పాట్లు సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. బాలురలకు మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా హాస్టల్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ క్రమంలో వసతి గృహ వంటమేస్త్రి కనకారావు పనితీరుపై, వారంలో కేవలం మూడు రోజులు మాత్రమే హాస్టల్‌లో అందుబాటులో ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. కనకారావు వృత్తి పట్ల నిర్లక్ష్య వైఖరిని, నాలుగు రోజులుగా హాజరు రిజిస్టర్‌లో సంతకం కూడా లేని విషయాన్ని సంబంధిత అధికారులకు ఆధారాలతో తెలియ జేశారు. హాస్టల్ వసతి గృహాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి అని, నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని హాస్టల్ వార్డెన్‌కి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, ఎం.డి కమల్ పాషా, గాదే చెన్నారావు, తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ బాల్ పోటీలలో తృతీయ స్థానంలో ఖమ్మం జట్టు

### - జట్టులో సత్తుపల్లి విద్యార్థులు



**సత్తుపల్లి, జూలై 14 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలికల సబ్ జూనియర్ పుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఖమ్మం జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తిలో ఈ నెల 12, 13, 14వ తేదీ వరకు జరిగాయి. ఫుట్ బాల్ క్రీడా విభాగంలో ఖమ్మం జట్టు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. జట్టులో సత్తుపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి.తనుశ్రీ, కే.ధనవర్ష ముఖ్య క్రీడాకారులుగా వుండి జట్టు విజయాంలో కీలక పాత్ర వహించారని జట్టు మేనేజర్ చీకటి.శ్రీదేవి, ట్రైనర్ నోయల్ జాక్సన్ తెలియచేశారు. విజేతలను, ఉపాధ్యాయురాళ్లను పాఠశాల ఉన్నత ఉపాధ్యాయుడు నాగేశ్వరావు అభినందించారు.

## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

### - రేలకాయలపల్లిలో విషాద సంఘటన

**కారేపల్లి, జూలై 14 (నినాదం న్యూస్):**
తల్లికి కూతురు తలకొరివి పెట్టిన విషాద సంఘటన ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని రేలకాయలపల్లిలో జరిగింది. బానోతు జానకి (75) అనారోగ్యంతో మరణించింది. ఈమె భర్త గోరియా, కుమారుడు, ఇద్దరు కూతుళ్లు కొన్ని సంవత్సరాల క్రితం మరణించారు. ఉన్న ఒక్క కూతురు అజ్మీర ద్వాలి తల్లికి తలకొరివి పెట్టి తన తల్లి ప్రేమను చాటుకుంది. ఈ సంఘటనతో గ్రామంలో అందరూ కన్నీటి పర్వతమయ్యారు.



# గోదావరి నదిపై బ్రిడ్జి లేనట్టేనా..?



### - మంజూరైన నిధులు ఇతర ప్రాంతాలకు తరలింపు

### - నేతల హామీలు నీటి మీద బుడగలేనా ?



**మణుగూరు జూలై 14( నినాదం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాయి గూడెం వద్ద గోదావరి నదిపై పర్ణశాలను కలిపే విధంగా బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి. కానీ నిర్మాణానికి నోచుకోలేదు. మణుగూరు వాసులకు ఏళ్ల తరబడి ఎదురు చూసి మురిసిపోయిన బ్రిడ్జి నిర్మాణం నేతలు మాటలకు నీటి మీద బుడుగులకు తేడా లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్మిస్తామని అప్పటి ముఖ్యమంత్రి సైతం ప్రకటించి గోదావరి పుష్కరాలకు వచ్చిన మంత్రులు నమ్మబలికి చివరికి మొండి చెయ్యి చూపించారని మణుగూరు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణంతో మణుగూరు నుంచి రాయి గూడెం అనుసంధానం చేస్తూ అవతల వైపు పర్ణశాలను కలుపుతూ దుమ్ముగూడెం చర్ల మండలాల ద్వారా చత్తీస్గడ్ రాష్ట్రానికి ప్రధాన రహదారి ఏర్పడే అవకాశం ఉండటంతో ప్రజలకు కూడా భద్రాచలం నుంచి చుట్టూ తిరిగే అవకాశం లేకుండా కనీసం 100 కిలోమీటర్లు దూరాన్ని తగ్గించే విధంగా ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు అంచనా వేశారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేసింది గత ప్రభుత్వం మూడుసార్లు కూడా సర్వేలు నిర్వహించి గోదావరి నదిపై హద్దులు కూడా ఏర్పాటు చేసిన జలవనరుల శాఖ అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం అనంతరం ఆ నిధులను వేరే ప్రాంతానికి తరలించినట్టు ఆరోపణలు వస్తున్నాయి. మణుగూరు నుంచి ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా పర్ణశాలకు తొందరగా చేరుకునే అవకాశం ఉన్నట్లు అప్పట్లో ఆర్ అండ్ బి జలవనరుల శాఖ ఇంజనీర్లు అంచనా వేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాలకు అలాగే భద్రాచలం సబ్ డివిజన్ ద్వారా వందల మంది ప్రయాణికులు ఈ బ్రిడ్జి ద్వారా వెళ్లే అవకాశం ఉన్నట్లు ప్రతిపాదనలు ద్వారా అంచనాలు కూడా వేశారు.

చివరకు గత ప్రభుత్వం నేతలు మాటలు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు మాటలకు పొంతన లేకుండా ఉండి పర్ణశాల రాయి గూడెం మధ్యలో ప్రవహించే గోదావరి నీటిపై బుడగల్లాగా మారిపోయాయి. చత్తీస్ఘడ్, ఒరిస్సా నుంచి ప్రయాణ సౌకర్యం మార్గం సుమగము అవుతుందని ఆశపడ్డ మణుగూరు వాసులకు నిరాశే మిగిలింది. గోదావరి పుష్కరాలు రాయి గూడెం వద్ద గోదావరిని అనుసంధానం చేస్తూ పుష్కర్ ఘాట్లు కూడా నిర్మించి మణుగూరు వాసులకు గత ప్రభుత్వము ఎన్నో ఆశలు పల్లకిలో మోసింది. బ్రిడ్జి కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పాలేరు నియోజకవర్గానికి వినియోగించినట్లు సమాచారం. సుమారు నాలుగు రాష్ట్రాల ప్రజలకు అనుసంధానం చేస్తూ రాయి గూడెం పర్ణశాల వద్ద నిర్మించే బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని మణుగూరు వాసులు రాయి గూడెం అన్నవరం ప్రజలు ఆశపడ్డారు చివరకు నిరాశ మిగిలింది. రాయి గూడెం పర్ణశాల మధ్య గోదావరి నదిపై బ్రిడ్జిని నిర్మిస్తే తీవ్రవాదులకు అడ్డాగా మారే అవకాశం ఉన్నట్లు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాగుతో చేతులెత్తేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పినపాక మండలంలో పులుసుబంత ప్రాజెక్టు మణుగూరు మండలంలో రాయి గూడెం పర్ణశాల మధ్య గోదావరి నిర్మాణం అప్పటి ఇప్పటి నేతలు మాటలు నీటి మీద బుడుగలు లాగానే మారిపోయింది. ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ రెండు ప్రాజెక్టులకు గత ప్రభుత్వము నిధులు మంజూరు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే సైతం ప్రకటిస్తుండగా ప్రస్తుతం ఎమ్మెల్యే నిధులు లేవని సాకుతో దాటవేసేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో పర్ణశాల మీదుగా దుమ్ముగూడెం చర్ల మండలాలకు సుదీర్ఘ ప్రాంతాల నుంచి దూరం తగ్గే అవకాశం ఉన్నట్లు ప్రజలు ఆశపడ్డారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో చత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్రాలకు దూరం తగ్గే అవకాశం ఉన్నట్లు అంచనాలు కూడా వేశారు. ఎవరికి వారే చేతులెత్తేసి ఒకరి మీద ఒకరు నిందలు వేసుకు ంటూ విచిత్రంగా ప్రవర్తిస్తున్నట్లుప్రజలు అనుకుంటు న్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో చతిస్గడ్ నుంచి పర్ణశాల మణుగూరు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి ప్రధాన నగరాలైన వరంగల్ హైదరాబాద్ కరీంనగర్ మీదుగా మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచినా వేశారు.

## యధేచ్ఛగా అక్రమ కట్టడాలు

- పలు దఫాలుగా విన్నవించిన స్పందించని అధికారులు
- చర్యలు శూన్యం - ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు
- ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు : డాక్టర్ కె.వి. కృష్ణారావు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 14 (నినాదం న్యూస్)**
మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై అనేక దఫాలుగా విన్నవించిన అధికారులు స్పందించక పోవడం, ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూమిని కబ్జా చేసి, వెంచర్ల రూపంలో నిర్మాణాలు, రోడ్లు పైగా ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం గమనిస్తుంటే ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల నాయకులతో, బాధితులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15లో సర్వే నెంబరులో 3 ఎకరాల 10 కుంటల స్థలాన్ని 2011లో చేపూరి పద్మ, సంధ్యారాణిలు కొనుగోలు చేశారని చెబుతుండగా మరోవైపు కొందరు ఇది తమ భూమి అని పేర్కొంటూ ఆ భూమిలో బలవంతంగా ప్రవేశించి, మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా, హైకోర్టు జిల్లా కోర్టులలో తుది తీర్పు పెండింగ్ ఉండగా ఇలా ప్రవేశించి, నిర్మాణాలు చేపట్టడం అమానుషం అన్నారు. కమిషనర్‌కు దీనిపై గతంలోని ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సివిల్ మ్యాటర్ కాస్తా శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టక పోవడం వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందా ఏమిటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సందేహాన్ని వ్యక్తం చేశారు. అధికారులే విషయాన్ని నిగ్గు తెల్చాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణ కలిగిన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఇటువంటి దౌర్జన్యాలు జరగడం అధికారులు చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా ? అనేది అర్థం కావడం లేదన్నారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను ఆపు చేయాలని, నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బీఎస్‌పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సాహూ, జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా నాయకులు లాజర్, తెలంగాణ ఉద్యమ కారులు రాచమల్ల ఉమా యాదవ్, రెడ్డి బోయిన వరలక్ష్మి, మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, ఎంబీసీ జిల్లా చైర్మన్ బాసాటి హనుమంతరావు, తెలంగాణ ఉద్యమ కారులు బాలిన భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, నాయకులు స్పందన, దేవుళ్ళ నాగేశ్వరరావు, తాడోజు వెంకటాచారి, కామన అనంతలక్ష్మి, చౌడం పద్మ, యాలమూడ ధనలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి, ముల్లంగి పద్మ, బాధితులు చేపూరి పద్మ, శ్రావణి, నైనీషా, నవజ్యోత్ ఉన్నారు.

## వైభవంగా పీర్ల పండుగ

### - సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న హిందూ కుటుంబాలు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 14 (నినాదం న్యూస్)**



ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురంలో అనాదిగా వస్తున్న పీర్ల పండుగ సంప్రదాయాన్ని హిందూ కుటుంబాలవారు కొనసాగిస్తున్నారు. దండ్యాల సుబ్బారెడ్డి ద్వారా మొదలైన పీర్ల పండుగను రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా, రామకృష్ణాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా యువకులు పీర్లను మోస్తూ అగ్నిగుండంలో దూకుతూ అస్సైదూల ఆడుతూ గ్రామంలో ప్రతి వీధికి పీర్లను తిప్పుతూ గ్రామంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళుంటే రామకృష్ణాపురం గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల తో పీర్లను ముద్దాడి మొక్కులు మొక్కుకుంటారు. గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల నడుమ యువకులు పీర్లను ఎత్తుకుని ఊరంతా తిరుగుతూ ఉంటే గ్రామంలో మహిళలు పీర్లు ఇంటి ముందుకు రాగానే పీర్లను ఆపి పరి శుభ్రమైన నీటితో పీర్ల ముందు నీళ్ళు పోసి పీర్లను కళ్ళకు హత్తుకుని ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటూ. నిప్పు ల సాంబ్రాణి తో బండారిని నుదుట మీద రాయించుకోని కుటుంబంలో బాధలు ఉంటే కష్టాల్లో మా కుటుంబాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. గ్రామంలో అన్ని కులాల వారు పీర్ల పండుగ ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తారు. రామకృష్ణా పురం గ్రామంలో కమ్మ, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారు లేక పోయిన, రామకృష్ణాపురం గ్రామం ఏర్పాటు అయిన దగ్గర్నుంచి హిందూ కుటుంబాలవారు. ప్రతి సంవత్సరం పీర్ల పండుగను హిందువులే నిర్వహించంటం హిందూ ముస్లింలు బాయిబాయి అంటు యువతి యువకులు పీర్ల పండుగను నిర్వహించటం గమనార్హం.

## బాల్యంపై బ్యాగుల భారం

- లేత వెన్నుపూసపై పుస్తకాల మోత
- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- ప్రైవేట్ యాజమాన్యాల ఆర్థిక దాహం.. పిల్లల పాలిట శాపం
- ప్రైవేట్ స్కూళ్లకు వర్తించని విద్యా హక్కు చట్టాలు




**ఇల్లందు,జూలై 14(నినాదం న్యూస్)**
అమ్మా..చాలా బరువవుతోందమ్మా..! నేను మోయలేకపోతున్నా..! పసి మొగ్గల ప్రాయంలోనే ప్రైవేట్ విద్యాసంస్థలు లేత వెన్నుపూస బొక్కల పైన మోయలేని పుస్తకాల భారాన్ని మోపుతూ వారి భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్నాయి అనడానికి నిత్యం బాలబాలికలు మోసే కిలోల కొద్దీ పుస్తకాల బరువు ఇందుకు నిదర్శనం. ఎల్‌కెజి నుంచి మొదలుకొని అయిదో తరగతి వరకు విద్యార్థులు మోసే పుస్తకాల బరువు చూస్తే ఉసురుమనిపిస్తుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 నుంచి 15 కిలోల మధ్య వారు మోసే పుస్తకాల మోత ఇది. స్కూల్ గేట్ దగ్గర నుండి క్లాస్ గది వరకు ఉండే వందల మీటర్ల దూరం మోయలేక మోస్తూ.. చెప్పుకోలేక ఏడుస్తూ ఉండే ఈ పిల్లల బాధ వర్ణనాతీతం.విద్యాహక్కు చట్టాల నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు వారి ఆర్థిక,స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఎల్‌కెజి నుండి అయిదవ తరగతి వరకు చదువుకొని విద్యార్థులకు 20 నుండి 30 పుస్తకాలను తప్పనిసరిగా తీసుకోవాలంటు నిబంధనలు పెట్టడం వారి పాలిట శాపంగా మారింది. వాస్తవానికి చూస్తే ఎల్‌కెజి,ఒకటో తరగతి విద్యార్థులు అక్షరమాల నేర్చుకుంటే దానికి కేవలం రెండు మూడు నోటు పుస్తకాలు మాత్రమే అవసరం ఉంటుంది. కానీ ప్రస్తుతం అలా లేదు.ఉదాహరణకు 20 ఏళ్ల క్రితం పదో తరగతి విద్యార్థి కూడా ఉపయోగించని అన్ని పుస్తకాలను ఎల్‌కెజి విద్యార్థి వినియోగిస్తున్నారు అంటే దాన్ని బట్టి అర్థమవుతుంది.ఒక్కో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి ఒక్కొక రకమైన పుస్తకాలు, మెటీరియల్,నోట్ బుక్స్,డైరీలు వీటికి తోడు వారు తినే టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్, షూ ఇవన్నీ చూస్తే ఒక్కో విద్యార్థి తన వయసుకు మించిన భారాన్ని నిత్యం మోయాల్సిన పరిస్థితి. దీన్ని తల్లిదండ్రులు సైతం గమనించకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థికి నాలుగు టెక్స్ట్ బుక్స్,నాలుగు నోట్ బుక్స్ మాత్రమే కానీ దానికి భిన్నంగా ప్రైవేట్ పాఠశాలలో 10 నుండి 15 పైగా ఉండడం మరి ఇక్కడ లేని నిబంధన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలకు మాత్రమే ప్రభుత్వం ఎందుకు వేసులుబాటు కల్పించిందనేది అర్థం కాని ప్రశ్న. లేత వెన్నుపూసపై 10 నుండి 15 కిలోల మోత బరువు నిత్యం మోస్తే భవిష్యత్తులో ఎముకలకు సంబంధించిన వ్యాధితో బాధపడక తప్పదని పలువురు వైద్య నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఇవన్నీ యాజమాన్యాలకు తెలిసినప్పటికీ వారు ముద్రించే వారి పాఠశాలకు సంబంధించిన పుస్తకాలు కొనుగోలే లక్ష్యంగా ఈ తంతు కొనసాగుతుంది.తల్లిదండ్రుల విషయానికి వస్తే మా పిల్లవాడు చదువుకోవాలని ఒకే ఒక లక్ష్యం తప్ప వాడు మోస్తున్న పుస్తకాల మోత వాడి వయసుకి వారికున్న శక్తి సామర్థ్యాలను గుర్తించకపోవడం పిల్లవాడి పాలిట శాపంగా మారింది. ఇదే తీరు కొనసాగితే భవిష్యత్తులో వారు వెన్నుపూసకు సంబంధించినటువంటి వ్యాధుల బారిన పడక తప్పదు. వీటిని విద్యార్థి సంఘాలు,విద్యా హక్కు చట్టాలు అమలు చేసే అధికారులు,తల్లిదండ్రులు గుర్తించి అసలు ఎల్‌కెజి నుండి అయిదవ తరగతి వరకు పిల్లలకి ఎన్ని పుస్తకాలు అవసరం అనేది కమిటీ ద్వారా ఉపాధ్యాయులతో చర్చించి నిర్ణయం తీసుకోకపోతే చేజేతులా బాల్య దశలోనే వారి భవిష్యత్తుని బుగ్గిపాలు చేసిన వారు అవుతారు.

### పిల్లల ఆరోగ్యంపై ప్రభావం

**- డాక్టర్ హర్షవర్ధన్,ఆర్థోపెడిక్ నిపుణులు**



చిన్న వయసు పిల్లలు ఎక్కువ బరువు మోస్తే వారి వారి శరీరాకృతి దెబ్బతినే అవకాశం ఉంది. బుజాలు, మెడ, నడుము భాగాల్లో నొప్పి కలుగుతుంది. పిల్లలకు పుస్తకాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా విద్యాబోధన ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా బ్యాగులు ఉండేలా విద్యాశాఖ అధికారులు,పాఠశాలల యాజమాన్యాలు చొరవ చూపాలి.



## వేం నరేందర్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నేతలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 14 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, బైర బోయిన శ్రీను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు.

## జిల్లా నిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి : సిపిఐ



**కేసముద్రం జూలై 14, (నినాదం న్యూస్)**
జూలై 18న కురవిలో జరిగే సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందన్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక కార్పోరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కురవి లో జరిగే జిల్లా నిర్మాణ కౌన్సిల్లో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. కావున వివిధ మండలాల కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై నిర్మాణ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలన్నీ సీజ్

**- ట్రాఫిక్ ఎస్సై మల్లేష్**



**కోదాడ,జూలై 14 (నినాదం న్యూస్):**
నెంబర్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ .వాహనాలకు నెంబర్ లేకపోవడం,ఉన్నా కూడా అస్తవ్యస్తంగా ఉండి కనిపించకపోవడం లాంటి వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు.ఇదే కాకుండా వాహనాలకు సంబంధించి వివిధ రకాల లైసెన్సులు,ఇన్సూరెన్స్,హెల్మెట్ కలిగి ఉండాలని ఆయన యజమానులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామనే విషయం తెలిసినప్పటి కూడా కొంతమంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు.గతంలో వివిధ రకాలుగా అపరాధ రుసుములు విధించినప్పటికీ కూడా ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. ఇది ఇలా ఉంటే వాహనాల తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేని ఐదు వాహనాలను పట్టుకొని సీజ్ చేసామని తెలిపారు.

## కృష్ణయ్య కుటుంబ సభ్యులకు భాస్కర్ రావు పరామర్శ


**మిర్యాలగూడ, జులై 14(నినాదం న్యూస్)**
మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల గ్రామానికి చెందిన కొండారపు చిన్న కృష్ణయ్య (70) మృతి చెందారు. గత కొద్ది రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆయన మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా కృష్ణయ్య మరణవార్త తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు దామరచర్ల గ్రామానికి చేరుకున్నారు. కృష్ణయ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట జడ్పీ మాజీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, మాజీ జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మాజీ ఎంపీటీసీలు బాల సత్యనారాయణ, సోము సైది రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, కొండారపు నాగేశ్వర రావు, కొండారపు వీర సైదులు, కందుల నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ యువజన నాయకులు రఫీ, ఘనపురపు కృష్ణయ్య, హాజీ, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# జోరుగా.. మట్టి దందా

- అక్రమార్కులకు అధికారుల అండ...?
- అరకొర పర్మిషన్లు... అడ్డగోలుగా త్రవ్వకాలు
- మట్టికి పెరిగిన భారీ డిమాండ్
- రాత్రి పగలు తేడా లేకుండా మండల వ్యాప్తంగా దందా

**కేసముద్రం జూలై 14, (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో అక్రమ మట్టి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అనధికార మట్టి తవ్వకాలు కొనసాగించటం వల్ల కుంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండల వ్యాప్తంగా అక్రమ మట్టి దందా జాతర జోరుగా సాగుతోంది. ఇకనైనా ఆక్రమ మట్టి దందా దారుల వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే రాబోయే రోజుల్లో, కుంటలకు ప్రమాదాలు తప్పవని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఆ ఊరు ఈ ఊరు అనే తేడా లేకుండా మండల వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి, వెంచర్లు వేయాలనుకున్నా, రోడ్ల నిర్మాణం ఇరువైపులా లెవల్ చేయడానికి, ఇలా ప్రతి అవసరానికి మట్టి మరమ్మతులు కీలకంగా మారాయి. దీంతో నిత్యవసర వస్తువుల జాబితాలో మట్టి ఒకటిగా చేరిపోయింది. ఈ నేపథ్యంలో డిమాండ్‌కు తగ్గట్టుగా అందుబాటులో లేకపోవడంతో ఇదే అదనుగా భావిస్తున్న కొందరు బడాబాబులు, యువకులు మండల వ్యాప్తంగా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా,



కొన్నిచోట్ల అరకొర అనుమతులు తీసుకున్నా అనుమతికి మించి ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుతూ డబ్బులు దండుకుంటున్నారు. రైతుల పొలాల్లో మట్టిని తరలించేందుకు ముందస్తుగా ఆన్లైన్ పద్ధతిలో మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకుని దాని ప్రకారం తహసిల్దార్ ఎల్డీసి ఇస్తేనే దానిని బట్టి మైనింగ్ అధికారులు తాత్కాలిక అనుమతులు ఇస్తారు. ఒకవేళ చెరువులు, కుంటలలో మట్టి తవ్వకాలు జరపాలంటే ఇరిగేషన్ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాల్సిందే. కానీ కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో బడాబాబులు తమ సొంత గ్రామాల్లో రైతులకు తరలిస్తున్నామని చెబుతూ వ్యాపారం చేయడం, మరికొన్ని గ్రామాల్లో నేరుగా యువకులు, ట్రాక్టర్ ఓనర్లు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా చెరువులు కుంటల నుండి సైతం అక్రమంగా మట్టిని తవ్వు కుంటూ ఎండాకాలం మొత్తం అక్రమ దందాకు పాల్పడేవారు. యదేశ్చగా మట్టి తవ్వకాలకు పాల్పడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భూములులోనే కాక అడవి భూముల్లో కూడా కొంతమంది మట్టి తవ్వకాలు చేపడుతూ మట్టి దందా కొనసాగిస్తూ లక్షలు గడిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎక్కువగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి దందా జరుగుతుండడం గమనార్హం. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఉన్న గ్రామాల్లో మట్టి దందా జోరుగా సాగుతోంది. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా మండలంలో మాత్రం మట్టి తరలించేందుకు అక్రమ దందా చేసేవారు కొత్త దారులు ఎంచుకుంటున్నారని వినికిడి. మరికొన్ని చోట్ల రైతుల భూములు సారవంతం కోసం రైతుల పేరుతో ఇతరత్రా వ్యాపారాలకు మట్టిని తరలిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా మట్టి దందాను కొనసాగిస్తున్నారు.

రోజుల తరబడి అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం గమనించదగ్గ విషయం. గ్రామాల్లో మట్టి తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా తరలిస్తున్న విషయమై పలుమార్లు గ్రామస్తులు సంబంధిత అధికారులకు తెలియపరిచినా అక్రమ మట్టి దందాలో మాత్రం ఎలాంటి మార్పు లేదని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా రైతుల పేరుతో మట్టి వ్యాపారస్తుల జేబులు నింపుతున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పలు గ్రామాల్లోని సంబంధిత అధికారులు ఆరా తీస్తే స్పష్టంగా అర్ధమవుతుందని గ్రామస్తులు చెబుతుండడం విశేషం. ఇకనైనా అక్రమ మట్టి దందా చేసే వారిపై చర్యలు తీసుకొని, మట్టి త్రవ్వే జెసిబిను మట్టి తరలించే ట్రాక్టర్లను సీజ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలనే మూడోసారి చేస్తున్నారు

**- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**



**మిర్యాలగూడ, జూలై 14(నినాదం న్యూస్)**
పార్టీ ఫిరాయింపులు తప్పా... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమస్యలు పట్టడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏడు నెలలు గెలిచిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40 రోజులు దాటిందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పార్టీ ఫిరాయింపులపై దృష్టి పెట్టారని ధ్వజమెత్తారు. దేశ రాష్ట్ర ప్రయోజనాలను ప్రభుత్వాలు మర్చిపోయారని చెప్పారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అందులో ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన పథకాలు అమలు చేయడం లేదని చెప్పారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, పెన్షన్ పెంపు, వ్యవసాయ ప్రణాళిక, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా అమలు చేసేందుకు ఇప్పుడు రైతుల అభిప్రాయాలు సేకరించడం సరైనది కాదని ఆనాడు ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని హామీ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 13 సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన తప్పులనే మళ్లీ చేస్తుందని విమర్శించారు రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులున్న రాష్ట్ర అభివృద్ధి కోసం దృష్టి పెట్టడం లేదని కనీసం నిధులు తీయడంలో కూడా శ్రద్ధ చూపడం లేదన్నారు కేవలం కాంగ్రెస్ను తిట్టేందుకే వారు ఉన్నట్లు కనిపిస్తుందని విమర్శించారు ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమి రెడ్డి, రేమిడాల పరశురాములు, పాదురీ శశిధర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పత్తిపాక అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, చారి పాల్గొన్నారు.



## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా రియాజ్

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 14 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ అఫ్జల్ గజ్‌లోని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా డాక్టర్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నరసింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు పులి అనిల్, మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మిర్యాలగూడ, జులై 14(నినాదం న్యూస్)**
వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్, హార్ట్ ఫుల్ నలి (శ్రీరామ చంద్ర మిషన్) సంస్థ మిర్యాలగూడ వారు రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బి ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్, శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వాహకులు గురునాథ్ రెడ్డి, హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్, గోపాలకృష్ణ, సెంటర్ కోఆర్డినేటర్ ఉచిత వైద్య శిబిరంను ఆదివారం ప్రారంభించారు. బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని, ఉచిత యోగ ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇతర కార్యక్రమాల వల్ల హాజరు కాలేకపోయినా మిర్యాలగూడ శాసన సభ్యులు (బి.ఎల్.ఆర్) సంస్థ సభ్యులకు తన సందేశాన్ని అందించారు. ఈ సంస్థ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా ఆశ్రమం వేదికగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో ముఖ్యంగా యోగ, ధ్యానము, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య శిబిరాలు, పిల్లలకు ఏకాగ్రత , అంత దృష్టి పెంపొందించే బ్రైటర్ మైండ్స్, గీతోపదేశం, ఒత్తిడిని దూరం చేసే క్లాస్ రూమ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఈ సంస్థ నిర్వహించే సేవలన్నీ అందరికీ చేరువ చేయడంలో తన వంతు సహకారం ఉంటుందని తెలియజేస్తూ సంస్థ సభ్యులకి శుభాభినందనలు తెలియజేశారు. పెద్ద ఎత్తున మిర్యాలగూడ పట్టణవాసులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ సభ్యులతో పాటు స్థానిక యోగ క్లబ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీకి ఘన సన్మానం



**కేసముద్రం జూలై 14 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో బాలాజీ గార్డెన్స్ నందు డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహబూబాద్ నియోజవర్గ సన్మాన సభలో మహబూబాబాద్ పార్లమెంట్ నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన పొరిక బలరాం నాయక్‌ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్, కాంగ్రెస్ పార్టి కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ తజోద్దీన్, ఎండి రఫీ ఖాన్, బదవత్ సుమన్,ఎండి రషీద్ ఖాన్, బన్నిషెట్టి వెంకటేష్, పిల్లి రమేష్,ఎండి సమీర్, అరుణ్, హరి కృష్ణ, అభి, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు



**మిర్యాలగూడ, జూలై 14:-(నినాదం న్యూస్)**
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అతిథిగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తనయుడు సాయి ప్రసన్న హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ నాయకులు 21 వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్,45 వార్డు ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు వీటి. సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు రాగిరెడ్డి జగ్గారెడ్డి, వంకాయలపాటి చలపతిరావు, గన్మెన్ రవీందర్ రెడ్డి, దండా ప్రభాకర్ రెడ్డి, చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్,బీరవెల్లి సతీష్ రెడ్డి, బొంగరాల కిరణ్,అప్పనబోయిన రామకృష్ణ, మట్టి మాణిక్ భాష, ఎడ్ల సురేష్, వసుకుల శేఖర్ వాస్కుల గోపి, రామంజి శంకర్, గాదబోయిన హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 16న నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం : సిపిఐ

**మిర్యాలగూడ, జూలై 14:-(నినాదం న్యూస్ ) :**
ఈనెల 16న నియోజకవర్గ కౌన్సిల్ సభ్యుల సమావేశం ఉదయం పది గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి మమ్మద్ సయ్యద్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు హాజరవు తారన్నారు. అదేవిధంగా 21న మిర్యాలగూడ, 22న దామరచర్ల, 24న వేములపల్లి మండలాల్లో పార్టీ నిర్మాణ సమావేశాలు జరుగుతాయని చెప్పారు.



## హరిజనాపురంలో వర్షం కోసం పూజలు

**చింతపల్లి, జూలై 14 (నినాదం న్యూస్)**
మండలంలో నేటి వరకు వర్షాలు కురవకపోవడంతో మండలంలోని హరిజనాపురం గ్రామంలోని రైతులు వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ కప్ప కామన్న కార్యక్ర మాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పానకం బండి మీద పోసి నైవేద్యంగా వరుణ దేవునికి సమర్పించి అనంతరం రైతులు సేవించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్. చిరంజీవి, బి.శ్రీనయ్య ,సప్పిడి ఇద్దయ, కంబాలపల్లి కృష్ణయ్య, ముసుకు వెంకటయ్య,జిల్లా నాగేష్,జిల్లా సురేష్, తంగెళ్ళ లక్షమయ్య,ముసుకు వాళ్లయ్య,కుర్మేటి ఇంద్రయ,గాదేపాక ఆరోగ్యం, సి హెచ్. రాములు, కె. ఎల్లయ్య, కె. వెంకటయ్య, కె .జంగయ్య, కె.రామకృష్ణ, బి.యాదగిరి, కె. కొండల్, ఎ. మాస్ , డి. యాదయ్య, టి. అనిల్, బి. మధు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చర్యలు : సిఐ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 14 (నినాదం న్యూస్)**




నిషేధిత పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవని పట్టణ సీఐ రాజశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి సూర్యాపేట పట్టణంలో నమ్మదగిన సమాచారం మేరకు మార్కెట్ యాడ్‌లో గల బేకరీలో పది లక్షల రూపాయల విలువ గల నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా అమ్మకాలను నిషేధించిందని ఎవరైనా గుట్కాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నేటి నుండి అంగన్వాడిల్లో అమ్మమాట-బడిబాట

**ఐసిడిఎస్ పిఓ మమత**

**మిర్యాలగూడ, జూలై 14:-(నినాదం న్యూస్)**



మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశానుసారం ఈ నెల 15 నుండి 20 వరకు అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడీలో పిల్లలను నమోదు చేయండి- వారి భవితకు పునాది వేయండి అనే నినాదంతో, ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించామని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ అంగన్వాడి సేవలలో ప్రీస్కూల్ విద్య ఒక ముఖ్య భాగమని, దీనిని సమాజంలో మరింత బలోపేతం చేయడానికి శిశు సంక్షేమశాఖ కొత్త ప్రీ స్కూల్ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలను ఈ నెల 15 నుండి 20 వరకు శాఖాపరంగా సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, కౌమార బాలికలు, స్వయం సహాయక సంఘాలు,గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను, ఆవరణలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో ఇసీసీఇ డే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించి ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులు, గ్రామస్తులకు తెలియజేయాలని సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.

# పేద ప్రజల సంక్షేమానికి పాటుపడిన ఇందిరాగాంధీ

- సంవిదాన్ హత్య దివస్‌గా గెజిట్ తీసుకురావడం సరికాదు
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, టీజీఎంఎఫ్‌సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 14(నినాదం న్యూస్):** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన హయాంలో పేద ప్రజల సంక్షేమానికి ఎంతో పాటుపడ్డారని టీపీసీసీ ఉపాధ్య క్షులు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజభరణలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ. పేదలకు చేస్తున్న మేలును జీర్ణించు కోలేని అప్పటి పెట్టుబడిదారులు, రాజులు కుట్రపూరితంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారని, అందువల్ల తప్పనిపరిస్థితుల్లో ఎమర్జెన్సీ విధించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పట్ల అపోహలు ఉన్నప్పటికీ తర్వాత ప్రజలకు అర్థమైం దని, రెండేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరాగాంధీ భారీమెజార్టీతో అధికారం లోకి వచ్చారని గుర్తుచేశారు. కాని 1975లో ఎమర్జెనీని ఇప్పటి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సంవిదాన్ హత్య దివస్‌గా గజిటెడ్ తీసుకురావడం సరికాదని, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా గజిట్‌ను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి పట్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న మద్దతును తట్టుకోలేక బీజేపీ ప్రభుత్వం ఎమర్జెన్సీని ముందుకు తెస్తున్నదని ఆరోపిం చారు. ప్రజల మధ్య వైషమ్యాలు తీసుకొస్తూ స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నదని దుయ్య బట్టారు. రాజ్యాంగానికి తూర్పు పొడుస్తున్న మీరు రాజ్యాంగం గురించి మాట్లాడుతుండడం హాస్యాస్పదమని అన్నారు.

బీజేపీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.సమా వేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్‌అఖ్తర్, డిసిసి మీడియాసెల్‌కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్ అలీ, ఆవేజ్ అహ్మద్, నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు




**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 14 (నినా దం న్యూస్):** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , నాగర్ కర్నూల్ పార్లమెం ట్ సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. అయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పిలిస్తే పలికే నాయకుడు మల్లురవిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ సిద్ధాంతల కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం ఎంతో పాటుపడుతున్నారన్నారు. సీనియర్ నేతగా గుర్తింపు పొంది ఎంతోమంది యువనాయకులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. మల్లు రవి భవిష్యత్తులో మరెన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్‌అలీ, ఆవేజ్ అహ్మద్, నాగరాజు,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లిలో కళాకారులకు డప్పులు అందజేసిన సుధాకర్

**నేటి ఆధునిక యుగంలో కనుమరుగవుతున్న కళను బతికించాలన్నదే నా తాపత్రయం**



**గోదావరిఖని జూలై 14 (నినాదం న్యూస్):** ఆకెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ ఎస్సీ మాదిగ డప్పు కళాకారులకు 15 డబ్బులు అందజేయడం జరిగింది. సుధాకర్ మాట్లాడుతూ, నాటి కాలంలో సాంప్రదాయ వృత్తి కళాకారులకు పెద్దపీటవేశారని నేటి ఆధునిక యుగంలో సాంప్రదాయ కళలు మస్కబారుతున్న తరుణంలో, కలను బ్రతికించాలి అంతరించిపోతున్న కలను కళాకారులను గుర్తించాలి, సాంప్రదాయ కలను పోషించాలి. సాంప్రదాయ కళాకారులను గుర్తించడం వల్ల సమాజంలో సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. ఆకెనపల్లిలో ఎస్సీ మాదిగ కళాకారులకు 15 డబ్బులను అందజేయడం జరిగినది. అలాగే ఎప్పటికప్పుడు యువ కళాకారులను ప్రోత్సహించడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని పూర్వీకుల నుంచి యువ కళాకారులు కలను అభ్యసించాలని భావితరాలకు కూడా సంప్రదాయ కళలు ఉపయోగపడాలని ఈ సందర్భంగా అన్నారు.

# బీభత్సం సృష్టించిన కారు

**ఇద్దరు మహిళలు మృతి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్) :** నగర శివారులోని దాస్‌నగర్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. దీంతో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న పలువురుపైకి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అయితే డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలి సింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచా రణ చేపట్టారు. ఇందల్‌వాయి మండలం సిర్నాప ల్లికి చెందిన పోశవ్వ(50) అక్కడికక్కడే మృతి చెందగా.. బోధన్ మండలానికి చెందిన పద్మ(35) జీజీ హెచ్‌లో ప్రాణాలు కోల్పోయింది. విద్యార్థినులు ఈశ్వరి, గౌతమి ప్రస్తుతం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా బోనాలు పండుగ

**నెత్తిన బోనమెత్తిన డా. ప్రతిమా రాజ్**





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్) :** జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ బోనం ఎత్తుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపును జనరల్ ఆసుపత్రి నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లోని బంగారు మైసమ్మ అమ్మవారికి ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి వస్త్రాలు, ఒడి బియ్యంను సమర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ సాంప్రదాయకరంగా మన పండుగలను నిర్వహించి మన సంస్కృతిని కాపాడాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లోని బంగారు మైసమ్మ అమ్మవారు చాలా శక్తి కలదని, మొక్కిన మొక్కులు తప్పక తీర్చే అమ్మవారు అని ఆమె అన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఆ దేవత దయవలన ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఆయురారోగ్యైశ్వర్యముల తో వర్ధిల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ వైద్య శిబిరం









**ధర్మారం జులై 14 ( నినాదం న్యూస్):** అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో వాసుదేవ మల్టీస్పెషల్టి హాస్పిటల్ కరీంనగర్ , మహాలక్ష్మి హాస్పిటల్ ధర్మారం వారు సంయుక్తంగా ఉచిత మెగా థరాయిడ్ వైద్య శిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా ఎఎఐసి ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ధర్మారం మహాలక్ష్మి ఆస్పటల్‌లో ఉచితంగా మెగా థరాయిడ్ శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దాదాపు 100 మంది రోగులకు ఉచితంగా థైరాయిడ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, డాక్టర్ సల్మా , క్లబ్ జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్,వంశీ, రాము,బొట్టు స్వామి, ఈగం ప్రసాద్, కొత్తపల్లి బుచ్చన్న ,సిస్టర్ మమత, మెడికల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 14 (నినాదం న్యూస్):**జిల్లాలోని గంగపుత్రులందరు కలిసి నిజామాబాద్ జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని గాజుల్ పేట్ గంగపుత్ర సంఘంలో గాజుల్ పేట్ గంగపుత్ర సంఘం లో జిల్లా అధ్యక్షులుగా పల్లికొండ అన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలగంగాధర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య మాట్లాడుతూ చెరువులపై పూర్తి హక్కులు గంగపుత్రులకే ఉండాలని, బిసి ఏ గ్రూపు లో ఇతర కులాలను చేర్చొద్దు అని, గంగపుత్రులకు జిల్లా కేంద్రంలో సంఘ భవనం కు స్థలం, నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.నూతన జిల్లా కార్యవర్గం అధ్యక్షులు-పల్లికొండ అన్నయ్య, ఉపాధ్యక్షులు .నారాయణ, సాయిలు, ప్రధాన కార్యదర్శి బాల గంగాధర్, కోశాధికారి .సుధీర్, ప్రచార కార్యదర్శిలు- లింగం, శ్రీనివాస్ కుమార్,సంయుక్త కార్యదర్శిలు-రాజు,. దత్తు,.అనిల్,ముఖ్య సలహాదారులు బాలయ్య, నర్సయ్య, వినోద్ కుమార్, శ్యామ్, న్యాయ సలహాదారులు . రవికుమార్, గౌరవ సలహాదారులు ఆనంద్, సొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రజా చైతన్యం కోసం 'జ్ఞానమాల' నిర్వహించాలి

**లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి నిత్యమాలదరణ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్**



**అల్వాల్, జూలై, 14(నినాదం న్యూస్):** ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా చైతన్యం కోసం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించాలని లోయర్ ట్యాంక్ బండ్ ప్రధాన అంబేద్కర్ విగ్రహం కు నిత్యమాలాదరణ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం లోతుకుంటలోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 71వ వారం జ్ఞానమాల వేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడం కోసం లోయర్‌ట్యాంక్ బండ్ ప్రధాన అంబేద్కర్ విగ్రహానికి గత 12 సంవత్సరాలుగా నిర్విరామంగాప్రతిరోజు నిత్యమాల కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఆతరువాతనే నగర శివారులో అనేక ప్రాంతాల్లో ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అయన చెప్పారు. ఇంకా కూడా అంబేద్కర్ జయంతి వర్ధంతిలు కాకుండా ప్రతివారం అంబేద్కర్ వాదులు, మానవతావాదులు క్రమం తప్పకుండా ప్రతి విగ్రహం వద్ద జ్ఞానమాల నిర్వహిస్తేనే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల నిర్మాణ కమిటీ సభ్యులు అనంతరాజ్, సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, శ్రీమతి అస మంజుల శ్రీరాములు, సీఎల్ యాదగిరి, కే డి రమేష్, ఆర్ చంద్రశేఖర్ , పురం కన్నయ్య, ఢిల్లీ సురేష్, కన్నయ్య , సురేష్, శివకుమార్, పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్**

**271 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న సుల్తానాబాద్ పోలీసులు**



**సుల్తానాబాద్, జూలై 14 (నినాదం న్యూస్):** గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సు ల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.గంజాయితొ స్కూటీపై ప్రయాణిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాలరోడ్డులో ఎస్సై శ్రావణ్ కుమార్,ఏఎస్ఐ తిరుపతి పోలీస్ సిబ్బందితో కలిసివాహనాల తనిఖీ నిర్వహించారు.ఈక్రమంలో పూసాల నుండి సుల్తానాబాద్ వైపు స్కూటీపై వస్తున్న ఒక వ్యక్తి అనుమాన స్పదంగా కనిపించడంతో ఆపి స్కూటీలో పరి శీలించగా 271 గ్రాముల గంజాయి లభించింది.నిందితుని విచారించగా చంద్ర పూర్‌లో గంజాయి కొనుగోలు చేసి సుల్తానాబాద్‌లో విక్రయించడానికి తీసుకొచ్చినట్టు తెలి పారు.అతని వద్ద నుండి రైల్వే టికెట్,బస్ టికెట్‌తోపాటు స్కూటీనీ పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయిని పంచాయ తీసెక్రెటరీ ప్రమోద్ కుమార్,పాపయ్య ఆధ్వ ర్యంలో పంచనామ నిర్వహించారు.ఈ తనిఖీల్లో పో లీస్ సిబ్బంది గణేష్,రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# నిర్లక్ష్యానికి కేరాఫ్... చొప్పదండి మున్సిపాలిటీ

- నిత్యం ఏదో ఒక ప్రమాదం జరిగితే గాని పట్టించుకోని వైనం.
- అప్పుడు నాయకులు- ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యం.



**చొప్పదండి జూలై 14 (నినాదం న్యూస్)** చొప్పదండి ఆరవ వార్డు పరిధిలోని వైన్స్ ప్రక్కన హైవే రోడ్డుకి ఆనుకొని ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు. నిత్యం మున్సిపాలిటీ పరిధిలో ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. అప్పుడు నాయకులు పట్టించుకోలేదు ఇప్పుడు అధికారులు పట్టించుకోవడం లేదంటున్న ప్రజలు. మామూలుగానే వెళ్తుంటేనే ప్రమాదాలు జరిగే ఈ రోజుల్లో వైన్స్ పక్కనే ఉండడం, అందులో అటుగా వెళ్ళే మందుబాబుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. కొంచెం అటు ఇటు అయినా జరిగే ప్రమాదం ఒక నిండు ప్రాణం. కాస్త అధికారులు దృష్టి పెట్టి ఇలాంటి వాటిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


# మృతుని కుటుంబానికి గౌడ సంఘం ఆర్థిక చేయూత



**చొప్పదండి జులై 14(నినాదం న్యూస్)** చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుడు బుర్ర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వ ర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెరమండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగె గంగరాజు, గౌరవ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ , చేపూరి సత్యనారాయణ, బొడిగె ప్రవీణ్, బుర్ర హరీష్, బొడిగె శ్రీనివాస్, బొడిగె సాయి కృష్ణ, బొడిగె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పల్లె ప్రకృతి వనాల లెక్కలు తిప్పలైనాయి...

- నేడు వన మహోత్సవం... పరిమళించేనా..!
- కంటికి కనిపించకుండా పోయిన.. గత ప్రభుత్వ మొక్కలు
- పాత మొక్కల లెక్కలనే.. వల్లే వేస్తున్న అధికారులు...?
- చెట్లు మూరెడు.. లెక్కలు బారెడు..!
- చెట్ల పెంపకతో ప్రభుత్వ ఖజానా లూటీ





**పాలేరు జూలై 14(నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయములో ప్రతి గ్రామ పంచాయతీకి లక్షల్లో ఖర్చుపెట్టి నర్సరీ మొక్కల పెంపకాన్ని నిర్వహించారు. ఈ మొక్కలను జూన్ జూలై నెలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత ప్రభుత్వం మొక్కలు నాటారు. కానీ నియోజకవర్గంలోని ఆయా పంచాయతీ కార్యదర్శులు వాటి ఆలనా పాలన వాటి జాగ్రత్తలు చూడాలి దాన్ని పూర్తిగా విస్మరించినట్లు ప్రజల నుండి ఆరోపణలు ఉన్నాయి. నాటి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పల్లె ప్రకృతి పేరు తీసేసి వన మహెూత్సవం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నీటి ఎద్దడి వలన భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నియోజకవర్గంలోని కొన్ని వన మహెూత్సవం వనాలు జీవకళ ను తప్పి దర్శనమిస్తూ ఉన్నాయి. పంచాయతీలకు ఆశించిన మేర ఆదాయం లేకపోవడం ఉపాధి హామీ పనులలో మాత్రం పనులు చేసినట్లుగా సంరక్షించినట్లుగా ట్యాంకర్లతో నీళ్లు పడుతున్నట్లుగా ఉంటాయి. కానీ అవి ఆచరణలో కనిపించవని పలువురు నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాల ఏర్పాటుకు రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేసినప్పటికీ వాటిని సంరిక్షించే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పాటు ఎన్నికల ప్రక్రియ గ్రామపంచాయ తీలకు నిధులు లేకపోవడంతో కూడా గత ఏడాది నాటిన మొక్కలను పూర్తిస్థాయిలో సంరక్షించలేక అధికారులు నీళ్లు మింగుతున్నారని అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహెూత్సవం పేరిట తాజాగా మొక్కలు పంపిణీ చేస్తూ హడావుడిని సృష్టిస్తున్నారు. కానీ [illegible] ప్రభుత్వంలో కూడా ఒక్కొక్క గ్రామపంచాయతీలో వేలాది మొక్కలు నాటినప్పటికీ అధికారుల అలసత్వం తోడు కావడంతో ఆయా గ్రామాలలో నాటిన మొక్కలు కంటికి కనిపించడం లేదని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో పనులు చేపిస్తూ అక్కడక్కడ ట్యాంకర్లతో నీళ్లను పూర్తిస్థాయిలో అందించలేదని ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహెూత్సవంలో భాగంగా నాటే ప్రతి మొక్కను ఆయా గ్రామపంచాయతీలు బాధ్యతలు తప్పనిసరిగా సవరిక్షించే బాధ్యతను తీసుకొని ప్రభుత్వ చిత్తశుద్ధిగా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు అంటున్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**వెల్గటూర్,జూలై14(నినాదం న్యూస్):**
వెల్గటూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గ్రామ దేవత పోచమ్మ బోనాల మొక్కులను పండుగ వాతావరణం లో ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.గ్రామాల్లో మహిళలు పెద్దఎత్తున బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాన్ని,బోనాలను సమర్పించారు. యువతీ, యువకులు, చిన్నారుల కేరింతల మధ్య బోనాలు,తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని,అంటువ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడు తల్లి అని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐత ప్రకాష్ రెడ్డి

### -ప్రకాష్ రెడ్డిని కలిసిన ఇంగిలే రామారావు




**జమ్మికుంట, జూలై 14 (నినాదం న్యూస్):**
హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఐత ప్రకాష్ రెడ్డి ని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు శాఖలకు చైర్మన్ లను నియమించడం జరిగిందని అందులో భాగంగా ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా మృదు స్వభావి ఆప్తులు ఐతు ప్రకాష్ రెడ్డి ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని రామారావు తెలిపారు. భవిష్యత్తులో ప్రకాష్ రెడ్డి మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జగిత్యాల,జూలై 14(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని వివేకానంద హై స్కూల్ కు చెందిన 1992-93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం స్థానిక వాసవి గార్డెన్స్ లో ఆదివారం ఉల్లాసంగా సాగింది. 31 సంవత్సరాల తర్వాత మిత్రులు ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన గురువులు, తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. గురువులను శాలువలు, పూల బొకేలతో సన్మానించారు. అనంతరం విందు చేసుకుని స్వీట్లు పంచుకుని, ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు.

## వీఆర్ఏల సమస్యలు సిఎం దృష్టికి తీసుకు వెళ్తా : ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాలజూలై14(నినాదం న్యూస్):**
వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఆదివారం నియోజకవర్గ వి ఆర్ ఎ కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల కాలంగా విధులు నిర్వర్తిస్తున్న 61 ఏళ్లు పైబడిన 3797 మంది వీఆర్ఏలకు పదవీ విరమణ వయస్సు నిర్ధారణ కాలేదని,వారి స్థానంలో దశాబ్ద కాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారి వారసులకు వారి విద్యా అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీఆర్ఏల సమస్యలు ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని అవసరమైతే మంత్రి వద్దకు వీఆర్ఏలను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఎమ్మెల్యే



**జగిత్యాల జూలై14(నినాదం న్యూస్):** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 15 మంది కి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం నాడు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంటి చూపును కాపాడుకోవడానికి పేషంట్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. డాక్టర్ విజయ్,ఆపి,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ , కొత్త ప్రతాప్, కాశి రావు, సాగర్ రావు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వందేళ్లు బతకాలని లేదు

# బతికినన్నాళ్లు ప్రజల కోసం చావడానికైనా సిద్ధం



**కరీంనగర్, జులై 14(నినాదం న్యూస్):**
తాను బతికినన్నాళ్లు ఒకే పార్టీ ఒకే సిద్ధాంతంతో పనిచేస్తూ ధర్మ రక్షణే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని, అందుకోసం ఎందాకైనా పోరాడతానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండ సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. గతంలో గుండెపోటు రావడంతో ఎన్ని షాక్ లు ఇచ్చినా స్పృహ రాకపోవడంతో తాను చనిపోయానని డాక్టర్లు చెప్పినా మహాశక్తి అమ్మవారి దయవల్ల బతికానన్నారు. తనకు లభించిన ఈ పునర్జన్మను ప్రజలకే అంకితం చేశానని చెప్పారు. కేంద్ర హెూంమంత్రి పదవిని బాధ్యతగా భావిస్తున్నానని, కరీంనగర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పనులు చేస్తానని ప్రకటించారు. కేంద్ర హెూంమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత కరీంనగర్ లో తాను పుట్టి పెరిగిన కాపువాడకు తొలిసారి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మున్నూరుకాపులు ఘన స్వాగతం పలికారు. కాపువాడలోని ప్రతి గడప వద్ద ప్రజలు బండి సంజయ్ కు పూలతో స్వాగతం పలికారు. బాణా సంచా పేల్చి తమవద్దకు రావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తో కలిసి దాదాపు కిలోమీటర్ మేరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాపువాడలోని మున్నూరుకాపు కుటుంబాలన్నీ చందాలు వేసుకుని తొలిసారి తమవద్దకు వచ్చిన బండి సంజయ్ కు మున్నూరుకాపు సంఘం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గుగ్గిళ్ల రమేశ్, రాధాక్రిష్ణ, రామచంద్రం, రాజేశ్ తదితరులు హాజరై సంజయ్ కాపువాడలో గడిపిన క్షణాలను, చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఏకైక నాయకుడు బండి సంజయ్ అంటూ పేర్కొన్నారు.కేంద్ర మంత్రిగా ఉంటూ ఏదో ఒకటి సాధించి తీరుతా. కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా. నేను ఉన్నా లేకున్నా మంచి పనులు చేస్తా. వందేళ్లు బతకాలని కోరుకోవడం లేదు. బతికినన్నాళ్లు ధైర్యంగా, నిజాయితీగా ఉండి పోరాడతా. పనిచేస్తా. ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా పనిచేస్తా.కాపువాడలో పుట్టిన బిడ్డను నేను. కాపువాడను నేను మరిస్తే.నన్ను నేను మోసం చేసుకున్నట్లే. ఇక్కడికి కేంద్ర మంత్రిగా రాలే. నా ఇంటికి వచ్చిన. రాజకీయ జీవితమిచ్చిన వాడ కాపువాడ. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా తొలిసారి ఇక్కడి నుండే పోటీ చేసి గెలిచిన.నాకు గతంలో గుండెపోటు వస్తే ఆసుపత్రిలో చేరితే డాక్టర్లు షాక్ ఇచ్చినా కదలిక లేకపోవడంతో చనిపోయానని చెప్పారు. 14 షాక్ లిచ్చారు. నేను అమ్మవారి భక్తుడిని. ఆ అమ్మవారి క్రుపవల్ల నాకు మళ్లీ పునర్జన్మ లభించింది. ఈ పునర్జన్మను సార్ధకం చేసుకునే విధంగా పనిచేస్తానన్నారు.

## తెలంగాణా సంప్రదాయాలకు ప్రతిరూపం పోచమ్మ బోనాలు

**జగిత్యాల,జూలై 14(నినాదం న్యూస్):** తెలంగాణా సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిరూపం పోచమ్మ తల్లి బోనాలు అని మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.ఆషాడ మాస బోనాలు భక్తులు కోరిన వెంటనే కోరిన కోర్కెలు అందించే తల్లి పోచమ్మ అని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల పద్మశాలి సేవా సంఘం వాణీ నగర్,శ్రీ లోక మాత పోచమ్మ తల్లి తారకరామ నగర్లో,గోవిందపల్లే వేంకటాద్రి నగర్ కాలని ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి జ్యోతిలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గ్రామదేవతలను కొలిచి పాడిపంటలతో పాటు అందరూ బాగుండాలని బోనాలు సమర్పించడం ఆనవాయితని పేర్కొన్నారు.మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్లు, కోలాట నృత్యాలు, భక్తి పారవశ్యంతో పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం రాము, దాసరి లావణ్య ప్రవీణ్, కొలగాని సత్యం ప్రేమలత, దేవేందర్ నాయక్, మహిళలు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు,వెంకటాద్రి నగర్ కాలని వాసులు, టీఆర్ నగర్ శ్రీ లోక మాత పోచమ్మ ఆలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు భరోసా పాడి ఉదయ్ నందన్ రెడ్డి

- మృతుల కుటుంబాలకు ఆత్మీయ పలకరింపు
- ధైర్యంగా ఉండండి మీకు అండగా నేను ఉంటాను
- యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట, జులై 14 (నినాదం న్యూస్) :**
వీణవంక మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎంతో మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందిస్తూ వారిని చదివించడమే కాకుండా ఎంతో మంది నిరుద్యోగులకు తన సంస్థలో ఉద్యోగాలు కల్పించిన నిస్వార్థ సేవకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి. పుట్టిన ఊరు పై మమకారంతో తాను ఎక్కడ ఉన్న తనవాళ్లు తనను నమ్ముకున్న వాళ్ళు సంతోషంగా ఉండాలని అనుక్షణం ఆలోచిస్తూ ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవ చేయడమే ఉదయ్ నందన్ రెడ్డి ప్రత్యేకత. పబ్లిసిటీకి దూరంగా ప్రజలకు దగ్గరగా ఉంటూ ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పిస్తున్న విద్యావేత్త ఉదయ్ నందన్ రెడ్డి వీణవంక పట్టణ కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను స్వయంగా కలిసి వారికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఇటీవల మరణించిన రాయిశెట్టి బూదమ్మ కొంద్ర కాంతమ్మ గెల్లుపతి అయిత రాజమణి దాసరపు కనకమ్మ అబ్దుల్ షకీల్ కుటుంబాలను తన అనుచరులతో కలిసి ఆదివారం వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి చనిపోయిన వారికి ఘన నివాళులు అర్పించారు. చిన్నప్పటినుండి తాత చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకొని అదే బాటలో పయనిస్తూ కనబడిన వారిని మంచి మనసుతో చిరునవ్వుతో పలకరిస్తూ అంత తన వాళ్లు అనుకునే ఉదయ్ నందన్ రెడ్డిని మండల ప్రజలు తమ ఇంటి బిడ్డగా ఆహ్వానించి ఆదరించడం ఇక్కడ సర్వసాధారణం. వ్యాపార రీత్యా విదేశాల్లో ఉన్నప్పటికీ ఇక్కడికి వచ్చిన ప్రతిసారి తన గ్రామానికి వచ్చి అందరి బాగోగులు చూడడమే ఉదయ్ నందన్ రెడ్డి ప్రత్యేకత. ఎలాంటి రాజకీయాల జోలికి వెళ్లకుండా కేవలం పేద ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఎవరు అడిగిన కాదనకుండా వారికి తన వంతు సహాయం చేస్తూ వారికి అండగా నిలవడం ఆయన ప్రత్యేకత. భవిష్యత్తులో ఉదయ్ నందన్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఒక మంచి రాజకీయ నాయకుడిగా చూడాలని కోరుకుంటున్నారు. రాజకీయాలకు దూరంగా సేవా కార్యక్రమాలకు దగ్గరగా ఉండే ఉదయ్ నందన్ రెడ్డి రాబోయే రోజుల్లో ప్రజల కోరిక తీరుస్తారో లేదో వేచి చూడాల్సిందే.

### ఎంఐఎం పార్టీ నేతల తీరుతోనే

## బండి సంజయ్ కేంద్ర మంత్రి స్థాయికి ఏదిగారు



**కరీంనగర్, జులై 14(నినాదం న్యూస్ ):**
ముస్లింల ఓట్లతో గెలిచి ముస్లింల ఆత్మగౌరవని బిజెపి బూట్ల కింద తాకట్టుపెట్టి ముస్లిం సమాజాన్ని నయవంచనకు గురి చేస్తున్న ఎంఐఎం పార్టీని బహిష్కరిద్దాంబికరీంనగర్ నడిబొడ్డున నిలబడి ఈద్గాను కూల్చేస్తాం. మసీదులను తవ్వేద్దాం.. శవం మెలితే, మీకు శివ మెలితే మాకు అన్న బండి సంజయ్ కుమార్ ఏ ఉద్దేశంతో నైనా పై వ్యాఖ్యలు అన్నప్పటికీ ఆయన కు కేంద్ర మంత్రి పదవి వచ్చిందని నగర మేయర్ సునీల్ రావు ఆహ్వానిస్తే ఎంఐఎం కార్పొరేటర్లు వెళ్లి కలవడం పద్ధతిగా ఉందా ముస్లింల ఓట్లతో గెలిచి ముస్లిం పక్షపాత పార్టీలో కొనసాగుతూ ముస్లింల ఆత్మగౌరవాన్ని ఆత్మాభిమానాన్ని బిజెపి ముందు తాకట్టు పెట్టడం సరైనదేనా దీనికి ఎంఐఎం కార్పొరేటర్లు జవాబు చెప్పాలి ముస్లిం సమాజం ఆలోచించండి రాజకీయ ప్రయోజనాల కోసం స్వీయ ప్రయోజనాల కోసం ముస్లింల ఓట్లతో గెలిచి ముస్లింల అభివృద్ధి కోసం తామే పట్టేదారులమై కూర్చున్నామని దస్తి వేసుకుని ఉండే ఎంఐఎం పార్టీ నాయకులు కార్పొరేటర్లు ని సిగ్గుగా ఇస్లాం ధర్మంపై ముస్లింలపై పదే పదే వేలెత్తి చూపించిన బండి సంజయ్ కుమార్ ను గజమాలతో పూల బొకేలు ఇచ్చి ఆత్మీయంగా సన్మానం చేస్తుండడం ఇది కరెక్టేనా ముస్లిం సమాజం ఆలోచన చేయాలి గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ ముస్లింల ఆత్మగౌరవం గాలికి స్వప్రయోజనాల కోసం బిజెపి బూట్లు నాకే స్థితికి దిగజారి పోవడం కేవలం ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లకు నాయకులకు మాత్రమే ఇది చెల్లు అందుకే కరీంనగర్ ముస్లిం లారా ఆలోచన చేయండి ముస్లింల ఆత్మ గౌరవాలను బిజెపి నేతల ముందు ముందు బిజెపికి వెన్ను దన్నుగా సహకరించిన బిఆర్ఎస్ పార్టీకి సహకరిస్తున్న ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ లను నాయకులను ఇప్పటికైనా వారి నిజస్వ రూపం గుర్తించండి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించండి మీరు ఇక జాగ్రత్తపడి మేలుకోకుంటే ఇస్లాం ధర్మంపై మూకుమ్మడిగా దాడులు చేసిన వీళ్లు నోరు మెదిపే పరిస్థితిలో ఉండబోరని ఈ ఫోటోలు స్పష్టం అవుతున్నాయి కాబట్టి రాబోయే రోజుల్లో మనందరికీ ఒక గుణపాఠంగా ఈ అంశాన్ని మనసులో పదిలంగా గుర్తు పెట్టుకుని ఎంఐఎం పార్టీకి గుణపాఠం చెప్పాలని యావత్ కరీంనగర్ ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.

## బండి సంజయ్‌ను కలిసిన మేయర్ సునీల్ రావు, పాలకవర్గ సభ్యులు



**కరీంనగర్, జులై 14(నినాదం న్యూస్):**
స్మార్ట్ సిటీ మిషన్ పొడగించిన నేపథ్యంలో మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిశారు. ఆదివారం రోజు నగరంలోని సీతారాంపురం నీ పార్కులో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో పాటు 24 మంది బీఆర్ఎస్ పార్టీ కార్పేరేటర్లు, 6 గురు ఎంఐఎం కార్పేరేటర్లు, 11 మంది బీజేపే కార్పొరేటర్లు, ఒక కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. కరీంనగర్ కార్పోరేషన్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి కి పూర్తి సహకారం అందించాలని సంజయ్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మొదట నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ కార్పోరేషన్ లో సహచర కార్పోరేటర్ గా పని చేసి ఎంపీ గా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా సంజయ్ కి అవకాశం రావడం చాలా గర్వకారణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ ను పొడగించడం పట్ల మా పాలకవర్గం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ కార్పోరేషన్ అభివృద్ధి కేంద్రం నుండి మరిన్ని నిధులు తెచ్చి నగర అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాలకవర్గం వినతి ప్రకారం సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ 'కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు. నాకు జన్మనిచ్చి నన్ను ఇంతటి స్థాయిలో నిలిపిన కరీంనగర్ గడ్డను అందంగా అభివృద్ధి చేసి నగర ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

## నూతన వస్త్రాలంకరణకు హాజరైన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్




**కరీంనగర్, జులై 14(నినాదం న్యూస్ ):**
చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్- బాల లక్ష్మిల కూతురు కుమారి వైష్ణవి నూతన వస్త్రాలంకరణ మహోత్సవం హుస్నాబాద్ లోని ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి చిగురుమామిడి తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ హాజరై చిన్నారి వైష్ణవి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీతో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, తాజా మాజీ సర్పంచులు శ్రీమూర్తి రమేష్, గోలి బాపు రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోటు మల్లా రెడ్డి, పిల్లి తిరుపతి, ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన బీసీ మైనారిటీ నాయకులు



**జమ్మికుంట, జులై 14 (నినాదం న్యూస్):**
హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లోని సెంట్రల్ లైబ్రరీలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన డాక్టర్ రియాజ్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ సంఘాల నాయకులు, రియాజ్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొని శాలువాలతో సన్మానించారు. దీనిలో భాగంగా ఆల్ బీసీ మైనారిటీ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ శుకురోద్దీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్, జాతీయ కోశాధికారి ఖజామియా, జాతీయ కార్యదర్శి మహమ్మద్ నసీరోద్దీన్ లు పాల్గొని చైర్మన్ కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీల అభివృద్ధికి, గ్రామస్థాయిలో లైబ్రరీలో ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు. దీనికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## ప్రముఖ వైద్యులు అంకతి ప్రవీణ్‌కు ఘన సన్మానం




**జమ్మికుంట, జులై 14 (నినాదం న్యూస్):**
ప్రముఖ వైద్యులు, సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ అంకతి ప్రవీణ్ ను ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని దుర్గా హాస్పిటల్ డాక్టర్ పోతరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యూరో వైద్య శిబిరం సందర్భంగా పెరిక సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రవీణ్ వైద్య రంగంలో, సామాజిక ప్రజా సేవా రంగంలో అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో హుజురాబాద్ మండల పెతిక సంఘం అధ్యక్షులు మీస రమేష్, తెలంగాణ రాష్ట్ర పెతిక సంఘం కార్యదర్శి అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, భారత రజనీకాంత్, ముక్కెర కనకయ్య, సందెల వెంకన్న, ఉగ్గే పరమేశ్వర్, పెట్టం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు మీనా కౌర్ కు ఘన నివాళులు అర్పించిన యేముల పుష్పలత

**జమ్మికుంట, జులై 14 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డు ఇందిరా నగర్ కాలనీకి చెందిన టాంక్ మీనా కౌర్ శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించగా ఆదివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించిన హుజురాబాద్ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీనా కౌర్ ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆ భగవంతుడు వారి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.నరేష్ జగ్గా అనిల్ మోరే కృష్ణ కొల్లూరి సమ్మయ్య విష్ణువర్ధన్ రవితేజ ఉన్నారు.

## అవని

### రాత్రి పడుకునే ముందు వేడి నీళ్లు తాగితే...



నీరు జీవితానికి చాలా అవసరం. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ తగినంత నీరు తాగటం చాలా ముఖ్యం. అయితే, అందరూ చల్లని నీటినే తాగుతారు. కానీ, వేడి నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.రాత్రి పడుకునే ముందు కేవలం ఒక గ్లాసు వేడి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఫలితాలు పొందవచ్చునని సూచిస్తున్నారు.. అవును రాత్రి పడుకునే ముందు వేడి నీటిని తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది చెమటను కలిగిస్తుంది. శరీరంలోని మురికిని సులభంగా బయటకు పంపుతుంది. రాత్రి పడుకునే ముందు వేడినీళ్లు తాగితే ఎన్ని ప్రయోజనాలో ఇక్కడ తెలుసుకుందాం..

రాత్రి పడుకునే ముందు వేడినీరు
తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది:**
రాత్రి పడుకునే ముందు వేడి నీటిని తాగడం వల్ల శరీరం లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. తద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది చెమటను కలిగిస్తుంది. శరీరంలోని మురికిని బయటకు పంపుతుంది.

**గ్యాస్ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది:**
మీకు మలబద్ధకం లేదా కడుపు సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, గ్యాస్ మొదలైన సమస్యలను నివారిస్తుంది. పొట్ట శుభ్రంగా ఉంటుంది.

**బరువు నియంత్రణలో సహాయపడుతుంది:**
మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీరు పడుకునే ముందు వేడి నీటిని తాగాలని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలని అనుకునే వారు, రాత్రి పడుకునే ముందు వేడి నీళ్లను తాగడం వల్ల బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. అధిక బరువుతో బాధపడుతున్న వారు రాత్రిపూట వేడి నీటిని తాగడం మంచిది. ఉదయం కాకుండా రాత్రి పడుకునే ముందు వేడి నీటిని తాగే వారి బరువులో వేగంగా మార్పు కనిపిస్తుంది. ఇది జీవక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

# ఈ రసం అద్భుతం.. మహాఅద్భుతం..

ఉదయాన్నే తాగారంటే కొవ్వు ఐస్‌లా కరగాల్సిందే..
కొత్తిమీరలో ఎన్నో ఔషధగుణాలు దాగున్నాయి.. రోజూ కొత్తిమీర రసాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. దీనిని అన్ని రకాల వంటలలో ఉపయోగించే ముఖ్యమైన ఆహార పదార్థం..కొత్తిమీర ఆకు, కాండం, వేరు అన్నీ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కొత్తిమీర రసం తాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయి. కొత్తిమీర ఆకులలో విటమిన్ సి, విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి.. వీటితో పాటు విటమిన్ ఎతో పాటు విటమిన్ K కూడా ఉన్నాయి. ఈ పోషకాలు మీ రోగనిరోధక శక్తిని క్రమంగా పెంచడంతోపాటు.. శరీర అభివృద్ధికి దోహదపడతాయి.. దీంతోపాటు పలు సమస్యలను దూరం చేస్తాయి.
కొత్తిమీర మీ బ్లడ్ షుగర్‌ని తగ్గించడంలో, ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడటానికి, గుండె, మెదడు, చర్మం, కాలేయం, ఎముకలు, రక్తం గడ్డకట్టడంలో.. జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే.. ప్రతీరోజు ఉదయాన్నే పరగడుపున కొత్తిమీర రసాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు.కొత్తిమీర



ఆకులను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల పొట్ట శుభ్రంగా ఉండి గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.కొత్తిమీరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరం యొక్క రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.ఖాళీ కడుపుతో కొత్తిమీర ఆకు నీటిని తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది.యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న కొత్తిమీర రసాన్ని ఖాళీ కడుపుతో తీసుకుంటే కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు తగ్గుతాయి. కొత్తిమీర రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మూత్రపిండాలతో సహా అన్ని రకాల ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

**కొత్తిమీర రసం తయారుచేసే విధానం..**
కొత్తిమీర రసం తయారుచేసే ముందు ఆకులను బాగా శుభ్రం చేసుకోవాలి. తర్వాత శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత కత్తితో కోసి మెత్తగా రుబ్బుకుని పేస్ట్ లా చేసుకోవాలి. అవసరం మేరకు నీళ్లు పోసి మళ్లీ రుబ్బుకోవాలి. దాని రసాన్ని ఒక గిన్నెలో తీసుకుని ఫిల్టర్ చేసి దానిలో కొంచెం నిమ్మరసం కలపండి. ఆ తర్వాత తాగాలి..

# కౌగిలించుకొని పడుకోవడం వల్ల ఇన్ని లాభాలా..!

మనం రోజూ చేసే చిన్న చిన్న పనులే.. మన ఆరోగ్యానికి సహాయం చేస్తుంటాయి. ముఖ్యంగా మగాళ్లు నిత్యం ఎన్నో పనులతో శారీరకంగా మానసికంగా అలిసిపోతూ ఉంటారు. వీటికి తోడు ఒత్తిడి, అనారోగ్య సమస్యలు కూడా చాలా ఇబ్బందిపెడుతూ ఉంటాయి. అయితే రాత్రిపూట మనం పడుకునే భంగిమల ద్వారా కూడా మనం స్ట్రెస్ నుంచి అలాగే ఇంకొన్ని సమస్యల నుంచి బయట పడవచ్చుట. రాత్రుళ్ళు నిద్రపోయే తప్పుడు ఒకొక్కరు ఒకొక్కలా పడుకుంటూ ఉంటారు.. కొందరు బోర్లా తిరిగి పడుకుంటారు. మరికొందరు ఎల్లికల తిరిగి పడుకుంటారు.. ఇంకొంతమంది ఓ పక్కకు తిరిగి పడుకుంటారు. అయితే కౌగిలించుకొని పడుకోవడం వల్ల బోలెడన్ని లాభాలు ఉన్నాయి అంటున్నారు కొందరు నిపుణులు వైద్యులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.మనం మన పార్ట్నర్ ను కౌగిలించుకొని పడుకోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయయట. భార్యాభర్తలు కౌగిలించుకోని పడుకుంటే శరీరంలో ఆక్సీటోసిన్ అనే హార్మోన్



విడుదలవుతుందట దాని ద్వారా భార్య భర్తలు ఆరోగ్యంగా ఉంటారని అంటున్నారు నిపుణులు. అంతే కాదు మన పార్ట్నర్ ను కౌగిలించుకొని పడుకోవడం వల్ల రాత్రి మొత్తం హాయిగా నిద్రపోతారట. కౌగిలించుకోవడం వల్ల నిద్ర పట్టకపోవడం లాంటి సమస్య ఉండదు అంటున్నారు. అంతే కాదు హగ్ చేసుకొని పడుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుందట.కౌగిలించుకొని పడుకుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందట. దాని వెల్లి హాయిగా నిద్రపడుతుంది అంటున్నారు నిపుణులు. అలాగే ఉదయాన్నే చాలా ఫ్రెష్ గా ఫీల్ అవుతారట. హగ్ చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుందట. కౌగిలించుకోవడం వల్ల హార్ట్ బీట్ వేగం తో పాటు రక్తపోటు కూడా కంట్రోల్ అవుతుందట. ఎవరైనా ఒత్తిడిలో లేదా ఆందోళనలో ఉన్న వారిని హగ్ చేసుకుంటే అది వారికి చాలా ఊరటను ఇస్తుంది. వీటితో పటు కౌగిలించుకోవడం అనేది ప్రేమను వ్యక్తపరచడానికి చక్కని మార్గం. దాని వల్ల మనం ఎంత ప్రేమిస్తున్నామో అవతలి వారికి అర్థమవుతుందట.


### పసుపు ఎక్కువగా తింటే ఏం జరుగుతుందో తెలుసా..? వామ్మో డేంజరేనంట..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇది యాంటీబయాటిక్ గా పనిచేస్తుంది. వాస్తవానికి పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. దీంతోపాటు.. పసుపును శతాబ్దాలుగా ఆయుర్వేద చికిత్సలలో కూడా ఉపయోగిస్తున్నారు.. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్‌ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అందుకే.. పసుపును రెగ్యులర్ గా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆయుర్వేద నిపుణులు..
అయితే.. పసుపు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, పసుపును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పసుపును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని.. మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే.. దీని వినియోగం అధికంగా పెరిగినట్లయితే అది కొన్ని చెడు ఆరోగ్య ప్రభావాలను కలిగిస్తుంది. అవేంటో తెలుసుకోండి..
కడుపు నొప్పి: పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కూడా దాని సున్నితత్వం కారణంగా కడుపు నొప్పి వస్తుంది. కావున మితంగా తీసుకోవాలి..
**గ్యాస్ట్రిక్ :** రోజువారీ ఆహారంలో పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. గ్యాస్ట్రిక్ సమస్య పెరిగితే.. మున్ముందు ఇది ప్రమాదకరంగా మారుతుంది..
**వికారం:** పసుపుతోపాటు పసుపు సప్లిమెంట్లను అధికంగా తీసుకోవడం వల్ల వికారం వస్తుంది. కావున, ఎక్కువగా తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.
**బ్లీడింగ్ డిజార్డర్:** పసుపు యాంటీ కోగ్యులెంట్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. అందువల్ల రక్తస్రావం సమస్య ఉన్నవారు పసుపును ఎక్కువగా తీసుకోవద్దని సూచిస్తున్నారు.

### నెల రోజులపాటు ఉల్లిపాయలు తినకపోతే
# శరీరంలో ఏమవుతుందో తెలుసా..?

ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రకాల వంట కాలు చేస్తుంటారు. మనం నిత్యం తినే అనేక వంటకాల్లో ఉల్లిపాయలు ముఖ్యమైన భాగం. మనం ప్రతిరోజు కూరగాయలు, బిర్యానీలు, చిరుతిళ్లు ఏది చేసినా అందులో ఉల్లిపాయని ఖచ్చితంగా వాడుతుంటాం. కాబట్టి వీటన్నిం టిలో ఉల్లిపాయను విస్తృతంగా ఉపయోగిస్తారు. ఆహారంలో ఉల్లిపాయను ఉపయోగించడం వల్ల దాని రుచి రెట్టింపు అవుతుంది. అయితే ఒక నెల పాటు ఉల్లిపాయ తినడం మానేస్తే ఏం జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఉల్లిపాయను నివారించడం శరీరానికి మంచిదా..? చెడ్డదా? ఉల్లిపాయను నెల రోజులు తినకపోతే శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయి? తెలుసుకోవాలంటే పూర్తి వార్త ఒక నెల పాటు ఉల్లిపా యలను పూర్తిగా నివారిం చడం వల్ల మలబద్ధకం నుండి కంటి చూపు వరకు అనేక సమస్యలు వస్తాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఎందుకంటే, ఉల్లిపాయలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉ న్నాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. విటమిన్-సి, విటమిన్-బి6 వంటివి ఉల్లిపాయలో అధిక పరిమాణంలో ఉంటాయి. ఈ ఫోలే ట్‌తో పాటు రోగనిరోధక వ్యవస్థ, కణాల పెరుగుదల, జీర్ణ క్రియ ప్రక్రియను చక్కగా ఉంచుతుంది. అల్లిసిన్, క్వెర్సెటిన్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో పాటు, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ క్యాన్సర్ లక్షణాలు కూడా ఉల్లిపాయలో ఉన్నాయి.



### కోటీశ్వరులు కావాలనే కల సాకారం చేసే మార్గాలివే

జీవితంలో విజయం సాధించాలంటే పటిష్టమైన ఆర్థిక ప్రణాళిక చాలా అవసరం. సంపాదించే ఆదాయంలో కొంత పొదుపు చేయడం, దాన్ని పెట్టుబడిగా పెట్టడం వల్ల భవిష్యత్తులో పెద్ద మొత్తంలో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.దీని కోసం ముందుగా పొదుపును అలవాటు చేసుకోవాలి. చిన్న వయసు నుంచే పెట్టుబడులు పెట్టుబడి వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయి.

**మ్యూచువల్ ఫండ్స్..**
మ్యూచువల్ ఫండ్స్‌ను అనుభవం కలిగిన మేనేజర్లు నిర్వహిస్తారు. వీటిలో పెట్టుబడి పెట్టడం యువతకు చాలా ఉపయోగం ఉంటుంది. యువ పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక రాబడిని అందించడానికి ఈక్విటీ ఫండ్‌లు ఉపయోగంగా ఉంటాయి. హైబ్రిడ్, డెట్ ఫండ్స్ కూడా అనుకూలంగా ఉన్నప్పటికీ తక్కువ రాబడిని అందిస్తాయి.

**ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్..**
పన్ను ఆదా ప్రయోజనాల కోసం ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్) మంచి ఎంపిక. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద మినహాయింపు లభిస్తుంది. ఈఎల్ఎస్ఎస్ లో సంపదపై ఏడాదికి రూ.46,800 వరకూ పన్ను ఆదా చేయడం సాధ్యమవుతుంది.

**స్టాక్ మార్కెట్లు..**
స్టాక్ మార్కెట్ పెట్టుబడులు కూడా యువతకు ఉపయోగంగా ఉంటాయి. దీర్ఘకాలిక పెట్టుబడులతో గణనీయమైన లాభాలు పొందవచ్చు. అయితే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టాలంటే మార్కెట్ పరిజ్ఞానం అవసరం. ఉదాహరణకు 2001లో ఐషర్ మోటార్స్ షేర్లలో రూ. 55,000 పెట్టుబడి పెడితే.. ఇప్పుడు రూ. 4.75 కోట్లుగా అయ్యింది.

**బ్యాంక్ డిపాజిట్లు..**
మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్‌లో రిస్క్‌లను ఇష్టపడని వారికి బ్యాంకులలో డిపాజిట్ల పథకాలు ఉన్నాయి.

# ఆ పథకంలో పెట్టుబడితో రాబడి వరద

### -ప్రభుత్వ మద్దతుతో వచ్చే పథకం ఏదంటే..?

భారతదేశంలోని చాలా మంది పెట్టుబడిదారులు రిస్క్ లేకుండా నిర్ణీత మొత్తంలో ఆదాయం వచ్చే పథకాల్లో పెట్టుబడికి ఇష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా తాము పెట్టే పెట్టుబడి మంచి లాభాలతో పెట్టుబడికి హామీ ఉండాలని కోరుకుంటూ ఉంటారు ఇలాంటి వారికి నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు పేరుతో ఇండియా పోస్ట్ ప్రభుత్వ మద్దతుతో స్థిర-ఆదాయ పెట్టుబడి పథకాన్ని అందిస్తుంది.సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువగా ఉండే స్థిరమైన రాబడిని కోరుకునే ఎన్ఎస్‌సీ ఉత్తమ ఎంపికగా మారింది. ఎన్ఎస్‌సీపై వడ్డీ రేటు ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా త్రైమాసిక అంచనా, పునర్విమర్శకు లోబడి ఉంటుంది. అయితే ప్రభుత్వం ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికం 2024కి ఎన్ఎస్‌సీ రేట్లను యథాతథంగా ఉంచింది. ఎన్ఎస్‌సీపై ప్రభుత్వం 7.7% వడ్డీ రేటును అందిస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్ఎస్‌సీ గురించి వివరాలను తెలుసుకుందాం.
రిస్క్ తీసుకోలేని పెట్టుబడిదారులకు ఎన్ఎస్-సీలో పెట్టుబడి పెట్టడం ఒక ఆచరణీయ ప్రత్యామ్నాయంగా ఉంటుంది. హామీతో కూడిన ఆదాయాలతో పాటు మూలధన రక్షణను అందిస్తారు. వాటిని సురక్షితమైన



స్వల్పకాలిక పెట్టుబడి ప్రత్యామ్నాయంగా మారుస్తారు. ముఖ్యంగా ఒక పెట్టుబడిదారు సురక్షిత రుణాన్ని ఎంచుకుంటే మెజారిటీ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఎన్ఎస్‌సీ సర్టిఫికేట్‌లను సెక్యూరిటీ డిపాజిట్‌లుగా లేదా కొలేటరల్‌గా అంగీకరిస్తాయి. ఈ సందర్భాలలో రుణాన్ని పంపిణీ చేసే బ్యాంక్ ఈ ప్రమాణపత్రాన్ని బ్యాంక్ లేదా పోస్టాఫీసుకు బదిలీ చేస్తుంది. దానికి బదిలీ స్టాంప్‌ను జత చేస్తుంది. నామినీ/చట్టపరమైన వారసులకు ఖాతాదారుని మరణంపై ఎన్ఎస్‌సీ బదిలీ చేస్తారు. అలాగే జాయింట్ హోల్డర్లకు ఖాతాదారుని మరణంపై ఎన్ఎస్‌సీ ఖాతాన బదిలీ చేస్తారు. కోర్టు ఆదేశాలపై ఎన్ఎస్‌సీను బదిలీ చేసే అవకాశం ఉంది.
ఎన్ఎస్‌సీల్లో పెట్టుబడిపై ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద డిపాజిట్లు పన్ను మినహాయింపుకు అర్హత పొందుతాయి. ఎన్ఎస్‌సీపై మొదటి నాలుగు సంవత్సరాల వడ్డీని కూడా ఎన్ఎస్‌సీ పెట్టుబడి మినహాయింపుగా క్లెయిమ్ చేయవచ్చు. ఎన్ఎస్‌సీలో వడ్డీని తిరిగి పెట్టుబడి పెట్టడమే దీనికి కారణం. మీ పెట్టుబడి వ్యవధి ముగింపులో మొత్తం మెచ్యూరిటీ మొత్తం మీకు చెల్లిస్తారు. ఎన్ఎస్‌సీ రిటర్న్‌లపై ఎలాంటి టీడీఎస్‌లు ఉండవు. అయితే మొత్తానికి సంబంధిత పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఎన్ఎస్‌సీలో కనీస పెట్టుబడి మొత్తం రూ. 1000గా ఉంటుంది. అలాగే గరిష్ట పెట్టుబడిపై ఎలాంటి పరిమితి లేదు. ఈ పథకం కింద ఎన్ని ఖాతాలనైనా తెరవవచ్చు. డిపాజిట్ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత డిపాజిట్ మెచ్యూర్ అవుతుంది.

### సీనియర్ సిటిజన్లకు ఎస్‌బీఐ శుభవార్త..
# 10 లక్షల పెట్టుబడితో రాబడి ఎంతంటే..?

ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు రిటైరయ్యాక వచ్చిన సొమ్మును నమ్మకమైన సంస్థల్లో పెట్టుబడి పెట్టాలని ఆసక్తి చూపుతూ ఉంటారు. ఇలాంటి వారు కచ్చితంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడిని ఇష్టపడుతూ ఉంటారు. పదవీ విరమణ తర్వాత వారికి గ్యారెంటీ ఆదాయం అవసరం కాబట్టి వారు తమ మొత్తం మొత్తాన్ని ఎఫ్‌డీల్లోనే పెట్టుబడి పెడతారు. దీంతో చాలా బ్యాంకులు సీనియర్ సిటిజన్లను డబ్బు పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించ డానికి అదనపు వడ్డీ రేట్లను అందిస్తాయి. అందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒకటి. ఇది సీనియర్ సిటిజన్లకు అదనపు వడ్డీ రేట్లను అందిస్తుంది. ఇది అమృత్ కలశ్ పథకంలో 1 సంవత్సరం, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు వ్యవధుల్లో ప్రత్యేక ఎఫ్‌డీ పథకాన్ని అందుబాటులో ఉంచింది. అమృత్ కలశ్ పథకంలో అత్యధిక వడ్డీ రేటును 7.60 శాతంగా అందిస్తుంది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ



అమృత్ కలశ్ పెట్టుబడి గురించి వివరాలను తెలుసుకుందాం.ఎస్‌బీఐ అమృత్ కలశ్ పథకంలో ఒక సంవత్సరం, మూడు సంవత్సరాలు, ఐదు సంవత్స రాల ఎఫ్‌డీ పథకాలకు వడ్డీ రేట్లు వరుసగా 7.30 శాతం, 7.25 శాతం మరియు 7.50 శాతంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల ఎఫ్‌డీలో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే, పెట్టుబడిదారుడు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు డిపాజిట్లపై పన్ను ప్రయోజ నాలను పొందుతారు. ఒక సంవత్సరం ఎఫ్‌డీలో రూ. 2.50 లక్షల డిపాజిట్‌పై మీ వడ్డీ రూ. 18,756 అవుతుంది, మెచ్యూరిటీపై మీరు రూ. 2,68,756 పొందవచ్చు. మీరు ఈ పథకంలో రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే మీ వడ్డీ డబ్బు రూ. 37,511, మెచ్యూరిటీ మొత్తం రూ. 5,37,511 వస్తుంది. ఇందులో రూ.7.50 లక్షల పెట్టుబడి మీకు రూ.56,267 వడ్డీని, రూ.8,06,267 మెచ్యూరిటీని పొందడంలో సహాయపడుతుంది. ఈఎఫ్‌డీలో రూ. 10 లక్షలు పెట్టుబడి పెట్టిన తర్వాత మీ వడ్డీ రూ. 75,023 కాగా మెచ్యూరిటీ మొత్తం రూ. 10,75,023 అవుతుంది.
మూడు సంవత్సరాల సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీలో రూ. 2.50 లక్షల పెట్టుబడి పెడితే రూ. 60,137 వడ్డీ వస్తుంది. అంటే మెచ్యూరిటీ రూ. 3,10,137 పొందవచ్చు. రూ. 5 లక్షల పెట్టుబడిపై వడ్డీ రూ. 1,20,273, మెచ్యూరిటీ రూ. 6,20,273 వస్తుంది. మీరు పథకంలో రూ.7.50 లక్షలు పెట్టుబడి పెట్టినప్పుడు, మీకు రూ.1,80,410 వడ్డీ, రూ.9,30,410 విలువైన మెచ్యూరిటీ లభిస్తుంది. మీరు 3 సంవత్సరాల ఎఫ్‌డీలో రూ. 10 లక్షలు పెట్టుబడి పెడితే మీకు రూ. 4,49,948 వడ్డీతో రూ. 14,49,948 మెచ్యూరిటీ రూపంలో లభిస్తుంది. ఐదు సంవత్సరాల ఎఫ్‌డీలో మీ పెట్టుబడి రూ. 2.50 లక్షలు అయితే మీ వడ్డీ మొత్తం రూ. 9,30,410 వస్తుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 3,62,487 అవుతుంది. రూ. 5 లక్షల పెట్టుబడిపై మీరు రూ. 2,24,974 వడ్డీని పొందుతారు. అయితే మీరు మెచ్యూరిటీ సమయంలో రూ. 7,24,974 పొందవచ్చు. రూ.7.50 లక్షల పెట్టుబడి మీరు రూ.3,37,461 వడ్డీతో కలిపి రూ.10,87,461 మెచ్యూరిటీ సొమ్ము అందుతుంది. రూ.10 లక్షల పెట్టుబడిపై పెట్టుబడిదారుడు రూ.4,49,948 వడ్డీతో మెచ్యూరిటీలో రూ.14,49,948 పొందవచ్చు.

## మార్కెట్

### మీకు వచ్చే అద్దె నుంచి
# రుణం పొందొచ్చు తెలుసా?

*మన ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దుకోవ డానికి, అత్యవసరంగా ఎదురైన ఖర్చులను అధిగమించ డానికి, చదువులు, వ్యాపారం తదితర వాటి కోసం లోన్లు తీసుకుంటూ ఉంటాం. ముఖ్యంగా బ్యాంకులను సంప్రదించి రుణాలు తీసుకుంటాం. వాటిలో వ్యక్తిగత రుణాలు, జీతంపై రుణాలు, ఆస్తిపై రుణాలు ఇలా వివిధ రకాలుగా ఉంటాయి. అలాగే మనకు వచ్చే అద్దె ఆదాయంపై కూడా బ్యాంకులు రుణం మంజూరు చేస్తాయి. దానికి నిబంధనలు, అవసరమైన పత్రాలను తెలుసుకుందాం.*



**ప్రయోజనాలు ఇవే..**
అద్దె ఆదాయంపై తీసుకునే రుణం యజమానులకు చాలా ప్రయోజనం కలిగిస్తుంది. ముఖ్యంగా ఇళ్లకు మరమ్మతులు చేసుకోవడం, వివిధ పెట్టుబడుల కోసం, వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగపడుతుంది. అద్దె ఆదాయంపై రుణం అంటే ఆస్తి నుంచి వస్తున్న అద్దెను తాకట్టు పెట్టి రుణం పొందడం. సాధారణంగా బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్సీలు), హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు (హెచ్ఎఫ్ సీలు) వీటిని అందజేస్తాయి. అద్దె ఆదాయంలో ఒక శాతం ఆధారంగా రుణ మొత్తం నిర్ణయిస్తాయి. కొన్ని బ్యాంకులు ఆ ఆస్తిని ప్రఖ్యాత కంపెనీలకు, సంస్థలకు అద్దెకు ఇచ్చారా అనే విషయాన్ని కూడా ప్రామాణికంగా తీసుకుంటాయి. మీరు రుణం కోసం దరఖాస్తు చేస్తున్న బ్యాంకులు, ఆర్థిక సంస్థల నిబంధనలపై ఈ విషయాలు ఆధారపడి ఉంటాయి.

**రుణం పొందడానికి అర్హతలు..**
అద్దె ఆదాయం వచ్చే ఆస్తిని తప్పనిసరిగా కలిగి ఉండాలి. దానికి నుంచి కనీస అద్దె వస్తూ ఉండాలి. ఎందుకంటే రుణదాతలు స్థిరమైన అద్దె వచ్చే ఆస్తులను ఇష్టపడతారు.మీ క్రెడిట్ స్కోర్, ఆర్థిక చరిత్ర బాగుండడం చాలా అవసం. రుణాల ఆమోదం, వడ్డీ రేటును నిర్ణయించడంలో అవి చ్ఛాలా కీలకంగా మారాయి.

**అర్హతలు, అవసరమైన పత్రాలు..**
ఆస్తి యాజమాన్యం, అద్దె ఆదాయ స్థిరత్వం, క్రెడిట్ యోగ్యత, ఆస్తి మదింపు ఆధారంగా బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల ప్రమాణాలకు అనుగుణంగా మీకు అర్హతలు ఉన్నాయో నిర్ధారించుకోండి.ఆస్తి యాజమాన్య పత్రాలు, అద్దె ఒప్పందాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయపు పన్ను రిటర్న్‌లు, గుర్తింపు రుజువు, చిరునామా రుజువు, ఆస్తి పత్రాలు తదితర వాటిని జాగ్రత్త చేసుకోవాలి.అద్దె ఆదాయంపై రుణం కోసం మీకు ఇష్టమైన బ్యాంకును, రుణదాతను సంప్రదించవచ్చు. దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలి. మీ ఆస్తి మార్కెట్ విలువను, అద్దె సామర్థ్యాన్ని రుణదాతలు అంచనా వేస్తారు. మీరు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తారు.చాలా బ్యాంకులు వాణిజ్య ఆస్తులపై మాత్రమే రుణాలను మంజూరు చేస్తాయి. మరి కొందరు రుణదాతలు నివాస ఆస్తులకు కూడా రుణాలు అందిస్తారు. అలాగే మీరు ఏ కంపెనీకి లేదా సంస్థకు మీ ఆస్తిని అద్దెకు ఇచ్చారనే విషయాన్ని కూడా పరిశీలిస్తారు.మీ ఆస్తి విలువ ఆధారంగా అన్ని విషయాలను పరిశీలించి బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలను మంజూరు చేస్తాయి. దీని కోసం కొంత ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఆ తర్వాత మీకు రుణాలు ఒకేసారి లేదా వాయిదాలలో అందజేస్తారు.

**రుణగ్రహీతలకు చిట్కాలు..**
అద్దె ఆదాయంపై రుణాలకు దరఖాస్తు చేసుకున్నప్పుడు ఆస్తి యజమానులు కొన్ని చిట్కాలు పాటించాలి. దానివల్ల మీకు తొందరగా రుణం మంజూరు కావడంతో పాటు హడావుడి పడకుండా పని సక్రమంగా జరుగుతుంది.మీకు రుణాన్ని మంజూరు చేసేందుకు రుణదాతలకు చాలా సమాచారం కావాలి. అద్దె ఆదాయం, ఖర్చుల కచ్చితమైన రికార్డులను దగ్గర ఉంచుకోవాలి.వివిధ బ్యాంకులు, ఎన్బీఎఫ్ సీ, హెచ్ఎఫ్ సీలు అందించే రుణాలపై వడ్డీరేట్లను తెలుసుకోండి. వడ్డీ రేట్లు, చెల్లింపు కాలం, ముందస్తు చెల్లింపులపై జరిమానా లు, జప్తు తదితర నిబంధనలను పూర్తిగా చేసుకోవాలి.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటాం

- ప్రజా ఆకాంక్షల నేరవేర్చందుకే బీ.ఆర్.ఎస్ రామగుండం రచ్చబండ
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**గోదావరిఖని జూలై 14 (నినాదం న్యూస్):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామిలను నేరవెర్చే వరకు ప్రజల పక్షానా ప్రశ్నిస్తామని ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామిలు నేరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నరని, రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలైనా మహిళకు 2500 రూపాయలు రైతు భరోసా 15000 వేలు, వృద్ధులకు 4 వేలు వికలాంగులకు 6 వేలకు పెంపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్ తదతర హామీలను నెరవేర్చాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాకుల వేలం నిర్ణయాన్ని సింగరేణి పట్ల వారి విధానాన్ని ఎండగట్టి రచ్చబండ కార్యక్రమం తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు.

ప్రజల సమస్యలు కోసం కోట్లాడింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అక్షాంక్ష అయున స్వరాష్ట సాధన కొసం బీ.ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తొలి సిఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ నాయకత్వం అలుపెరగని పోరాటం సాగించి ఎన్నో కేసులు ఎద్కుకోని జైలుకు సైతం వేళ్లామని గుర్తు చేశారు.

రామ గుండం నియోజకవర్గంలో తాము ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలన సాగించిన సమయం లో రామగుండం నియోజక వర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురుచూ స్తున్న మెడికల్ కళాశాలలు తీసుకురావడం జరిగిందని అనేక అభివృద్ధి కార్యక్రమాలను తాము నియోజకవ ర్గంలో చేశామని చెప్పారు. రామగుండం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం కృషి చేస్తామని నాయకులు కార్యకర్తలు అందరూ సైనికులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.టి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు,మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, కార్పోరేటర్లు కన్నూరి సతీశ్ కుమార్, కల్వచర్ల కృషి వేణీ, భూమయ్య, బాదె అంజలి, అడ్డాల గట్టయ్య, జనగామ కవిత సరోజీనీ, నాయకులు జె.వి.రాజు, పర్లపల్లి రవి, మాదాసు రామమూర్తి, జహిద్ పాషా, రాకం వేణు, నారాయణదాసు మారుతి, కౌటం బాబు, చల్లగురుల మొగిళి, పిల్లి రమేష్, బోడ్డు రవీందర్, నూతి తిరుపతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, చల్లా రవీందర్ రెడ్డి, పొలాడి శ్రీనివాస్ రావు, మేడి సదానందం, నీరటి శ్రీనివాస్, బండారి ప్రవీన్, కొల్లూరి సతీశ్, ఆర్నపల్లి శ్రీనివాస్, ధర్మాజీ కృష్ణ, జడ్సన్, అనముల కళావతి, మద్దసాని సంధ్యా రెడ్డి, తాళ్ల శ్యాం, చింటూ,కిరణ్ జీ, కొడి రామ కృష్ణ గుంపుల లక్ష్మి రమ్య యాదవ్ కనుకయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బయలుదేరిన
# ఆర్యవైశ్య బృందం




**కాగజ్ నగర్ జూలై 14 (నినాదం న్యూస్):** అయోధ్యలోని రామ మందిరం పరిసర ప్రాంతంలో బ్రహ్మశ్రీ ఫణతుల మేఘ రాజ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీమద్ రామాయణ ప్రవచనం నిర్వహించనున్న సందర్భంగా కాగజ్‌నగర్‌లోని ఆర్యవైశ్యులు ఆదివారం అయోధ్యకు బయలుదేరారు. రామాయణ ప్రవచనం ఈనెల 16 నుండి ఈనెల 24 వరకు నిర్వహించడం జరుగుతుందని అయోధ్యకు బయలుదేరిన భక్తులు తెలిపారు. అయోధ్యకు బయలుదేరిన వారిలో సిహెచ్.గంగాధర్, గణపురం ప్రకాష్, కొడిపాక కృష్ణమూర్తి, తూడూరు కృష్ణమూర్తి, అయితవెంకన్న,పాలెపు మురళీధర్,గజ్జల సురేష్, కాసనగొట్టు రాజేశం, గణపురం శ్రీనివాస్, ఎలుక సిద్దేశ్వర్ పట్టణ ఆర్యవైశ్యులు బయలుదేరారు.

# స్వతంత్ర సమరయోధుల జ్ఞాపకాలు ఎన్నటికీ మరువలేనివి

## తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య

**గోదావరిఖని జూలై 14 (నినాదం న్యూస్):** ముస్త్యాల గ్రామం లో తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్యంలో భారత స్వతంత్ర సమరయోధురాలు వేదాంతం కమలాదేవి వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. లావణ్య మాట్లాడుతు భారత స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహిళా యోధురాలు, విదేశీ వస్త్ర బహిష్కరణ సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఉప్పు సత్య గ్రహం ఉద్యమం లో పాల్గొన్నందుకు జైలు జీవితం గడిపారు. ఢిల్లీ లో సరోజిని నాయుడు పర్యవేక్షణ లో జరిగిన జాతీయ మహా సభలో ఉత్తేజపురితమైన ప్రసంగం చేశారని. అన్నారు. మహిళగా భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలు శిక్ష లను అనుభవించి ఎన్నో ఉద్యమాలు, పొరటాలు చేసిన గొప్ప మహానుభావు



రాలు అని లావణ్య అన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో
# అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 14(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కు ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ వచ్చిన సందర్భంగా, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో,జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర రావు గారితో కలిసి ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ గోడం నగేష్ గారికి వినతి పత్రం అందజేసారు. ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ మన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నత విద్య విషయంలో చాలా వెనుకబడి ఉన్నదని,డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆ పై చదువులకి ఏ ఒక్క ఉన్నత విధ్యా సంస్థఆసిఫాబాద్ జిల్లాలో లేదని అదే విధంగా జిల్లాలో చాలా వరకు వ్యవసాయం పై ఆధారపడే జీవించే కుటుంబాలే ఎక్కువ అని వారి పిల్లలు చదువుకుంటూ కూడా వ్యవసాయం పై ఆసక్తి చూపిస్తారని ఆసిఫాబాద్ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంటే ఇక్కడ విద్యార్థులకు వ్యవసాయం పై పూర్తి అవగాహన ఉన్నందువల్ల వాళ్ళు వ్యవసాయం విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివి వ్యవసాయంలో సాంకేతిక, అదునాతన పద్ధతులని నేర్చుకొని ఇక్కడి రైతులకి కొంత వరకు మేలు చేసే అవకాశం ఉంటదని అందువలన ఇక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు అవసరం ఉన్నది కాబట్టి మీరు దయతలచి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం చొరవ తీస్కొని కృషి చేయగలరని మనవి చేశారు. వినతి పత్రం అందజేసిన వారులో బీసీ యువజన సంఘం నాయకులు గజ్జల లక్ష్మణ్, యువ నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ సామజిక కార్యకర్త కల్లూరి ప్రశాంత్, టొమ్రే శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో
# మంథని విద్యార్థుల ప్రతిభ



**మంథని టౌన్ జూలై 14 (నినాదం న్యూస్):** కరీంనగర్‌లోని ఇందిరా గార్డెన్ లోకరాటేఅసోసియేషన్ ఆఫ్ఇండియా వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలు మరియు జాతీయస్థాయి కరాటే ఎంపికల్లో మంథనీకి చెందిన జపాన్ సిటోరియో కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లోశిక్షకులు మరియు రాష్ట్ర కాయ్ రిఫ్రి కమిషన్ కావేటి సమ్మయ్యఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన జపాన్ సిటోరియో కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ క్యాడేట్ మరియు జూనియర్ సీనియర్ కట కుమితి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు ,వెండి పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన వారు మెట్టు హాసిని, బండారి మణికంఠ ,వెండి పతకాలు సాధించిన వారు ఎండి తైబా , బెజ్జంకి అక్షయ కీర్తన్, ఎండి ఈక్రా పథకాలు సాధించారు. జాతీయస్థాయికి ఎంపికై రాష్ట్రస్థాయిలో బంగారు పథకాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు 64 కేజీలు 17 సంవత్సరాలు కుమితి విభాగంలో మెట్టు హాసిని,30 కేజీలు 11 సంవత్సరాలు కుమితి విభాగంలో బండారిమణికంఠ ఆగస్టు16 17 18 తేదీలలో హర్యానాలో జరగబోయే జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులను కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కుమితి హెడ్ కోచ్ జయదేవ్ శర్మ, కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి సాయికుమార్, జపాన్ సిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షుడు కాయ్‌రిఫరీ కమిషన్ చైర్మన్ పి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య,ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి రాకేష్,జడగల శివానిలు అభినందించారు.

# బెల్లంపల్లిలో పోలీసుల ఆకస్మిక నిర్బంధ తనిఖీలు





- ప్రజల రక్షనార్థమే నిర్బంధ తనిఖీలు..
- 45ద్విచక్ర వాహనాలు,2ఆటోలు స్వాధీనం..
- సిఐలు దేవయ్య, అఫ్జలుద్దీన్

**బెల్లంపల్లి జూలై 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం పోలీసులు ఆకస్మిక నిర్బంద తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 1వ వార్డు మదనన్న నగర్,కన్నాల బస్తీలలో పోలీసుల ఆకస్మిక తనిఖీల్లో ప్రతీ ఒక ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించారు,అదేవిధంగా అనుమతులు లేని పలు వాహనాలను స్వాధీన పరుచుకొని వాహనాల వివరాలు సేకరించి సరైన పత్రాలు లేని వాహనాల యజమానులను హెచ్చరించారు.ఈ సందర్భంగా సిఐలు దేవయ్య,అఫ్జలుద్దీన్ లు మాట్లాడుతు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,డిసిపి భాస్కర్ ల ఉత్తర్వుల ప్రకారం,ఎసిపి రవికుమార్ ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక నిర్బంధ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీసుల ఆకస్మిక తనిఖీలు ప్రజల ఆస్తులు,ప్రాణరక్షణకొరకే అన్నారు. బస్తీలలో ఎవరైనా కొత్తగా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండడానికి ఈ తనిఖిలు ఉపయోగపడతాయన్నారు.అదేవిధంగా ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచిం చారు. నేటి ఆధునిక ప్రపంచంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున ప్రజలు సైబర్ నేరాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు బస్తీలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఒక కెమెరా సుమారు100మంది పోలీసులతో సమానంగా పనిచేస్తాయని తెలిపారు.అదేవిధంగా కొత్త చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని ఆ చట్టాలు అందరు అవగాహన చేసుకోవాలని వివరించారు. మత్తు పదార్థాల రహిత రాష్ట్ర సాధనకై,గంజాయి రహిత సమాజం కోసం ప్రజలందరు సహకరించాలని, ఎక్కడైనా గంజాయి అమ్మినట్లు,తాగినట్లు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ తనిఖీల్లో సరైన ధృవీకరణ పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలు, 2ఆటోల యజమానులను మరోసారి పూర్తి స్థాయిలో పత్రాలు కలిగి లేనట్లైతే సీజ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు డి రమేష్,నరేష్,సురేష్,రమేష్ సిబ్బంది బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా కందుల రాజన్న చారిటబుల్ ట్రస్ట్

- ట్రస్ట్ ఆద్వర్యంలో మద్దిర్యాలలో మొక్కలు నాటే కార్యక్రమం
- ముఖ్యఅతిథులుగా రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి
- సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కందుల సాగర్





**గోదావరిఖని జూలై 14 (నినాదం న్యూస్):** తన తండ్రి మరణానంతరం వారి పేరుమీద కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఎర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలని చేపడుతున్నారు.. ఇందులో భగంగా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజానికి సేవ చెయాలనే ఉద్దేశ్యంతో తమ్ముడు కందుల సాగర్ వారి తండ్రి పేరు మీద కందుల రాజన్న పటేల్ పేరుతో ట్రస్ట్ ని ఎర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.తండ్రి మరణానంతరం వారి పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు..వృత్తి రిత్యా వేరే ప్రాంతంలో స్థిరపడ్డా, సోంత ఊరికి సేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో మద్దిర్యాల గ్రామంలో కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలని గ్రామంలో గతంలో చేపట్టడం జరిగిందన్నారు..అదే ఉద్దేశ్యంతో పర్యావరణ హితం కోసం మేము సైతం అంటూ... ఈరోజు వారి ట్రస్ట్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మద్దిర్యాల గ్రామం నుండి ఇస్సంపేట వెల్లే దారికి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగిందన్నారు.యువత ప్రతీ ఒక్కరు కందుల సాగర్ ని స్ఫూర్తిగా తీసుకోని ముందుకెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భవిష్యత్తులో వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సంధర్భంగా సాగర్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కందుల రవిందర్,సందెల మల్లయ్య,ముక్కెర మల్లయ్య,భూపల్లి రాజేశం, ముక్కెర రాములు,ముక్కెర గంగయ్య,బరుపటి నారాయణ, బోడకుంటి సుభాష్,రాణాప్రతాప్, అభిషేక్, విధ్యాసాగర్,అమర్, మొటపలుకుల సురేష్,లగిసెట్టి సాగర్,కిషన్,తిరుపతి, లత,వందన,మాధవి తదితరులు పాల్గోన్నారు..

## కాశిఖండం ప్రవచనాలకై
# వారణాసికి బయలుదేరిన భక్తులు




**బెల్లంపల్లి జూలై 14 (నినాదం న్యూస్):** శ్రీ వాసవి భజన బృందం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఈనెల15నుండి 22వరకు 8రోజులు శృంగేరి ఆస్థాన ప్రవచకులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి సహకారంతో వారణాసిలో కాశీఖండం ప్రవచనం,7రోజుల భజన సప్తాహం,రుద్రహెూమం,శివ కళ్యాణం, కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహిం చనున్నారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలకు బెల్లంపల్లి నియోజకవర్గ భక్తులతో పాటు మహారాష్ట్ర, హైదరాబాద్ ల నుండి సుమారు 32మందితో ఆదివారం వారణాసికి భక్తులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా భక్తులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజి జడ్పిటిసి కారుకూరి రామచందర్,మండల కాంగ్రెస్ నాయకులు జైన శ్రీనివాస్,బెల్లంపల్లి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త దత్తాత్రేయ ట్రేడర్స్ శ్రీనివాస్,వంశీకృష్ణ,యాదగిరి,రైల్వే స్టేషన్ మాస్టర్,అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ లు ఘనంగా వీడ్కోలు పలికారు.వారి యాత్ర శుభప్రదం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

# స్టేట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్‌లో హర్షవర్ధన్‌కు గోల్డ్ మెడల్స్



**సుల్తానాబాద్, జూలై 14 (నినాదం న్యూస్):** తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్‌లో జి. హర్షవర్ధన్ 2 బంగారు పథకాలు సాధించారు.ఈ మేరకు ఆదివారం హైదరా బాద్‌లోని ఉప్పల్ కేకే ఆర్ ఫంక్షన్ హాల్‌లో అల్ ఇండియా కుంగ్ ఫు అసోషియేషన్ వారు తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 కరాటే పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుండి మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు గెలుపొందారు. అందులో జి. హర్షవర్ధన్ 2 గోల్డ్ మెడల్స్, కటా విభాగంలో (1) స్పరింగ్ విభాగంలో (1)ఇ. అభినయ్ కటా విభాగంలో 2 సిల్వర్ మెడల్స్ కట1 స్పారింగ్ 1 పథకాలు సాధించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్‌కి చెందిన అకాడమీ మాస్టర్ జి.సతీష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**బెల్లంపల్లి జూన్ 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ప్రయాణికులకు సుమారు 300మందికి ఉచితంగా వారు అల్పాహారం పంపిణీ చేశారు.ప్రతి ఆదివారం ఉదయం 8గంటలకు పేదలకు ఈ అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి దాతలు ముందుకు రావాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్,ముత్తె వెంకటరాజం,గరిగె రాజ్ కుమార్,భోగ శ్రీనివాస్,కందుల సత్తయ్య,కీర్తి మల్లేష్,డోలి సుకుమార్,ఎలిగేటి నరసింహులు,శ్రీనివాస్,గంట శ్రీనివాస్,మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# 42వ డివిజన్‌లో డ్రై డే ..

- కార్పొరేటర్ బాలరాజ్ కుమార్..



**గోదావరిఖని జులై 14 (నినాదం న్యూస్):** రామగుం డం కార్పొరేషన్ 42వ డివిజన్లో డ్రైడే కార్యక్రమం కార్పొరేటర్ బాలరాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆదివారం ఉదయం స్థానిక డివిజన్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గం ఆరోగ్యం మహా భాగ్యంగా ఉండాలని, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, ఆదేశాల మేరకు అడ్డగుంట ప్రాథమిక ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ మనికేశ్వర్ రెడ్డి, సారాధ్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చాలా రోజుల నుండి పేరు.పేరుకుపోయిన నీటిని తీసివేయడం,మురికి కాలువలు శుభ్రం చేయించడం జరిగింది.

# మధన పోచమ్మ దేవాలయం వద్ద అన్ని సౌకర్యాలు

## మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి



**మంథని టౌన్ జూలై 14 (నినాదం న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని మదన పోచమ్మ దేవాలయానికి ఆషాడ మాసంలో అధిక సంఖ్యలో వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నడుచుటకు ఇనుప మెట్లు, నీటి సౌకర్యం కొరకు వాటర్ ట్యాంకర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మదన పోచమ్మ దేవాలనికి వచ్చే భక్తులు సౌకర్యాలను చూసి హర్ష వ్యక్తం చేసి చైర్ పర్సన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**మంథని జూలై 14 నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం మంథని లో పర్యటించనున్నారు. మంథని రామగిరి, కమాన్పూర్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# చందపల్లిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు..

## పోలీసుల అదుపులో నిందితులు?

**పెద్దపల్లి రూరల్, జూలై 14 ( నినాదం)** పెద్దపల్లి మండలం చందపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన కలకలం రేపింది. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాను కుమార్ పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుగుతుండగా ఆరుగురుని గ్రామస్తులు పట్టుకున్నట్లు అందిన సమాచారంతో అక్కడికి వెల్లి విచారణ జరిపినట్లు పేర్కొన్నారు. తవ్వకాలు జరిపిన వారిలో శోభ, సాయికృష్ణ, రంజిత్, సల్మాన్, అమీర్ పాషా, సర్వర్ పాషా లున్నట్లు ఆర్.ఐ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తవ్వకాల్లో గుప్తనిధులేవి దొరకలేదని తెలిసిందని ఆర్ఐ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే గుప్త నిధుల కోసం తవ్విన చోట పూజలు నిర్వహించారని తెలిసింది. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా..

# మేం రోగులను ఆదుకుంటున్నాం

- ఎల్‌ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో 132 మందికి రూ.32.66లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



పాలేరు జూలై 14 (నినాదం న్యూస్): కూసుమంచి: పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్‌ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెంద్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లడిల్లుతున్న తాడువాయి - విజృంభిస్తున్న విషజ్వరాలు



మునగాల,జులై 14 (నినాదం న్యూస్): మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో రోజురోజుకూ గ్రామ ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో... లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో... దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు. ప్రగతి కార్యక్రమాలు చేపట్టి చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో కార్యాచరణ మాత్రం కనపడడం లేదు. సమీప పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెద్దమొత్తంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ భారిన పడి చికిత్స పొందుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమై గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వైద్య శిఖరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాల్లో వైద్య సాయం అందించిన ప్పటికీ... నమోదవుతున్న మలేరియా, డెంగీ జ్వరాలు వనికిస్తున్నాయి. ఆదివారం కోదాడ ఆర్టీవో సూర్యనారాయణ తాడువాయి గ్రామంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వైద్య శిబిరాన్ని, గ్రామంలోని పారిశుద్యాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రస్తుతం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నుంచి విద్యార్థులకు స్కూలు ఉండటంతో జ్వర బాధితులకు వైద్య సాయంలో ఇబ్బంది కలగకుండా వైద్య శిబిరాన్ని గోపాలమిత్ర భవనానికి మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట స్థానిక తహసిల్దార్ వి. ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్,ఎంపీఓ భూపాల్ రెడ్డి,రేపాల డాక్టర్ శ్రీశైలం, స్థానిక డాక్టర్ వైష్ణవి గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం**
**- ఆర్డీవో సూర్యనారాయణ**

విషజ్వరాల నిర్మూలనకు పరిసరాల పరిశుభ్రతే ప్రధాన కారణమని వైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారని,మురుగు కాల్వలు శుభ్రం చేయడం, నీరు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలని, వారంలో ఒకరోజు డ్రై-డే పాటించి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఇంట్లోనూ దోమ తెరలు వాడాలని సూచిస్తున్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలిస్తే దోమలు వ్యాపిస్తుంటాయి అందుకే సంపుల్లో నీటిని తరచూ మార్చాలని పగిలిన కుండలు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, తొట్లు, పూల కుండీలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటికి పరిసరాల నుంచి తొలగించాలని పేర్కొన్నారు.

**సొంత వైద్యం తగదు**
**- రేపాల వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం**

డెంగీ, టైఫాయిడ్ జ్వరాలపై అప్రమత్తంగా ఉన్నాం. జ్వరం ఉన్నట్లయితే సొంత వైద్యం జోలికి వెళ్లొద్దు. దగ్గరలోని సర్కారు ఆస్పత్రులకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. జ్వర బాధితులు వస్తే వెంటనే అడ్మిట్ చేసుకుని రక్తనమూనాలు సేకరించి రోగ నిర్ధారణకు పంపుతున్నాం. ఫలితాల ఆధారంగా చికిత్స అందజేస్తున్నాం. వైద్య శిబిరంలో అన్నిరకాల వ్యాధులకు మందులు, అనుభవాజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారు. బాధితులు ప్రైవేటుకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా వైద్య శిబిరానికి వస్తే ఉచితంగా మెరుగైన చికిత్స పొందవచ్చు. బయటి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదు.




**క్లిక్.. క్లిక్..**

## పూల తోట 'బోర్డు' కే పరిమితం

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పూల తోట బోర్డుకే పరిమితమైంది. నేతిబీరలో నెయ్యి లేనట్లుగానే ఇక్కడ కూడా ఖాళీ స్థలం తప్ప పూల మొక్కలు కానరావడం లేదు. ఇప్పటికే పలు అంశాల్లో నిర్లక్ష్యం చూపుతున్న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు పూల తోట విషయంలోనూ అదే వైఖరితో ఉన్నట్లు కనిపిస్తోంది.

- కొట్టె రవీందర్
పెద్దపల్లి ప్రతినిధి
నినాదం న్యూస్


# వివాహిత అదృశ్యం



జమ్మికుంట, జూలై 14 (నినాదం న్యూస్) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని విట్టల్ నగర్ కు చెందిన అంబాల రమ్య (23) ఈనెల 12 వ తేదీన జమ్మికుంటలో తప్పిపోయిందని భర్త అంబాల అన్వేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా గోదావరిఖని విటల్ నగర్ కు చెందిన అంబాల రమ్య ఈ నెల 12 న తనకు ఆరోగ్యం బాగాలేదని జమ్మికుంటలో డాక్టర్ దగ్గర చూపెట్టుకుంటానని తన అత్త సమ్మక్కతో కలిసి శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలోని సురక్ష హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని తిరిగి గోదావరిఖని కి వెళ్లడానికి బస్టాండ్ కు వెళ్లగా జమ్మికుంట బస్టాండ్ లో తనకు తన కోడలు కనబడకుండా పోయిందని చుట్టుపక్కల బంధువుల ఇళ్లల్లో వెతికిన ఆచూకీ దొరకలేదని దీనితో రమ్య భర్త అన్వేష్ ఆదివారం జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. రమ్య స్వగ్రామం భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ద్వారక పేట అని సిఐ తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న ముగ్గురిపై కేసు. వివాహ సమయంలో ఇచ్చిన కట్టకానుకలు సరిపోవడం లేదని మరింత కట్నం కావాలని తన భర్త సదయ్య అత్త లక్ష్మి బావ కుమార్ లపై వివాహిత వేల్పుల స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల స్రవంతికి ఇల్లంతకుంట మండలం బూజునూరుకు చెందిన వేల్పుల సదయ్యతో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని వివాహ సమయంలో వారికి 12 తులాల బంగారం పదిహేను లక్షల కట్నం ఇచ్చారని వారికి ఒక బాబు ఒక పాప కూడా ఉన్నారని సిఐ తెలిపారు. పెళ్లయిన తర్వాత కొద్దిరోజులు బాగానే ఉన్నప్పటికీ తర్వాత అదనపు కట్నం కావాలని ఫిర్యాదు రాలు భర్త సదయ్య అత్త లక్ష్మి బావ కుమార్ లు వేధిస్తున్నారని వారి వేధింపులు భరించలేక ఆదివారం బాధితురాలు స్రవంతి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

నినాదం సినిమా



### షూటింగ్ పూర్తిచేసుకున్న

# భారతీయుడు 3..

శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన సూపర్ హిట్ యాక్షన్ డ్రామా భారతీయుడు. 28 ఏళ్ల తరువాత ఈ కు సీక్వెల్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. అయితే సీక్వెల్‌తో పాటు ట్రీక్వెల్‌ను కూడా రెడీ చేసిన మేకర్స్, షార్ట్ గ్యాప్‌లోనే రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు.అంతేకాదు అసలు కథ అంతా పార్ట్ 3లోనే ఉంటుందన్న హింట్ ఇచ్చారు. భారతీయుడు 2 గ్రాండ్‌గా రిలీజ్ అయ్యింది. భారతీయుడుకి చావే లేదంటూ మరోసారి యాక్షన్‌లోకి దిగిన కమల్ హాసన్, థియేటర్లలో సందడి చేస్తున్నారు.శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన సూపర్ హిట్ యాక్షన్ డ్రామా భారతీయుడు. 28 ఏళ్ల తరువాత ఈ కు సీక్వెల్‌ను రిలీజ్ చేశారు మేకర్స్.అయితే సీక్వెల్‌తో పాటు ట్రీక్వెల్‌ను కూడా రెడీ చేసిన మేకర్స్, షార్ట్ గ్యాప్‌లోనే రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు అసలు కథ అంతా పార్ట్ 3లోనే ఉంటుందన్న హింట్ ఇచ్చారు. భారతీయుడు 2 గ్రాండ్‌గా రిలీజ్ అయ్యింది.భారతీయుడుకి చావే లేదంటూ మరోసారి యాక్షన్‌లోకి దిగిన కమల్ హాసన్, థియేటర్లలో సందడి చేస్తున్నారు. ముందు నుంచి చెబుతున్నట్టుగా భారతీయుడు 2 ఎండింగ్‌లో సర్‌ప్రైజ్ యాడ్ చేసింది యూనిట్.భారతీయుడు 3కి సంబంధించిన లెంగ్తీ ట్రైలర్ పార్ట్ 2తో పాటు యాడ్ చేశారు. పార్ట్ 3 ట్రైలర్ చూశాక ఆడియన్స్‌కి కూడా కంటెంట్ విషయంలో ఓ క్లారిటీ వచ్చింది. సేనాపతి అసలు కథ అంతా ట్రీక్వెల్‌లోనే చూపించబోతున్నారు మేకర్స్.పార్ట్ 2లో ఫోకస్ అంతా ప్రజెంట్ సొసైటీ ఎలా ఉంది, భారతీయుడు మళ్లీ రావాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది అన్న దాని మీదే ఫోకస్ చేశారు. నెక్ట్స్ పార్ట్‌లో సేనాపతి గతం ఏంటో చూపించబోతున్నారు శంకర్.అంతేకాదు పార్ట్ 3లో యంగ్ కమల్ హాసన్ ఆడియన్స్‌ను అలరించబోతున్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనక ముందు సేనాపతి ఎవరు..? అతని కుటుంబ నేపథ్యం ఏంటి? లాంటి డిటైల్స్ కూడా పార్ట్ 3లో చూపించబోతున్నారు.ఆల్రెడీ భారతీయుడు 3 షూటింగ్ పూర్తయ్యింది వార్ మోడ్ అనే ట్యాగ్ లైన్‌తో రూపొందిన ఈ నెక్ట్స్ ఇయర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ తో కమల్ హాసన్ 1996 రోజులను మళ్లీ గుర్తు చేస్తారేమో చూడాలి.

### రాయల్ లుక్‌లో మెరిసిన

# సచిన్ ముద్దుల కూతురు



గత కొన్నినెలలుగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. గతేడాది డిసెంబర్?లో ఎంగేజ్మెంట్, మార్చి ప్రారంభంలో జామ్‌నగర్‌లో ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ జరిగింది.ఇక జులై 12న ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో వీరిద్దరి వివాహం ఘనంగా సినీ ప్రముఖులు సందడి చేశారు. ఇక ఈ వేడుకలో సచిన్ టెండుల్కర్ ముద్దుల కూతురు సారా టెండుల్కర్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.గత కొన్నినెలలుగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. గతేడాది డిసెంబర్?లో ఎంగేజ్మెంట్, మార్చి ప్రారంభంలో జామ్‌నగర్‌లో ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ జరిగింది. ఇక జులై 12న ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో వీరిద్దరి వివాహం ఘనంగా సినీ ప్రముఖులు సందడి చేశారు.ఇక ఈ వేడుకలో సచిన్ టెండుల్కర్ ముద్దుల కూతురు సారా టెండుల్కర్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. లైట్ పింక్ లెహంగాలో రాయల్ లుక్ లో మెరిసింది. తాజాగా తన లేటెస్ట్ ఫోటోషూట్ ఇన్‌స్టాలో షేర్ చేసింది. అనంత్, రాధిక పెళ్లికి సంబంధించిన అన్ని ఈవెంట్లలో సారా పాల్గొంది.లైట్ పింక్, మిర్రర్ జత చేసిన లెహంగాలో మరింత అందంగా మెరిసిపోయింది సారా టెండుల్కర్. ఇక ఆమె ధరించిన ఆభరణాలు, గాజులు సారా అందానికి మరింత పెంచాయి. ప్రస్తుతం సారా టెండుల్కర్ లేటెస్ట్ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు సారా టెండూల్కర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. సారా తన గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లు ఇస్తూ ఉంటుంది. సారా టెండుల్కర్ మెడిసిన్ చదువుతుంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది సారా. సోషల్ మీడియాలో పలు బ్రాండ్స్ ప్రమోట్ చేస్తుంది. అనంత్ అంబానీ వివాహనికి భార్య అంజలి, కూతురు సారా టెండూల్కర్ తో హాజరయ్యారు.

### కృతి, శ్రీలీల ప్లేస్‌ను కబ్జా చేస్తున్న


# మరో బ్యూటీ.. భాగ్యశ్రీ బోర్సే



కృతి, శ్రీలీల ప్లేస్‌ను కబ్జా చేసేందుకు మరో బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. రవితేజ హీరోగా తెరకెక్కుతున్న మిస్టర్ బచ్చన్ తో సౌత్ ఎంట్రీ ఇస్తున్నారు భాగ్యశ్రీ బోర్సే.సౌత్‌లో తొలి రిలీజ్ కాకముందే భాగ్యశ్రీ ఖాతాలో మరో మూడు లు చేరాయి. దీంతో ఈ బ్యూటీ కూడా మరో సిల్వర్ స్క్రీన్ సెన్సేషన్ అయ్యే ఛాన్స్ ఉందంటున్నారు క్రిటిక్స్. అయితే భాగ్యశ్రీ అయినా ఆ ఇమేజ్‌ను కంటిన్యూ చేస్తారా.. లేక కృతి, శ్రీలీల లాగే ఫేడ్ అవుట్ అవుతారా చూడాలి.తెలుగు మీద మరో సెన్సేషన్ క్రియేట్ అవుతోంది. నిన్న మొన్నటి వరకు టాలీవుడ్‌లో హల్ చల్ చేసిన శ్రీలీల, కృతి శెట్టి కాస్త సైడ్ ఇవ్వటంతో ఇప్పుడు ఆ ప్లేస్ మీద కర్చీఫ్ వేస్తున్నారు ఓ నార్త్ బ్యూటీ. త్వరలో ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న ఈ బ్యూటీ.ఆల్రెడీ మరో మూడు నాలుగు సౌత్ ప్రాజెక్ట్స్‌కు ఓకే చెప్పారు ఈ బ్యూటీ. ఉప్పెన తో వెండితెర మీదకు ఉప్పెనలా దూసుకు వచ్చిన బ్యూటీ కృతి శెట్టి. తొలి నే బ్లాక్ బస్టర్ హిట్ కావటంతో వరుస అవకాశాలతో బిజీ అయ్యారు కృతి.కానీ ఈ జోరు కంటిన్యూ చేయటంలో మాత్రం ఫెయిల్ అయ్యారు బేబమ్మ. ప్రజెంట్ కృతి చేతిలో ఒక్క తెలుగు కూడా లేదు. కానీ తమిళ, మలయాళ భాషల్లో మాత్రం లు చేస్తున్నారు.కృతి లాగే టాలీవుడ్‌లో సెన్సేషన్ సృష్టించిన మరో బ్యూటీ శ్రీలీల. వరుస హిట్స్‌తో మంచి ఫామ్‌లో కనిపించిన ఈ బ్యూటీ తరువాత స్లో అయ్యారు. శ్రీలీల కెరీర్ స్టార్టింగ్‌లో ఒకటి రెండు లు మాత్రమే సక్సెస్ అయ్యాయి.తరువాత వరుస ఫ్లాప్‌లతో డీలా పడిపోయారు ఈ బ్యూటీ. దీంతో వీళ్ల ప్లేస్‌ను కబ్జా చేసేందుకు మరో బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు.

### ఇండస్ట్రీ పూజా హెగ్డేని పూర్తిగా మరిచిపోయిందా.?

# కొత్త అవకాశాలు ఇవ్వట్లేదా?



పూజా హెగ్డే.. టాలీవుడ్ బుట్ట బొమ్మ.. ఆచార్య తర్వాత పూజా హెగ్డే తెలుగులో కనిపించట్లేదు. పైగా గుంటూరు కారం అవకాశం మిస్ అయ్యింది. తెలుగు ఇండస్ట్రీ పూజా హెగ్డేని పూర్తిగా మరిచిపోయిందా..?కొత్త అవకాశాలు ఇవ్వట్లేదు.. పైగా చేతిలో ఉన్న అవకాశాలు లాగేసుకుంటున్నారు.. ఈ భామ గోల్డెన్ టైమ్ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లేనా..? ఏడాదిగా ఈమెకు ఛాన్సులు రాకపోవడానికి కారణమేంటి.?పూజా హెగ్డే.. టాలీవుడ్ బుట్ట బొమ్మ.. ఆచార్య తర్వాత పూజా హెగ్డే తెలుగులో కనిపించట్లేదు. పైగా గుంటూరు కారం అవకాశం మిస్ అయ్యింది.తెలుగు ఇండస్ట్రీ పూజా హెగ్డేని పూర్తిగా మరిచిపోయిందా..? కొత్త అవకాశాలు ఇవ్వట్లేదు.. పైగా చేతిలో ఉన్న అవకాశాలు లాగేసుకుంటున్నారు..ఈ భామ గోల్డెన్ టైమ్ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లేనా..? ఏడాదిగా ఈమెకు ఛాన్సులు రాకపోవడానికి కారణమేంటి.?పూజా కూడా రియాలిటీ అర్థం చేసుకుని టాలీవుడ్ కాకుండా బాలీవుడ్‌పై ఫోకస్ చేస్తున్నారా..? అసలేం జరుగుతుంది ఈ భామ కెరీర్ విషయంలో..?జనగణమన, గాంజా శంకర్ లాంటి లు ఆదిలోనే ఆగిపోయాయి. ఈ మధ్యే నాగ చైతన్య, కార్తిక్ దండు కాంబినేషన్‌లో రాబోయే లో పూజాను హీరోయిన్‌గా ఎంచుకున్నారు.విరూపాక్ష డైరక్టర్ కార్తిక్ దండుతో చేయబోయే మాత్రం పూజకి మోస్ట్ ఇంపార్టెంట్. కమ్‌బ్యాక్‌లో ఆమె కెరీర్‌ని డిసైడ్ చేసే మూవీ అవుతుంది కాబట్టి.. ఇప్పుడు పూజా ప్రతి స్టెప్పూ జాగ్రత్తగా వేయాల్సిందే.కానీ సోషల్ మీడియాలో మాత్రం పూజా హెగ్డే ఫుల్ యాక్టీవ్ గా ఉంటూ.. తన అభిమానులను., ప్రేక్షకులను సైతం ఎంటర్టైన్ చేస్తుంది బుట్ట బొమ్మ పూజ హెగ్డే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741